11th ANNIVERSARY
ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 12 సంచిక : 59 పేజీలు :12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం బుధవారం 5 నవంబర్ 2025 వెల : 5/-రూ ॥

VOLUME :12 ISSUE :59 PAGES :12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM WED 5 NOVEMBER 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


# తుపాను బాధిత రైతులందరికీ పంట బీమా వర్తింపజేయాలి

- కృష్ణా జిల్లాలో జగన్ పర్యటన
- తుపాను ప్రభావిత ప్రాంతాల్లో రైతుల పరామర్శ
- కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు





**పెన్ పవర్ డెస్క్:**టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని, మొంథా తుపాను కారణంగా నష్టపోయిన రైతులందరికీ తక్షణమే పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని వైసీపీ అధినేత జగన్ డిమాండ్ చేశారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు ఈ పథకం ద్వారానే ఉపశమనం లభిస్తుందని ఆయన అన్నారు.
మంగళవారం కృష్ణా జిల్లాలోని తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన జగన్, పంట నష్టపోయిన రైతులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా మొంథా తుపాను వల్ల 15 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని, కేవలం వరి పంటే 11 లక్షల ఎకరాల్లో నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపరిహారం ఎగ్గొట్టేందుకే ప్రభుత్వం పంట నష్టం అంచనాలను తూతూమంత్రంగా చేపట్టిందని ఆరోపించారు. ఒక్క రోజులోనే లెక్కింపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారని, కానీ క్షేత్రస్థాయిలో ఏ అధికారి పర్యటించలేదని 25 జిల్లాల రైతులు ముక్తకంఠంతో చెబుతున్నారని అన్నారు.పంటల బీమాను రద్దు చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్ద తప్పు చేశారని, దాని ఫలితంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని జగన్ విమర్శించారు. బీమా ప్రీమియం చెల్లించకపోవడం ప్రభుత్వ తప్పిదమే కాబట్టి, బకాయిపడ్డ రూ.600 కోట్లను ప్రభుత్వమే చెల్లించి, రాబోయే రబీ సీజన్‌కు కూడా ప్రీమియం కట్టాలని డిమాండ్ చేశారు. ఈ 18 నెలల సంకీర్ణ ప్రభుత్వ పాలనలో 16 సార్లు తుపానులు, కరవు వంటి విపత్తులు వచ్చినా రైతులకు అండగా నిలవలేదని మండిపడ్డారు.
"రైతులు తీవ్ర కష్టాల్లో ఉంటే, చంద్రబాబు ఏరియల్ సర్వే చేసి లండన్ వెళతారు... ఆయన కుమారుడు లోకేశ్ ఏమో ముంబైలో క్రికెట్ మ్యాచ్ చూస్తారు.... రైతులను గాలికి వదిలేశారు" అని జగన్ తీవ్రస్థాయిలో విమర్శించారు. రెండేళ్లుగా ఇస్తానన్న రూ.20,000 ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వకుండా కేవలం రూ.5,000 ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు.తమ ప్రభుత్వ హయాంలో ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమాను సకాలంలో అందించామని గుర్తుచేశారు. "మేము అధికారంలో ఉన్నప్పుడు 85 లక్షల మంది రైతులకు ప్రీమియం చెల్లించాం. రూ.3,000 కోట్ల ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధర కల్పించాం. మొత్తం రూ.78,000 కోట్లు రైతుల కోసం ఖర్చు చేశాం. కానీ, ఈ ప్రభుత్వం కేవలం బ్యాంకు రుణాలు తీసుకున్న 19 లక్షల మందికి మాత్రమే
బీమా వర్తింపజేసి మిగతా వారిని వదిలేసింది" అని జగన్ వివరించారు. ప్రభుత్వం ప్రీమియం చెల్లించడంలో విఫలమైనందున, నష్టపోయిన రైతులందరికీ బీమా మొత్తాన్ని చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

# 70వ ప్రజా దర్బార్... 4 వేల మందిని కలిసిన మంత్రి నారా లోకేశ్

- మంత్రి నారా లోకేష్ 70వ రోజు ప్రజాదర్బార్ నిర్వహణ
- నాలుగు గంటల్లో సుమారు 4 వేల మందిని కలిసిన మంత్రి నారా లోకేశ్
- రాష్ట్ర నలుమూలల నుంచి తరలివచ్చి సమస్యలు తెలిపిన ప్రజలు
- వైసీపీ పాలనలో అన్యాయం జరిగిందంటూ పలువురి ఆవేదన
- ఉద్యోగ, కార్మిక సంఘాల నుంచి పలు విజ్ఞప్తులు
- అందరికీ అండగా ఉంటానని హామీ



**పెన్ పవర్ డెస్క్:**రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యక్రమం 70వ రోజుకు చేరుకుంది. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం మంగళవారం మరోసారి జనసంద్రంగా మారింది. మంత్రిని కలిసి తమ సమస్యలను విన్నవించుకునేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి వేలాదిగా ప్రజలు, కార్యకర్తలు, వివిధ సంఘాల ప్రతినిధులు తరలివచ్చారు. సుమారు నాలుగు గంటల పాటు సాగిన ఈ కార్యక్రమంలో మంత్రి లోకేశ్ దాదాపు 4 వేల మందికి పైగా ప్రజలను స్వయంగా కలిసి వారి సమస్యలను ఓపికగా విన్నారు.ప్రతి ఒక్కరినీ పేరుపేరునా ఆప్యాయంగా పలకరిస్తూ వారి నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. సమస్య తీవ్రతను

వివరాలు 2లో..

# భారత్ తదుపరి సూపర్ పవర్

## ఫిన్లాండ్ అధ్యక్షుడి ప్రశంసలు



- భారత్‌పై ప్రశంసలు కురిపించిన ఫిన్లాండ్ అధ్యక్షుడు
- అమెరికా, చైనాలతో పాటు భారత్ కూడా సూపర్ పవర్ అవుతుందని ధీమా
- భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం కల్పించాలని వ్యాఖ్య

వివరాలు 2లో..

# ఏపీ పల్లెల్లో రోడ్ల నిర్మాణానికి కేంద్రం భారీ నిధులు...

## పవన్ కల్యాణ్ కీలక ప్రకటన



- ఆంధ్రప్రదేశ్ గ్రామీణ రహదారులకు కేంద్రం భారీ చేయూత
- ప్రత్యేక సాయం కింద రూ.2000 కోట్లు మంజూరు
- పనుల నాణ్యతపై రాజీపడొద్దని అధికారులకు పవన్ కల్యాణ్ ఆదేశం

వివరాలు 2లో..



# ఈవీఎంలు గట్టిగా నొక్కండి... ఆ మోత ఇటలీ దాకా వినపడాలి

- బీహార్ అసెంబ్లీ ఎన్నికలు
- లాలూ-రబ్రీ దేవిల పాలన 'జంగిల్ రాజ్' అంటూ అమిత్ షా తీవ్ర విమర్శ
- కొడుకులను ప్రధాని, సీఎం చేయాలని సోనియా, లాలూ చూస్తున్నారని ఎద్దేవా
- ఎన్డీఏ అధికారంలోకి వస్తే మూతపడిన చక్కెర మిల్లులు తెరిపిస్తామని హామీ
- జీవికా దీదీలకు అదనంగా రూ. 2 లక్షలు అందిస్తామని భరోసా
- బీహార్‌లో శాంతిభద్రతలను ఎన్డీఏనే కాపాడిందని వ్యాఖ్య

**పెన్ పవర్ డెస్క్:**బీహార్‌లో మళ్లీ 'జంగిల్ రాజ్' (అరాచక పాలన)ను ప్రజలు కోరుకోవడం లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. లాలూ ప్రసాద్ యాదవ్, రబ్రీ దేవిల పాలనలో రాష్ట్రం అరాచకంగా మారిందని, ఆ చీకటి రోజులను ఎవరూ

వివరాలు 2లో..

# హైదరాబాద్‌లో కాల్పుల కలకలం..

## ఏపీ మాజీ మంత్రి తమ్ముడిని గన్‌తో బెదిరించిన తెలంగాణ మాజీ ఎమ్మెల్యే తనయుడు!

- కేఈ కృష్ణమూర్తి సోదరుడు కేఈ ప్రభాకర్, నందీశ్వర్ గౌడ్ కుటుంబాల మధ్య గొడవ
- కేఈ ప్రభాకర్ కుమార్తెకు నందీశ్వర్ గౌడ్ కుమారుడితో 14 ఏళ్ల క్రితం పెళ్లి
- విభేదాలు రావడంతో వేర్వేరుగా ఉంటున్న భార్యాభర్తలు
- ఒక ఫ్లాట్ విషయంలో ప్రభాకర్, అల్లుడు అభిషేక్ గౌడ్ మధ్య గొడవ



వివరాలు 2లో..

# టీడీపీ క్రమశిక్షణ కమిటీ ముందు హాజరై వివరణ ఇచ్చిన కొలికపూడి

- ఎంపీ చిన్ని, ఎమ్మెల్యే కొలికపూడి వివాదంపై టీడీపీ క్రమశిక్షణ కమిటీ విచారణ
- కమిటీ ముందు హాజరై వివరణ ఇచ్చిన ఎమ్మెల్యే కొలికపూడి
- త్వరలోనే కమిటీ ముందుకు రానున్న ఎంపీ కేశినేని చిన్ని
- టికెట్ కోసం రూ.5 కోట్లు తీసుకున్నారంటూ కొలికపూడి ఆరోపణలు
- ఆరోపణలను తీవ్రంగా ఖండించిన కేశినేని చిన్ని
- అధినేత చంద్రబాబు తీవ్ర ఆగ్రహం

**పెన్ పవర్ డెస్క్:**తెలుగుదేశం పార్టీలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు మధ్య చెలరేగిన వివాదం క్రమశిక్షణ కమిటీ ముందుకు చేరింది. పార్టీ అధినేత చంద్రబాబు ఆదేశాల మేరకు నేడు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో క్రమశిక్షణ కమిటీ విచారణ చేపట్టింది. ఈ విచారణకు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు హాజరై,



వివరాలు 2లో..

# అవినాశ్ రెడ్డి కళ్లకు గంతలు కట్టుకున్నారా?

## మంత్రి అచ్చెన్నాయుడు ఫైర్

- రైతుల పేరుతో వైసీపీ డ్రామాలు చేస్తోందన్న మంత్రి అచ్చెన్నాయుడు
- అవినాశ్ రెడ్డికి రైతులపై ఆకస్మిక ప్రేమ ఎందుకని నిలదీత
- ఉల్లి రైతులకు హెక్టార్‌కు రూ.50,000 సాయం ప్రకటించిన సీఎం చంద్రబాబు
- వైసీపీ హయాంలో ఉల్లి రైతులకు దక్కింది కేవలం రూ.75 లక్షలేనని అచ్చెన్న విమర్శ
- గత ఐదేళ్లుగా రైతుల సమస్యలు అవినాశ్ రెడ్డికి కనిపించలేదా అని ప్రశ్న
- చంద్రబాబును విమర్శించే అర్హత అవినాశ్ రెడ్డికి లేదని వ్యాఖ్య

**పెన్ పవర్ డెస్క్:**రైతుల పేరు చెప్పి వైసీపీ నేతలు నాటకాలు ఆడుతున్నారని, రాజకీ య లబ్ధి పొందాలని చూస్తున్నారని రాష్ట్ర వ్యవసా య శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నా యుడు తీవ్రంగా



వివరాలు 2లో..

# డ్రగ్స్ దందాలో డాక్టర్.. ఇంట్లోనే దుకాణం పెట్టిన హైదరాబాద్ వైద్యుడు



- సోదాల్లో రూ.3 లక్షల విలువైన డ్రగ్స్ పట్టివేత
- ఢిల్లీ, బెంగళూరు నుంచి డ్రగ్స్ తెప్పిస్తున్న ముఠా
- డాక్టర్ నివాసం అడ్డాగా మార్చుకుని అమ్మకాలు

**పెన్ పవర్ డెస్క్:**హైదరాబాద్ లోని ముషీరాబాద్ లో ఓ డాక్టర్ డ్రగ్స్ దందా బయటపడింది. ఆయన నివాసంలో లక్షల విలువ చేసే డ్రగ్స్ దొరికాయని ఎక్సైజ్

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# పవన్ ఏఐ ఐడియా.. చంద్రబాబును మించిపోయిన డిప్యూటీ సీఎం!

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును అనుసరిస్తూ ఆయనను మించిపోయేలా నిర్ణయాలు తీసుకుంటూ పాలనలో తనదైన ముద్రవేస్తున్నారు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్. చంద్రబాబు నుంచి పాలన మెలకువలు తెలుసుకునేందుకు గతంలో ఎక్కువ సమయం కేటాయించిన పవన్.. ఇప్పుడు పాలనలో సరికొత్త ప్రయోగాలకు దిగుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్కువగా వాడే టెక్నాలజీని పవన్ కూడా తన శాఖల్లో సమర్థంగా వినియోగిస్తున్నారు. ప్రధానంగా అడవి ఏనుగుల సమస్య పరిష్కారానికి ఏఐ టెక్నాలజీ వాడాలని పవన్ నిర్ణయించడం, ఆ నిర్ణయంతో దశాబ్దాలుగా వేధిస్తున్న సమస్యకు సులువైన మార్గం కనుగొన్నట్లు అయిందని అంటున్నారు.ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తున్న పవన్ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలతోపాటు అటవీశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. స్వతహాగా పర్యావరణ ప్రేమికుడు అయిన పవన్ అటవీ సంరక్షణకు వ్యక్తిగతంగా శ్రద్ధ తీసుకుంటున్నారు. ఇదే సమయంలో అడవులు, ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజల సంక్షేమం, భద్రతకు ప్రాధాన్యమిస్తున్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని చిత్తూరు, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లా ప్రజలకు ప్రాణసంకటంగా మారిన అడవి ఏనుగుల సమస్యకు పవన్ సరికొత్త పరిష్కారం కనుగొన్నారు.చిత్తూరుతోపాటు పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాల్లో గజరాజుల సమస్య కొన్నేళ్లుగా వేధిస్తోంది. సమీప అడవుల నుంచి గ్రామాల్లోకి వస్తున్న ఏనుగులు.. ప్రజల ప్రాణాలను హరించడంతోపాటు వందల ఎకరాల్లో పంటలను నాశనం చేస్తున్నాయి. గుంపులుగా గ్రామాల మీద దాడి చేస్తున్న ఏనుగులను నియంత్రించడం ప్రభుత్వాలకు సవాల్ గా మారింది. ఈ పరిస్థితుల్లో సంబంధిత మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన పవన్.. ఎవరూ చేయని విధంగా కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించి 4 శిక్షణ పొందిన కుంకీ ఏనుగులను రాష్ట్రానికి తీసుకువచ్చారు. ఇవి ఏనుగుల గుంపు గ్రామాల మీద దాడికి దిగితే వాటిని తిరిగి అడవుల్లో పంపేందుకు ఉపయోగపడుతున్నాయి. అయితే విస్తారమైన అటవీ ప్రాంతం ఉండగా, నాలుగు ఏనుగులను అటు ఇటు తిప్పడం ఇబ్బందికరంగా మారింది. దీంతో డిప్యూటీ సీఎం పవన్ ప్రత్యామ్నాయ ప్రణాళిక సిద్ధం చేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పినట్లు స్మార్ట్‌గా ఆలోచించిన పవన్.. ఏఐ టెక్నాలజీతో ఏనుగులను నియంత్రించే విధానానికి శ్రీకారం చుట్టారు. ఈ టెక్నాలజీ ద్వారా ఏనుగులు గ్రామాల సమీపానికి వస్తే గన్ షాట్ శబ్దాలు చేయడం ద్వారా అవి వెనక్కి తగ్గుతున్నాయి. సోలార్ ప్యానెళ్ల ఆధారంగా పనిచేస్తున్న ఈ ఏఐ టెక్నాలజీ అద్భుతంగా పనిచేస్తోందని ఓ వీడియో ద్వారా వెల్లడైంది. ఓ ఏనుగు పంట పొలాల్లోకి దిగితే, దాని రాకను పసిగట్టిన ఏఐ కెమెరా తుపాకీ శబ్దాలను చేస్తుంది. పేలుడు శబ్దం విన్న ఏనుగు పారిపోతున్నట్లు ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇది ఉఫ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వినూత్న ఆలోచన అంటూ నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. అదే సమయంలో గ్రామస్థులు కూడా ఏనుగులు తరిమేందుకు ఈ పద్ధతి బాగుందని అభినందిస్తున్నారు. దీంతో ఈ పద్ధతిని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలని పవన్ భావిస్తున్నట్లు చెబుతున్నారు. అదేవిధంగా ఈ విధానాన్ని ఇతర రాష్ట్రాలు సైతం అడిగి తెలుసుకుంటున్నాయి. అడవి ఏనుగులతో ఏపీతోపాటు ఒడిశా, తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక, కేరళ రాష్ట్రాలు సమస్యలు ఎదుర్కొంటున్నాయి.

# భారత్ తదుపరి సూపర్ పవర్

ప్రపంచ రాజకీయాల్లో భారత్ ప్రాముఖ్యత అంతకంతకూ పెరుగుతోన్న వేళ, ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా, చైనాల తర్వాత ప్రపంచంలో తదుపరి సూపర్ పవర్‌గా భారత్ నిలుస్తుందని ఆయన జోస్యం చెప్పారు. అదే సమయంలో, ఇంతటి ప్రాధాన్యత కలిగిన భారత్‌కు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (%ఖచీూజ%)లో శాశ్వత సభ్యత్వం లేకపోవడం సరికాదని స్పష్టం చేశారు.ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన, తాను భారత్‌కు గొప్ప అభిమానినని పేర్కొన్నారు. విదేశీ వ్యవహారాల్లో భారత్ అనుసరిస్తున్న స్వతంత్ర విధానాలను ఆయన ప్రశంసించారు. అంతర్జాతీయ వేదికలపై, ముఖ్యంగా ఐక్యరాజ్యసమితిలో భారత్ వంటి దేశాల పాత్ర మరింత పెరగాల్సిన అవసరం ఉందని స్టబ్ అభిప్రాయపడ్డారు.
భద్రతా మండలిని సంస్కరించాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కిచెప్పారు. గతంలో రెండుసార్లు ఐరాస జనరల్ అసెంబ్లీలో తాను ఈ అంశాన్ని ప్రస్తావించినట్లు గుర్తుచేశారు. మండలిలో సభ్య దేశాల సంఖ్యను పెంచాలని సూచించారు. ఆసియా నుంచి ఇద్దరు, ఆఫ్రికా నుంచి ఇద్దరు, లాటిన్ అమెరికా నుంచి ఒక సభ్య దేశానికి ప్రాతినిధ్యం కల్పించాలని ఆయన తన ప్రతిపాదనను వివరించారు.ప్రస్తుత భద్రతా మండలి నిర్మాణం సమకాలీన వాస్తవాలకు అద్దం పట్టడం లేదని ఆయన అన్నారు. “భారత్ వంటి దేశాలకు శాశ్వత సభ్యత్వం లేకపోతే, ఆ సంస్థ మరింత బలహీనపడుతుంది” అని అలెగ్జాండర్ స్టబ్ స్పష్టం చేశారు.

## ఏపీ పల్లెల్లో రోడ్ల నిర్మాణానికి కేంద్రం భారీ నిధులు...

ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామీణ రహదారుల రూపురేఖలను మార్చే దిశగా కేంద్ర ప్రభుత్వం మరో అడుగు వేసింది. రాష్ట్రంలోని పల్లెల్లో దెబ్బతిన్న పంచాయతీరాజ్ రోడ్ల పునర్నిర్మాణం కోసం ‘స్పెషల్ అసిస్టెన్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్’ (సాస్కి) పథకం కింద రూ.2,000 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో గ్రామాల్లో రహదారుల వ్యవస్థను మెరుగుపరచనున్నట్టు డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రహదారుల నిర్మాణంలో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పనులు చేపట్టే కాంట్రాక్టర్లు, ఇంజినీరింగ్ అధికారులు నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా పనిచేయాలని ఆదేశించారు. నిర్మాణం ప్రారంభమైనప్పటి నుంచి పలు దశల్లో నాణ్యతను తనిఖీ చేయడం తప్పనిసరి అని తెలిపారు. ప్రమాణాలకు విరుద్ధంగా పనులు చేపట్టినా, ఏవైనా అవకతవకలు జరిగినట్టు తేలినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.అలాగే, పుట్టపర్తిలో జరగనున్న శ్రీ సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని అక్కడి పంచాయతీరాజ్ రహదారుల అభివృద్ధికి ప్రత్యేకంగా రూ.35 కోట్లు కేటాయించినట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ సహకారం, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గదర్శకత్వంతో ప్రతి గ్రామానికీ పటిష్టమైన, దీర్ఘకాలం మన్నే రహదారులను అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

## హైదరాబాద్‌లో కాల్పుల కలకలం..

### ఏపీ మాజీ మంత్రి తమ్ముడిని గన్‌తో బెదిరించిన తెలంగాణ మాజీ ఎమ్మెల్యే తనయుడు!

హైదరాబాద్ నగరంలోని మణికొండ పంచవటి కాలనీలో కాల్పుల కలకలం రేగింది. ఆంధ్రప్రదేశ్ మాజీ ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి సోదరుడు కేఈ ప్రభాకర్, పటాన్‌చెరు మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్ కుటుంబాల మధ్య ఈ వివాదం చోటు చేసుకున్నట్లు సమాచారం.కేఈ ప్రభాకర్ కుమార్తెకు, నందీశ్వర్ గౌడ్ పెద్ద కుమారుడు అభిషేక్ గౌడ్‌కు వివాహం జరిగింది. కొంతకాలంగా దంపతుల మధ్య విభేదాలు కొనసాగుతుండటంతో విడాకులు తీసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలో తన కుమార్తెకు కట్నంగా ఇచ్చిన ఫ్లాట్‌ను ఖాళీ చేయాలని అల్లుడు అభిషేక్ గౌడ్?పై కేఈ ప్రభాకర్ ఒత్తిడి తెచ్చారు. ఆ సమయంలో అభిషేక్ గౌడ్ తన వద్ద ఉన్న తుపాకీతో ప్రభాకర్‌ను బెదిరించినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా, గాల్లోకి మూడు రౌండ్లు కాల్పులు జరిపినట్లు సమాచారం.గత కొంతకాలంగా వీరి మధ్య వివాదాలు జరుగుతున్నాయని తెలుస్తోంది. తనను అభిషేక్ గౌడ్ బెదిరిస్తున్నాడని అక్టోబర్ 25నే రాయదుర్గం పోలీసులకు కేఈ ప్రభాకర్ ఫిర్యాదు చేశారు. దీంతో అభిషేక్ గౌడ్‌పై కేసు నమోదు చేసిన పోలీసులు అతడి కోసం గాలిస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా కాల్పులు చోటు చేసుకోవడం గమనార్హం.
ఈ ఘటనపై రాయదుర్గం ఎస్‌హెచ్‌ఓ మాట్లాడుతూ, ఏపీకి చెందిన నాయకుడి కుమార్తె, తెలంగాణకు చెందిన నాయకుడి కుమారుడి మధ్య వివాదం తలెత్తిందని, వారికి 14 సంవత్సరాల క్రితం వివాహం జరిగిందని, వ్యక్తిగత కారణాల వల్ల ఒక సంవత్సరం నుంచి వేర్వేరుగా జీవిస్తున్నారని తెలిపారు. గత నెల 25న పంచవటి కాలనీలోని ఆస్తి విషయంలో ఇరువర్గాలు పరస్పరం ఫిర్యాదులు చేసుకున్నట్లు ఆయన వెల్లడించారు.

## డ్రగ్స్ దందాలో డాక్టర్..

### ఇంట్లోనే దుకాణం పెట్టిన హైదరాబాద్ వైద్యుడు

- మొదటి పేజి తరువాయి

అధికారులు తెలిపారు. ఈ డాక్టర్ నివాసాన్ని ఓ ముఠా ఉపయోగించుకుంటోందని, డ్రగ్స్ దాచేందుకు, అమ్మకాలకు ఆయన నివాసాన్ని కేంద్రంగా వాడుకుంటోందని చెప్పారు. వివరాల్లోకి వెళితే.. ముషీరాబాద్ లోని ఓ ఇంట్లో డ్రగ్స్ వ్యాపారం జరుగుతోందనే సమాచారం మేరకు ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. జాన్ పాల్ అనే వైద్యుడు అందులో అద్దెకు ఉంటున్నాడని గుర్తించారు.
సోదాల్లో రూ.3 లక్షల విలువ చేసే ఓజీకుష్, ఎండీఎంఏ, కొకైన్, హాష్‌ఆయిల్ ను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. దీంతో జాన్‌పాల్ ను అదుపులోకి తీసుకుని విచారించగా.. ప్రమోద్, సందీప్,
శరత్ ఓ ముఠాగా ఏర్పడి డ్రగ్స్ దందా చేస్తున్నారని బయటపడిందని తెలిపారు. ఢిల్లీ, బెంగళూరు నుంచి డ్రగ్స్ తెప్పించి గుట్టుగా అమ్ముతున్నారని, ఇందుకు జాన్ పాల్ సహకరిస్తున్నాడని పేర్కొన్నారు. డ్రగ్స్ ను అమ్మినందుకు జాన్ పాల్ కు కొంత ఉచితంగా ఇస్తున్నారని గుర్తించినట్లు పోలీసులు తెలిపారు.

### ఈవీఎంలు గట్టిగా నొక్కండి...

## ఆ మోత ఇటలీ దాకా వినపడాలి

- మొదటి పేజి తరువాయి

మర్చిపోలేరని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. మంగళవారం పశ్చిమ చంపారన్‌లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగించారు. “నవంబర్ 6, 11 తేదీల్లో ఈవీఎం బటన్‌ను ఎంత గట్టిగా నొక్కాలంటే, ఆ మోత ఇటలీలో ప్రతిధ్వనించాలి” అంటూ ఓటర్లకు ఆయన పిలుపునిచ్చారు.1990లు, 2000ల ప్రారంభంలో రాష్ట్రంలో నేరాలు, అరాచకాలు పెరిగిపోయాయని గుర్తుచేసిన అమిత్ షా, ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే శాంతిభద్రతలు అదుపులోకి వచ్చాయని తెలిపారు. లాలూ–రబ్రీ హయాంలోనే రాష్ట్రంలోని అనేక చక్కెర మిల్లులు మూతపడ్డాయని ఆరోపించారు. మళ్లీ ఎన్డీఏ అధికారంలోకి వస్తే, మూతపడిన అన్ని మిల్లులను తిరిగి ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.
సోనియా గాంధీ, లాలూ ప్రసాద్ యాదవ్‌లను లక్ష్యంగా చేసుకుని అమిత్ షా విమర్శలు గుప్పించారు. “ఒక నాయకురాలు తన కొడుకును ప్రధానమంత్రిని చేయాలని చూస్తుంటే, మరో నాయకుడు తన కొడుకును ముఖ్యమంత్రిని చేయాలని ఆరాటపడుతున్నారు. కానీ ఢిల్లీలో గానీ, పాట్నాలో గానీ కుర్చీలు ఖాళీగా లేవని వారు గుర్తుంచుకోవాలి” అని ఆయన ఎద్దేవా చేశారు.రాహుల్ గాంధీని ఉద్దేశిస్తూ, 2014 నుంచి కేంద్ర ప్రభుత్వం జాతీయ భద్రత విషయంలో కఠిన నిర్ణయాలు తీసుకుంటోందని, ఆర్టికల్ 370 రద్దు కూడా అందులో భాగమేనని స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు కొందరు నేర చరితులను వెనకేసుకొస్తున్నాయని, అలాంటి శక్తులను ఓటర్లు తిరస్కరించాలని కోరారు. ‘జీవికా దీదీ’ల (మహిళా స్వయం సహాయక బృందాలు) విషయంలో కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, వారు ప్రభుత్వానికి ఎలాంటి డబ్బు తిరిగి చెల్లించాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. అంతేకాకుండా, ప్రతి జీవికా దీదీకి అదనంగా రూ. 2 లక్షలు అందిస్తామని ప్రకటించారు.
సిక్తా అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్డీఏ అభ్యర్థి సమృద్ధ్ వర్మకు మద్దతుగా అమిత్ షా ఈ ప్రచారం నిర్వహించారు. మంగళవారం సాయంత్రంతో తొలి దశ ఎన్నికల ప్రచారం ముగియనుండగా, నవంబర్ 6న పోలింగ్ జరగనుంది.

## 70వ ప్రజా దర్బార్... 4 వేల మందిని కలిసిన మంత్రి నారా లోకేశ్

- మొదటి పేజి తరువాయి

బట్టి అక్కడికక్కడే అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరి సమస్యను పరిష్కరించే బాధ్యత తమదని, అందరికీ అండగా నిలుస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ప్రజాదర్బార్‌కు వచ్చిన వారిలో అధికశాతం మంది గత వైసీపీ ప్రభుత్వంలో తాము ఎదుర్కొన్న కష్టాలను, అన్యాయాలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

**వైసీపీ పాలనలో అన్యాయం జరిగిందంటూ ఫిర్యాదులు**

గత ప్రభుత్వంలో తమపై అక్రమ కేసులు బనాయించారని, ఆస్తులు లాక్కున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ నేతల ప్రోద్బలంతో తన భూమిని బలవంతంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని శ్రీకాకుళం జిల్లాకు చెందిన టీడీపీ కార్యకర్త దనపాన హరికృష్ణ మంత్రి లోకేశ్ కు ఫిర్యాదు చేశారు. గుంటూరు జిల్లా కాకుమానుకు చెందిన మెరిగల రవిబాబు, తన వారసత్వ భూమిని వైసీపీ కార్యకర్త కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నాడని, పోలీసులు స్పందించడం లేదని వాపోయారు. టీడీపీ సానుభూతిపరుడిననే కారణంతో అతిథి అధ్యాపకుడి ఉద్యోగం నుంచి తొలగించారని కర్నూలు జిల్లాకు చెందిన ఉలిద్ర రవి మంత్రికి తన గోడును వెళ్లబోసుకున్నారు. ఈ ఫిర్యాదులపై విచారణ జరిపి తగిన న్యాయం చేస్తామని లోకేశ్ హామీ ఇచ్చారు.

**ఉద్యోగ, కార్మిక సంఘాల వినతులు**

రాష్ట్రవ్యాప్తంగా పలు ఉద్యోగ, కార్మిక సంఘాల ప్రతినిధులు కూడా మంత్రిని కలిసి తమ సమస్యలను విన్నవించారు. వైద్య ఆరోగ్యశాఖలో ఖాళీగా ఉన్న హెల్త్ అసిస్టెంట్ (మేల్) పోస్టులను భర్తీ చేయాలని అన్ ఎంప్లాయిస్ పారా మెడికల్ హెల్త్ అసిస్టెంట్ అసోసియేషన్ కోరింది. ఏపీ జెన్ కో, ట్రాన్స్ కో, డిస్కమ్స్‌లో పనిచేస్తున్న 23,500 మంది కాంట్రాక్టు కార్మికుల సేవలను క్రమబద్ధీకరించి, వేతన సవరణ చేయాలని ఆంధ్ర రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

**స్థానిక సమస్యలపైనా వెల్లువెత్తిన విజ్ఞప్తులు**

నల్లమల అటవీ ప్రాంతంలోని చెంచు గూడెంలలో కొత్త పాఠశాలలు మంజూరు చేయాలని గిరిజన సంఘం ప్రతినిధులు కోరారు. చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని స్థానికులు విన్నవించారు. విజయవాడ గ్రామీణ ప్రాంతంలో ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని గరిమెళ్ల అనిల్ కుమార్ ఫిర్యాదు చేశారు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన తనకు సీఎం సహాయ నిధి ద్వారా వైద్యసాయం అందించాలని చిత్తూరుకు చెందిన ప్రకాశ్ బాబు కోరారు. వచ్చిన ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చారు.

## టీడీపీ క్రమశిక్షణ కమిటీ ముందు హాజరై వివరణ ఇచ్చిన కొలికపూడి

- మొదటి పేజి తరువాయి

సుమారు నాలుగు గంటల పాటు కమిటీ సభ్యులకు తన వాదనను లిఖితపూర్వకంగా వివరించారు. అనంతరం ఆయన అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఆ తర్వాత ఎంపీ కేశినేని చిన్ని కూడా కమిటీ ముందు హాజరై వివరణ ఇవ్వనున్నారు.

**వివాదానికి దారితీసిన ఆరోపణలు**

గత ఎన్నికల్లో తిరువూరు ఎమ్మెల్యే టికెట్ కోసం తన నుంచి కేశినేని చిన్ని రూ.5 కోట్లు డిమాండ్ చేసి తీసుకున్నారంటూ కొలికపూడి శ్రీనివాసరావు సంచలన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన బ్యాంకు స్టేట్‌మెంట్లను కూడా ఆయన తన వాట్సాప్ స్టేటస్‌లో పోస్ట్ చేశారు. ఈ పోస్టులు పార్టీలో పెద్ద దుమారం రేపాయి.

**ఘాటుగా స్పందించిన కేశినేని చిన్ని**

కొలికపూడి ఆరోపణలపై ఎంపీ కేశినేని చిన్ని తీవ్రంగా స్పందించారు. తనపై ఎవరు పడితే వారు ఆరోపణలు చేస్తే ప్రజలు నమ్మరని, తన క్యారెక్టర్ వేరని ఘాటుగా సమాధానమిచ్చారు. “పొద్దున్నే దేవినేని అవినాష్‌లా, మధ్యాహ్నం పేర్ని నానిలా, సాయంత్రం కేశినేని నానిలా ఉండే వ్యక్తిని కాదు,” అంటూ వ్యాఖ్యానించారు. 12 నెలల పాటు తనను దేవుడని పొగిడిన కొలికపూడి, ఇప్పుడు దెయ్యం అని ఎందుకు అంటున్నారో ఆయనే చెప్పాలని ఎద్దేవా చేశారు. ఆయన అపరిపక్వతతోనే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని, ఈ విషయాన్ని పార్టీ అధిష్ఠానం చూసుకుంటుందని స్పష్టం చేశారు.

**రంగంలోకి అధిష్ఠానం**

ఇద్దరు కీలక నేతలు బహిరంగంగా ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం పార్టీ ఐక్యతకు భంగం కలిగిస్తుందని భావించిన టీడీపీ అధినేత చంద్రబాబు, ఈ వ్యవహారంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన ఆదేశాలతోనే పల్లా శ్రీనివాసరావు, కొనకళ్ల నారాయణరావు, వర్ల రామయ్య, ఎంఏ షరీఫ్, పంచుమర్తి అనురాధ వంటి సీనియర్ నేతలతో కూడిన క్రమశిక్షణ కమిటీ విచారణ ప్రారంభించింది. కమిటీ తన నివేదికను త్వరలోనే చంద్రబాబుకు సమర్పించనుంది. పార్టీలో క్రమశిక్షణ ఉల్లంఘనను సహించేది లేదని స్పష్టం చేస్తున్న అధినాయకత్వం, ఈ విషయంలో కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

## అవినాశ్ రెడ్డి కళ్లకు గంతలు కట్టుకున్నారా?

- మొదటి పేజి తరువాయి

విమర్శించారు. కడప జిల్లాలో రైతుల సమస్యలు పట్టించుకోని వైఎస్ అవినాశ్ రెడ్డికి ఇప్పుడు రైతులపై ఆకస్మికంగా ప్రేమ పుట్టుకురావడం హాస్యాస్పదంగా ఉందని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు ఉల్లి రైతులను ఆదుకునేందుకు చారిత్రక నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ఉల్లి రైతులకు హెక్టార్‌కు రూ.50,000 చొప్పున నష్టపరిహారం అందిస్తున్నామని, దీని ద్వారా రాష్ట్రవ్యాప్తంగా రైతులకు రూ.104.57 కోట్ల లబ్ధి చేకూరుతుందని వివరించారు. కూటమి ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందని, ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తోందని స్పష్టం చేశారు.గత ప్రభుత్వ హయాంలో రైతులు పడిన ఇబ్బందులను అచ్చెన్నాయుడు గుర్తుచేశారు. “2020లో వైసీపీ ప్రభుత్వ హయాంలో ఉల్లి ధరలు పడిపోతే క్వింటాకు కేవలం రూ.770 మద్దతు ధర ప్రకటించి చేతులు దులుపుకున్నారు. మార్క్‌ఫెడ్ ద్వారా కేవలం 129 మంది రైతుల నుంచి 970 మెట్రిక్ టన్నుల ఉల్లిని మాత్రమే కొనుగోలు చేసి, వారికి ఇచ్చింది కేవలం రూ.75 లక్షలు మాత్రమే. ఈ విషయం అవినాశ్ రెడ్డి గుర్తుంచుకోవాలి” అని ఆయన అన్నారు.అంతకుముందు టీడీపీ హయాంలో ఉల్లి ధరలు తగ్గినప్పుడు, క్వింటాకు రూ.1200 వెచ్చించి కర్నూలు మార్కెట్‌లో మార్క్‌ఫెడ్ ద్వారా రూ.17.22 కోట్ల విలువైన పంటను కొనుగోలు చేసి రైతులను ఆదుకున్నామని తెలిపారు. “గత ఐదేళ్లుగా రైతుల సమస్యలు మీ కంటికి కనిపించలేదా? ఎన్నికలు, విపత్తులు వచ్చినప్పుడే వైసీపీ నేతలకు రైతులు గుర్తుకొస్తారా? ఐదేళ్లపాటు అవినాశ్ రెడ్డి కళ్లకు గంతలు కట్టుకున్నారా?” అని అచ్చెన్నాయుడు ఘాటుగా ప్రశ్నించారు. రైతుల నష్టపరిహారం ఫైళ్లు పెండింగ్‌లో ఉండటానికి గత ప్రభుత్వ గందరగోళ విధానాలే కారణమని ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గురించి మాట్లాడే నైతిక అర్హత అవినాశ్ రెడ్డికి లేదని అచ్చెన్నాయుడు తేల్చిచెప్పారు.

# సాయి నగర్ వీధిలో మంచినీటి సరఫరాను ప్రారంభం

## ఎంపీపీ అనూష దేవి, జడ్పిటిసి పోతురాజు బాలయ్య.





**చింతపల్లి పెన్ పవర్ నవంబర్ 4 :-** చింతపల్లి పంచాయతీ సాయి నగర్ వీధిలో 10 లక్షల జిల్లా పరిషత్ నిధులతో నిర్మించిన మంచినీటి సరఫరాను ఎంపీపీ ఓ రావుఅనూష దేవి, జడ్పిటిసి సభ్యులు పోతురాజు బాలయ్య మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయి నగర్ ప్రజలు మంచినీటి కోసం చాలా ఇబ్బందులు పడే వారిని సాయి నగర్ వాసులు అధికారులకు ఎన్నో మార్లు విన్నవించినప్పటికీ అలాగే కాళీ బిందెలతో ధర్నాలు చేసినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని అన్నారు సాయి నగర్ లో మంచినీటి సమస్య లేకుండా చేయాలని తామునిర్ణయించుకున్నామని ,సాయి నగర్ వాసులు పడుతున్న మంచినీటి ఇబ్బందులపై జడ్పిటిసి చైర్ పర్సన్ జల్లేపల్లి సుభద్రమ్మ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. వెంటనే స్పందించిన జిల్లా పరిషత్ చైర్పర్సన్ 10 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేశారన్నారు. ఆ నిధులతో పనులు పూర్తిచేసి సాయి నగర్లో ఈరోజు మంచినీటి సరఫరాను ప్రారంభించడం జరిగిందన్నారు. అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసి సాయి నగర్ వాసుల మంచినీటి సమస్య పరిష్కరించేసిన చైర్పర్సన్ సుభద్రమ్మకు వారు కృతజ్ఞతలు తెలిపారు. సాయి నగర్ వాసులు కూడా చిరకాలంగా ఉన్న మంచి సమస్యను పరిష్కరించినందుకు జిల్లా పరిషత్ చైర్పర్సన్ కు, స్థానిక ఎంపీపీ అనూష దేవికికి, జడ్పిటిసి బాలయ్యకు, అలాగే సర్పంచ్ పుష్ప లతకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీలు దాసరి ధారలక్ష్మి, చిందాడ జయలక్ష్మి, మండల కోఆప్షన్ సభ్యుడు నాజరువల్లి, వార్డు సభ్యుడు బండారి అప్పలనాయుడు, రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కావడం ఈశ్వరరావు, సీనియర్ నాయకులు సాగిన గంగన్న పడాల్, భూసరి కృష్ణారావు శ్రీనివాసరావు లోవరాజు కాంట్రాక్టర్లు పవన్ సాయి సాయి నగర్ ప్రజలు పాల్గొన్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# అర్హత కలిగిన ప్రతీ రైతుకి అన్నదాత సుఖీభవ

- స్మార్ట్ రేషన్ కార్డ్స్ పంపిణీ వేగవంతం చేయాలి
- మ్యుటేషన్, రీ సర్వే ప్రక్రియపై దృష్టి సారించండి
- వృద్ధులకు ఇంటి వద్దకే నిత్యవసర సరుకులు
- జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్



**పాడేరు,పెన్ పవర్, నవంబర్ 4:** డి పట్టా భూమి, ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూమి, జిరాయితీ భూమి లో పంట పండించే ప్రతి రైతుకి అన్నదాత సుఖీభవ పథకం అందేలాగా చూడాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ స్పష్టం చేశారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అన్ని మండలాల తహసిల్దార్, మండల సర్వే అధికారుల, గ్రామ రెవెన్యూ, సర్వే, పౌర సరఫరాల శాఖ అధికారులతో వారాంతపు రెవెన్యూ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందడానికి సంబంధిత పత్రాలు అందజేయడంలో ఆలస్యం కాకూడదని అధికారులకు ఆదేశించారు. పి జి ఆర్ ఎస్ కు వచ్చిన ఫిర్యాదులు వెనువంటనే పరిష్కరించాలని దీనిపై తాసిల్దార్ శ్రద్ధ చూపాలని, ఎస్ ఎల్ ఎ పీరియడ్ దాటకుండా చూడాలని పేర్కొన్నారు. ఇల్లు స్థలాల పట్టాలు తీసుకున్న లబ్ధిదారులు ఇల్లు నిర్మాణంలో జాప్యం ఎందుకు ఉందని ఆరా తీశారు. రీ సర్వే ప్రక్రియలో గ్రామం యొక్క సరిహద్దుల లో ఉన్న సంబంధిత శాఖ భూములకు నోటీసులు ఇవ్వాలని తెలిపారు. అటవీ, రెవెన్యూ సమస్యలు ఉన్న గ్రామాలలో సమస్యలు వేగవంతంగా పరిష్కరించాలన్నారు. ఆన్లైన్ పద్ధతిలో టెక్నికల్ సమస్యలు ఉంటే కలెక్టరేట్ ఈడీఎం కు ఫిర్యాదు చేయాలని తెలిపారు.

స్మార్ట్ కార్స్ పంపిణీలో జాప్యం ఎందుకు అవుతోందని ఆరా తీసి, పంపిణీ త్వరితగత చేయాలని ఆదేశించారు. మైగ్రేషన్ లేదా గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఉన్న స్మార్ట్ రేషన్ కార్డుదారుల వివరాలు పక్కాగా తెలుసుకొని, కార్డు రద్దు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో రేషన్ డిపోలన్నీ ఆన్లైన్ చేయాలని పౌరసరఫరాల శాఖకు ఆదేశించారు. వృద్ధులకు ఇంటి వద్దకే నిత్యవసర సరుకులు అందించాలని రేషన్ డిపో డీలర్స్ కు ఆదేశించారు. తాసిల్దారులను, గ్రామ రెవెన్యూ అధికారులను రేషన్ డిపోలు తనకి చేయాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, పాడేరు ఐటీడీఏ పిఓ తిరుమణి శ్రీ పూజ, జిల్లా రెవెన్యూ అధికారి కే పద్మలత, ఏడి రీ సర్వే కే దేవేంద్రుడు, జిల్లా పవర్ సరఫరాల అధికారి వి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# తీములగుంటలో కొత్త అంగన్వాడీ భవనానికి పీఎం జన్ మన్ నిధులు



పెన్ పవర్ PEN POWER పెన్ पवर

శిధిల రేకుల షెడ్లోనే అంగన్వాడి విద్య!

తీములగుంటకు శాశ్వత భవనం మంజూరు చేయాలని గ్రామస్తుల విజ్ఞప్తి

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 1:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం వంచుల పంచాయతీ పరిధిలోని తీములగుంటలో అంగన్వాడి సేవలు అత్యంత దయనీయ పరిస్థితుల్లో కొనసాగుతున్నాయి. చిన్నారుల భవిష్యత్తు నిర్మాణానికి కేంద్రంగా ఉండాల్సిన అంగన్వాడి, ఇప్పుడు శిథిలమైన రేకుల షెడ్లో ఆవాసం కోసం పోతూ కనిపిస్తోంది.చీకటి, తడి నేల, చెదురుముదురు ఇండ్ల మధ్య చిన్నారులు మట్టి నేలపై కూర్చొని భోజనం చేయడం, పాఠాలు నేర్చుకోవడం వంటి దుస్థితి నెలకొంది. గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిండిపిల్లలు ప్రభుత్వ సేవలు పొందే కేంద్రం ఇంత నిర్లక్ష్యంగా ఉండటంపై గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఈ అంగన్వాడిలో ప్రీ-స్కూల్ చిన్నారులు 4 మంది, పిండిపిల్లలు 3 మంది, గర్భిణీలు 2 మంది, బాలింతలు 2 మంది, కిషోర బాలికలు 5 మంది అంగన్వాడి సేవలు పొందుతున్నారు. రేకుల షెడ్డు పక్కనే వంట చెరుకు గుట్టలు ఉండటంతో భద్రతా ప్రమాదం కూడా పొంచి ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తగిన వెలుతురు లేకపోవడంతో అంగన్వాడి కార్యకర్తకే ఇబ్బందులు తలెత్తుతున్నాయని, వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతుందని వారు తెలిపారు. వంచుల ప్రధాన అంగన్వాడికి వెళ్లాలంటే దట్టమైన అరణ్యం దాటాల్సి రావడం వల్ల చిన్నారులను తరలించడం కూడా చాలా కష్టంగా మారింది. గ్రామస్తులు గుంట ధనలక్ష్మి, గుంట లక్ష్మి, కిలో మనీ, గుంట చంద్రమ్మ, గుంట పద్మ, కోర్ర భానుమతి, కోర్ర బాలరాజు, కొర్ర శ్రీను, కిలో దొన్ను, వంతల భీమరాజు తదితరులు కలిసి జిల్లా అధికారులు, ఐసిడీఎస్ విభాగం వెంటనే స్పందించి తీములగుంట గ్రామానికి శాశ్వత అంగన్వాడి భవనం మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

epaperpenpower.in
04 Nov 2025 - Page 3




- స్వంత అంగన్వాడీ కల సహకారం దిశగా అడుగులు
- తీములగుంట అంగన్వాడీ అంశంపై ఐసిడిఎస్ విచారణ

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,నవంబర్ 4:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలోని వంచుల పంచాయతీ తీములగుంట గ్రామంలో "శిధిల రేకుల షెడ్డులో అంగన్వాడీ విద్య" అనే శీర్షికతో మంగళవారం పలు పత్రికల్లో వచ్చిన కథనంపై ఐసిడిఎస్ అధికారులు స్పందించారు.సిడిపిఓ ఆదేశాల మేరకు ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎల్.ఎస్.మాలతీ దేవి, మహిళా పోలీస్ మద్దెల. హేమా సౌజన్య కలిసి గ్రామంలో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా వారు గ్రామ పెద్దలు, అంగన్వాడీ కార్యకర్తలతో సమావేశమై వివరాలు సేకరించారు. విచారణలో వెల్లడైన వివరాల ప్రకారం, తీములగుంట గ్రామానికి పీఎం జన్ మన్ పథకం కింద అంగన్వాడీ కేంద్రం మంజూరు అయి, కార్యకర్త నియామకం జరిగి ఆరు నెలలు అవుతోంది. శాశ్వత భవనం ఇంకా నిర్మాణంలో లేకపోవడంతో ప్రస్తుతం అంగన్వాడీ కేంద్రం అద్దె ఇంటిలో (రేకుల గచ్చు ఇల్లు) నిర్వహిస్తున్నారు. తాజాగా గ్రామంలో హెల్త్ సర్వే జరుగుతుండగా, ఆ సమయంలో అంగన్వాడీ కేంద్రంలో స్థలం లేక పిల్లలకు పక్కనే ఉన్న రేకుల షెడ్డులో భోజనం పెట్టినట్లు విచారణలో తేలింది.ఐసిడిఎస్ అధికారులు గ్రామ పెద్దల సమక్షంలో సాక్ష్యాలను పరిశీలించి, వాస్తవ పరిస్థితులపై నివేదిక సిద్ధం చేశారు.ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ మాలతి మాట్లాడుతూ పీఎం జన్ మన్ పథకం నిధులతో అంగన్వాడీ భవనం నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించామని, భవనం కోసం ఇప్పటికే స్థలం కేటాయించటం జరిగిందని, ఉన్నతాధికారుల ఆమోదం వచ్చిన వెంటనే నిర్మాణం పనులు ప్రారంభిస్తామని అప్పటివరకు అంగన్వాడీ సేవలు అద్దె ఇంటిలో కొనసాగుతాయని ఆమె వివరించారు. చిన్నారుల భవిష్యత్తు కొరకు కొత్త అంగన్వాడీ భవన నిర్మాణంకై కృషి చేస్తున్న ఐసిడిఎస్ అధికారులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# భక్తుల సౌకర్యం ప్రధాన లక్ష్యం

## మార్గశిర మాసోత్సవాలకు సిద్ధం అవుతున్న విశాఖ
## భక్తుల రద్దీకి తగిన ఏర్పాట్లు చేయాలని సూచించిన జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్







**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 04 :**శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో ఈ నెల 21 నుంచి వచ్చే నెల 19 వరకు జరగనున్న మార్గశిర మాసోత్సవాల నిర్వహణకు సంబం ధించి అన్ని విభాగాల అధికారులు సిద్ధం కావా లని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లో జరిగి న సమన్వయ కమిటీ సమావేశంలో అధికారు లు, ఆలయ నిర్వాహకులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.భక్తుల రద్దీకి పటిష్ట ఏర్పాట్లు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్యూలైన్లు, మంచినీటి సదుపాయం, వైద్యశిబిరాలు, పారిశుద్ధ్య చర్యలు సక్రమంగా ఉండేలా పటిష్ట ప్రణాళిక రూపొందించాలని సూచించారు. విద్యుత్ సరఫరాలో అంతరా యం లేకుండా చూడాలని, అవసరమైన ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని చెప్పారు.వాహనాల రాకపోకలు సజావుగా ఉండేలా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకో వాలని, గురువారాల్లో ఏవీఎన్ కాలేజీ రోడ్ నుంచి వాహనాలు మళ్లించాలన్నారు. భక్తుల సౌకర్యార్థం పార్కింగ్ ప్రదేశాలు, సూచిక బోర్డులు, వికలాంగులకు వీల్చెయర్లు, ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

భక్తులే చేసే అభిషేకాలపై పునరాలోచన

భక్తులు స్వయంగా పాలు, పసుపు, కుంకుమ లతో అమ్మవారికి అభిషేకాలు చేయడం పట్ల కలెక్టర్ పునరాలోచన అవసరమని వైదిక కమిటీకి సూచించారు.పూజా సామగ్రిని భక్తుల నుంచి వాలంటీర్లు లేదా పూజారులు తీసుకొని అమ్మవారికి సమర్పించే విధానం అమలులోకి తెస్తే దర్శన సమయం తగ్గి, రద్దీ నియంత్రణ సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు.

దీనిపై ఆలయ ఈవో కె. శోభారాణి స్పందిస్తూ వైదిక కమిటీ సూచనల మేరకు తుది నిర్ణయం తీసుకుంటాము అని తెలిపారు.

ఉత్సవాల షెడ్యూల్, దర్శన సమ యాలు ప్రకటించిన ఈవోమార్గశిర మాసోత్సవాలు నవంబర్ 21 నుంచి డిసెంబర్ 19 వరకు జరగనున్నాయి. ముఖ్యంగా నవంబర్ 27, డిసెంబర్ 4, 11, 18 తేదీల్లో గురువారాలు విశేష దర్శనాలుగా ఉంటాయి.

ఈవో శోభారాణి వివరించిన ప్రకారం దర్శనాలు బుధవారం తెల్లవారు జామున 2.30 గంటలకు ప్రారంభమవుతాయి. సాధారణంగా ఉదయం 6 నుంచి 11.30 వరకు, మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 5.30 వరకు, రాత్రి 7 నుంచి 9 వరకు సర్వదర్శనం కొనసాగుతుంది.వీఐపీ దర్శనాల కోసం ఉదయం 6-8, మధ్యాహ్నం 2-4 గంటల వరకు ప్రత్యేక స్లాట్లు కేటాయించారు. విశిష్ట దర్శనం రూ.500, ప్రత్యేక దర్శనం రూ.200, సాధారణ దర్శనం రూ.100గా నిర్ణయించారు.భక్తుల సౌకర్యార్థం అన్నప్రసాదం, మానవ వనరులు

ప్రతిరోజూ ఉదయం 11 గంటల నుంచి జగన్నా ధస్వామి ఆలయం వద్ద అన్నప్రసాదం పంపిణీ జరుగుతుంది. డిసెంబర్ 18న సున్నపువీధి నుంచి కొత్తరోడ్డు వరకు మహాన్నదానం నిర్వ హించనున్నారు.సేవా సంఘాలు, ఎన్ఎస్ఎస్, ఎన్సిసి వాలంటీర్ల సహకారంతో భక్తుల సేవా కార్యక్రమాలు పారదర్శకంగా సాగాలని కలెక్టర్ సూచించారు.

నిర్ణీత వేళల్లోనే వీఐపీ దర్శనాలు

వీఐపీ, వీవీఐపీ దర్శనాలు నిర్ణీత వేళల్లోనే జరగాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇందులో ఎలాంటి రాజీపడరాదని హెచ్చరించారు.

రైన్ ప్రూఫ్ టెంట్లు, పిల్లలకు పాలు, బిస్కెట్లు, తాగునీటి నాణ్యత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. నవంబర్ 19 నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు.

సమన్వయంగా పనిచేయండి కలెక్టర్ ఆలయ పరిసరాల్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని, అవసరమైతే సంయుక్త తనిఖీ (జాయింట్ ఇన్స్పెక్షన్) నిర్వహించాలని సూచించారు. రోడ్డు పక్కన ఉన్న దుకాణాలను వెనక్కి జరపాలని, ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఉత్సవ పోస్టర్ను కలెక్టర్ హరేంధిర ప్రసాద్, అధికారులు ఆవిష్కరించారు.

ఆలయ ఈవో కె. శోభారాణి, కార్యనిర్వహక అధికారి సి.హెచ్.వి. రమణ, ఏఈవో రాజేంద్ర, పోలీసు అధికారులు, వివిధ విభాగాల జిల్లా అధికారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# హమ్మయ్య మా గ్రామానికి మంచి నీళ్లు వచ్చాయోచ్..!

* సర్పంచ్ వెంకట పూర్ణిమ. సహకారంతో పూర్తయిన కొత్త మంచినీటి మోటారు. అమరిక.



**పెన్ పవర్ హుకుంపేట నవంబర్ 4.** అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం హుకుంపేట మండలం హుకుంపేట పంచాయతీ డి చింతలవీది గ్రామంలో గత కొద్దిరోజులుగా మంచినీటి మోటారు మరమ్మతులకు గురికావడంతో దాదాపు మూడు గ్రామాల ప్రజలకు మంచినీరు కరువయ్యాయి దీంతో వారు ఊట నీరు మిద ఆధార పడేవారు అయితే గతంలో తుఫాన్ రావడం వల్ల ఈ సమస్య మరింత. అధికమైంది గ్రామ ప్రజలందరూ పంచాయతీ సర్పంచ్ వెంకట పూర్ణిమకు తెలియజేయగా తుఫాను అనంతరం నూతన మోటార్ను తెప్పించి అమర్చారు దీంతో దాదాపు మూడు గ్రామాల ప్రజలకు మంచినీరు పునరుద్ధరణ అయింది. దీంతో డి చింతల వీధి మరియు చుట్టుపక్క గ్రామాలో మంచినీటి కొదవ తీరిందని ఆ గ్రామ ప్రజలు సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మూడు గ్రామ ప్రజలు మరియు వైసీపీ నాయకులు పంచాయతీ అధ్యక్షులు.వండాలి నాగేశ్వరరావు. వార్డ్ నెంబర్ గణేష్. విగ్నేష్. సింహాచలం విశ్వనాథం కొండబాబు తదితరులు పాల్గొన్నారుద

# మాజీ మంత్రి జోగి రమేష్ తీరును ఖండించిన గాజువాక బి సి విభాగ



**గాజువాక పెన్ పవర్, నవంబర్ 04:**వైసీపీ ప్రభుత్వం లో కీలక మంత్రి పదవి నిర్వహించిన జోగి రమేష్, నకిలీ మద్యం కేసు లో కీలక నిందితుడిగా ఇటీవల సి ఐ డి అధికారులు అరెస్టు చేసినప్పుడు కేవలం తాను వెనకబడిన కులానికి చెందిన వాడిని కాబట్టి ప్రస్తుత ప్రభుత్వం కక్ష సాధిస్తోందని ఆరోపించడానన్ని గాజువాక బి. సి విభాగం అధ్యక్షుడు తమిరే శివ ప్రసాద్ తీవ్రంగా ఖండించారు.ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ గత కాలంలో అధినాయకుడు జగన్మోహన్ రెడ్డి కళ్ళలో ఆనందం చూడడానికి, బి సి నాయకులు అయ్యన్న పాత్రుడు, కొల్లు రవీంద్ర, పల్లా శ్రీనివాసరావు మీద తప్పుడు కేసులు పెట్టినప్పుడు, గౌడ సామాజిక వర్గానికి చెందిన అమర్నాథ్ గౌడ్ అనే యువకుడిన అతి దారుణంగా చంపినప్పుడు కులం గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. ఎవరి ఖర్మకు వారే భాద్యులు అని, కాలమే ప్రతీ ఒక్కరికి సమాధానం చెబుతుందని అన్నారు. సమావేశంలో ఆంధ్రప్రదేశ్ గ్రీనరీ అండ్ బ్యూటీఫికేషన్ డైరెక్టర్ మొల్లి పెంటి రాజు, గాజువాక తెలుగు యువత అధ్యక్షుడు గణపతి మానాపురం,బీసీ సెల్ ఉపాధ్యక్షుడు పిన్నింటి భాస్కర్ రావు,నాయకులు కొర్లాన రమేష్ పాల్గొన్నారు.

# నవంబర్ 07 నుండి 09 వరకు జిల్లాలో రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీలు



**పాడేరు,పెన్ పవర్ నవంబర్ 04:**రాష్ట్ర స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న అండర్ 14, 17, 19 విలు విద్య (ఆర్చరీ) క్రీడా పోటీలకు ఈసారి అల్లూరి సీతారామరాజు జిల్లా ఆతిథ్యం ఇవ్వనుంది. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నవంబర్ 07, 08, 09 తేదీల్లో ఈ పోటీలు పాడేరు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మరియు జూనియర్ కళాశాల మైదానంలో జరగనున్నాయి. ?జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ ఈ మేరకు వివరాలు వెల్లడించారు.

ఉమ్మడి 13 జిల్లాల నుండి సుమారు 936 మంది బాల, బాలికలు ఈ రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. క్రీడాకారులతో పాటు 52 మంది కోచ్ మేనేజర్లు, 50 మంది స్థానిక వ్యాయామ ఉపాధ్యాయులు కూడా ఈ పోటీల నిర్వహణలో భాగం పంచుకుంటారు.?పోటీలకు సంబంధించిన గోడ పత్రికను జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ సోమవారం కలెక్టరేట్ ఆవరణలో, అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి పి. బ్రహ్మాజీ రావు, స్కూల్ గేమ్స్ కార్యదర్శి పి. సూరిబాబు, మాజీ కార్యదర్శి వి. కొండ బాబు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎన్. భూపతి రాజుతో పాటు పీఈటీలు, పీడీలు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయి పోటీల విజయవంతానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వహణ కమిటీ పేర్కొంది.

# దామనపల్లి పంచాయతీలో వైసీపీ కమిటీల ఎన్నిక!

* పంచాయతీ వైసిపి అధ్యక్షునిగా సాగిన సత్తి బాబు
* మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు నిరసనగా కోటి సంతకాల సేకరణ



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 4:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, అల్లూరి సీతారామ రాజు జిల్లా వైసీపీ అధ్యక్షులు, పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు సూచనలతో జీకే వీధి మండల వైసీపీ అధ్యక్షుడు కంకిపాటి గిరి ప్రసాద్ ఆధ్వర్యంలో దామనపల్లి పంచాయతీలో నూతన కమిటీ ఎన్నికలు మంగళవారం జరిగాయి.ఈ కార్యక్రమానికి దామనపల్లి సర్పంచ్,జిల్లా కోశాధికారి కుందేరి రామకృష్ణ అధ్యక్షత వహించారు. పంచాయతీ పార్టీ అధ్యక్షుడిగా సాగిన సత్తిబాబును ఏకగ్రీవంగా ఎన్నుకోగా, ప్రధాన కార్యదర్శులుగా గెమ్మెల నాగేశ్వరరావు, కొర్ర గోవిందరావు, సాగిన కృష్ణమూర్తి, అరుకు యిర్మీయా, సీందేరి సూరిబాబు, తగ్గి ఈశ్వరరావు, సంపరి భాస్కర్, గెమ్మెల బాబురావులను ఎన్నుకున్నారు.మహిళా విభాగం అధ్యక్షురాలిగా గసుముల సావిత్రిను, ప్రధాన కార్యదర్శులుగా గెమ్మెల చిలకమ్మా, మాతే సోములమ్మ, సడ్డ నూకరత్నం, కిల్లో నూకరత్నంలను నియమించారు. రైతు విభాగం అధ్యక్షులుగా కుందేరి నాగరాజు, సీందేరి అప్పారావు, వండలం తెల్లన్న దొర, వంతల లింగయ్య, కంకిపాటి రాజారావు, మర్రి సత్తిబాబులు ఎన్నికయ్యారు.యూత్ విభాగం అధ్యక్షుడిగా సీందేరి రాజు, ప్రధాన కార్యదర్శులుగా సింగారి నూకరాజు, సాగిన శ్రీను, కొర్ర అజయ్, సాగిన రాజుబాబులను ఎన్నుకున్నారు.క్రిస్టియన్ విభాగంలో పూసర్ల దేవసహాయం, పాంగి సుబ్బారావు, మర్రి కృష్ణ, చెర్రీకి బాలరాజు, వంతల చిట్టిబాబులను ఎన్నుకున్నారు. వాలంటీర్ విభాగం అధ్యక్షుడిగా కిల్లో కృష్ణ, ప్రధాన కార్యదర్శులుగా చెర్రీకి ప్రశాంత్, గబుళంగి నరేష్, వంతల మహేష్ కుమార్లను ఎన్నిక చేశారు.సోషల్ మీడియా విభాగం అధ్యక్షుడిగా సీందేరి కర్రయ్య, ప్రధాన కార్యదర్శిగా కొర్ర ఈశ్వర్ ఎన్నికయ్యారు.తరువాత ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు నిరసనగా "కోటి సంతకాల సేకరణ" కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కంకిపాటి గిరి ప్రసాద్, ఎంపీపీ బోయిన కుమారి మాట్లాడుతూ, "గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేసి, 2029లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని మరోసారి ముఖ్యమంత్రిగా చూడటమే లక్ష్యం. కార్యకర్తల సమస్యలు ఉంటే పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తాం" అని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లోత దేముడు, జిల్లా క్రిస్టియన్ విభాగం అధ్యక్షుడు వసుపరి తిమోతి, రైతు విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు కంకిపాటి రామారావు, మండల ప్రధాన కార్యదర్శులు వంతల చంటి బాబు, పాంగి చందర్ రావు, కార్యదర్శులు మువ్వల చిన్నబ్బాయి, తగ్గి సంజీవరావు, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు పాతూను లక్ష్మణ్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు కంకిపాటి నారాయణరావు,ఆర్టిఐ విభాగం అధ్యక్షుడు సోబోయ్ రామూర్తి, జర్రెల పంచాయతీ కార్యదర్శి జోభ స్వామినాథం తదితరులు పాల్గొన్నారు.ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# గుండెపోటుతో ఉపాధ్యాయుడు మృతి...!

* హుకుంపేటకు చెందిన కిల్లో భగవాన్ మాస్టారు.



**పెన్ పవర్ హుకుంపేట నవంబర్ 4** అల్లూరి సీతారామ జిల్లా హుకుంపేట మండలం హుకుంపేట గ్రామానికి చెందిన కిల్లో భగవాన్ మాస్టారు జి బొడ్డపుట్టు పాఠశాలలో ఉపాధ్యాయనిగా. ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నారు రోజు మాదిరే ఆయన పాఠశాలలో హాజరయ్యారు. పాఠశాల చేరిన 10 నిమిషం లోపు ఉన్నట్టుండి కుప్పకూలిపోయారు. విద్యార్థులు అయోమయంలో. ఏం జరుగుతుందో తెలియక తల్లిదండ్రులకు తెలియజేశారు. దీంతో హుటాహుటిన కొంతమంది విద్యార్థులు తల్లిదండ్రులు పాఠశాలకు చేరుకొనగా మాస్టారు అప్పటికే గుండెపోటుతో మృతి చెందినట్లు గుర్తించారు. దీంతో వెంటనే కుటుంబ సభ్యులకు వారు సమాచారం అందించారు. మాస్టారు మరణ వార్త వినగానే హుకుంపేటలో విషాదఛాయలు అలముకున్నాయి

# టిడిపి బలోపేతానికి జీకే వీధి టీఎన్ఎస్ఎఫ్ కృషి అభినందనీయం

**టిడిపి నేతలు కొర్ర.బలరాం, ముక్కలి.మహేష్**



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, నవంబర్ 4:** గూడెం కొత్త వీధి మండల కేంద్రంలో జీకే వీధి మండల టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మండల స్థాయి సమావేశం ఘనంగా జరిగింది. మండల టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు గుంట బుజ్జి బాబు అధ్యక్షతన, జిల్లా టీఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి ముక్కలి కళ్యాణి సమన్వయంతో ఈ కార్యక్రమం జరిగింది.సమావేశానికి రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి కొర్ర. బలరాం, మాజీ జిల్లా టిడిపి కార్యదర్శి ముక్కలి మహేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "పార్టీ కష్టకాలంలో జీకే వీధి మండల టీఎన్ఎస్ఎఫ్ చేసిన సేవలు అభినందనీయం. యువత పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేయాలి. ప్రజలకు చేరువై టిడిపి సిద్ధాంతాలను విస్తరించాల్సిన అవసరం ఉంది" అని పేర్కొన్నారు.కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ అంపురంగి ఈశ్వరరావు, టిడిపి సీనియర్ నాయకులు వండలం బాలయ్య, బేరా రాజు, బూత్ కన్వీనర్ మణుగూరు చిన్నబ్బాయి తదితరులు పాల్గొన్నారు.జీకే వీధి మండలంలోని పలు గ్రామాల టీఎన్ఎస్ఎఫ్ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ మాదకొండమ్మ అమ్మవారి నిత్య అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న పాడేరు మాజీ సర్పంచ్



వార్తన.పిన్నయ్య దొర.

**పాడేరు,పెన్ పవర్,నవంబర్ 4:**మంగళవారం రోజున పాడేరు ఆరాధ్య దైవం శ్రీ శ్రీ మోదకొండమ్మ వారి ఆలయంలో గౌరవ శాసనసభ్యులు ఆలయ కమిటీ చైర్మన్ మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆదేశాల మేరకు ఈరోజు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాడేరు మేజర్ పంచాయితీ మాజీ సర్పంచ్ పర్తన పిన్నయ్య దొరగ చేతులు మీదగా అన్నా సమాధాన కార్యక్రమం ప్రారంభించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు నాయుడు.. ఆలయ కమిటీ సభ్యులు చల్ల రామకృష్ణ బోనంగి వెంకటరమణ కిల్లు చంద్రమోహన్ కుమార్ దాన్నేటి ఫలాసి.రాము కొణతాల. సతీష్ గబలంగి.శంకర్రావు లకే. రత్నబయి కొమ్మోజి. వెంకటరమణ పలాసి. రమణమ్మ కూర రాము మరియు ఆలయ కమిటీ సేవకులు మత్స్య కొండబాబు గిడ్డి.లక్ష్మమ్మ మోద స్వరూప మరియు వాలే కమిటీ గుమస్తాలు ఏ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.... అలాగే రేపు అనగా తేదీ 5/11/2025 బుధవారం రోజున పాడేరు అమ్మవారి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా హెూమో జయ స్వామీజీ వారి ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నది కావున భక్తులు వచ్చి కార్తీక పౌర్ణమి పర్వదినము రోజున అన్న సమారాధన కార్యక్రమములో ప్రజలు పాల్గొనాలని ఆలయ కమిటీ కోరడం జరిగింది.

# వినాయకుడు గుడి స్థల కేటాయింపు

**జిల్లా కలెక్టర్, రెవెన్యూ సిబ్బందికి గ్రామస్తులు హర్షం**




**కొయ్యూరు, పెన్ పవర్ నవంబర్ 4 :** జిల్లా కలెక్టర్ ఆదేశాలతో రెవెన్యూ సిబ్బంది వినాయకుడు గుడికి స్థలం కేటాయించారు. మండలంలోని చీడిపాలెం పంచాయితీ కాకరపాడు హైవే ఆనుకుని ఉన్న సర్వే నెంబర్ 59 /1 లో రెండు సెంట్లు స్థలం కేటాయించడంతో సోమవారం రెవెన్యూ సిబ్బంది గ్రామస్తుల ఆధ్వర్యంలో స్థలం కేటాయించి, కొలతలు కొలిసి అప్పగించారు. దీనితో గ్రామస్తులు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, రెవెన్యూ సిబ్బందికి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# మంగళగిరి జనవాణిలో ప్రజల ఆవేదనలు ఆలకించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 04 :**జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరిలో సోమవారం నిర్వహించిన జనవాణి కార్యక్రమం లో ప్రజల సమస్యలను స్వయంగా వినిపించిన విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు, జనసేన పార్టీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివా స్ పలువురి నుంచి అర్జీలు స్వీకరించారు.

ప్రజలు తమ ప్రాంతాల్లో ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఎమ్మెల్యేకు తెలియజేశారు. ఈ సందర్భంగా వెంటనే స్పందించిన వంశీకృష్ణ శ్రీని వాస్, అత్యవసరంగా పరిష్కారం కావలసిన అంశాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్ళారు. ఆలస్యం కాని సమస్యలపై సంబం ధిత శాఖాధికారులు, స్థానిక నేతలకు దిశానిర్దే శాలు ఇచ్చారు.ప్రజల సమస్యలు పార్టీ ప్రధాన లక్ష్యమని, వాటి పరిష్కారానికి ఎప్పుడూ కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు వేణు,ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# జనాభా గణన ప్రీ-టెస్ట్‌లో గూడెం కొత్తవీధి మండలానికి చోటు

ఏకలవ్య పాఠశాలలో ఎన్యూమరేటర్లకు శిక్షణ ప్రారంభం

తహసీల్దార్ హెచ్. అన్నాజీ రావు




**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,నవంబర్ 4:**రానున్న 2027 జనాభా గణనకు ముందస్తు ఏర్పాట్లలో భాగంగా ప్రీ-టెస్ట్ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లోని నాలుగు మండలాలను ఎంపిక చేయగా, వాటిలో గూడెం కొత్తవీధి మండలం కూడా ఒకటిగా నిలిచింది.ప్రీ-టెస్ట్ కార్యక్రమం ఈ నెల 1వ తేదీ నుండి 30వ తేదీ వరకు కొనసాగనుందని మండల రెవెన్యూ అధికారి (ఎంఆర్ఓ) హెచ్. అన్నాజీ రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా గణన పనులు నిర్వహించనున్న ఎన్యూమరేటర్లు మరియు సూపర్వైజర్లకు మూడు రోజులపాటు శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణ మండల కేంద్రంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో జరుగుతోందని ఆయన చెప్పారు. జనాభా గణనను విజయవంతంగా పూర్తి చేయడానికి ప్రతి అధికారుడు సమన్వయంతో పని చేయాలని తహసీల్దార్ హెచ్.అన్నాజీ రావు సూచించారు.

## ప్రపంచ భాగస్వామ్య సదస్సు ఏర్పాట్లకు జిల్లా కలెక్టర్ సూచనలు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 04 :**నవంబర్ 14, 15 తేదీల్లో ఆంధ్రా యూనివర్శిటీ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో జరగనున్న ప్రపంచ స్థాయి భాగస్వామ్య సదస్సు ఏర్పాట్ల ను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పరిశీలించారు.మంగళవారం ఉదయం జాయిం ట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్‌తో కలిసి వేదిక వద్దకు చేరుకున్న కలెక్టర్, అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.సదస్సు సందర్భంగా ఎటువంటి అంతరాయం లేకుండా కార్యక్రమాలు సజావుగా సాగాలన్న ఉద్దేశంతో కలెక్టర్ పలు సూచనలు చేశారు. గ్రౌండ్ లెవెలిం గ్, జంగిల్ క్లియరెన్స్, పార్కింగ్ స్థలాలు, మొబై ల్ టాయిలెట్ల ఏర్పాటు, సుందరీకరణ, డ్రెయి నేజీ శుభ్రపరచడం, ప్రవేశ ద్వారాల ఏర్పాట్లు వంటి అంశాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని విభాగాలు పరస్పర సమన్వయంతో పని చేసి, సదస్సు విజయవంతం కావడానికి పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ హరేంధిర ప్రసాద్ సూచించారు.

## దక్షిణంలో ఉత్సాహంగా వైఎస్ఆర్సీపీ కోటి సంతకాల సేకరణ

- వార్డు వారీగా నివేదికలు అందజేసిన నాయకులు
- ప్రభుత్వ మెడికల్ కాలేజీల రక్షణకు ప్రజా మద్దతు పెరుగుతోంది



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 04 :**మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సీపీ చేపట్టిన 'ప్రజా వైద్యం – ప్రజల హక్కు' కోటి సంతకాల సేకరణ ఉద్యమం దక్షిణ నియోజకవర్గంలో ఊపందుకుంది. ప్రజల్లో విశేష స్పందన లభిస్తోంది.ఇప్పటికే 27, 29, 31, 33, 34 వార్డులలో సంతకాల సేకరణ పూర్తిచేసిన వైఎస్ఆర్సీపీ వార్డు అధ్యక్షులు, నివేదికలను దక్షిణ నియోజకవర్గ సమన్వ యకర్త, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్కి అందజేశారు.ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ,ప్రభుత్వ మెడికల్ కాలేజీలు పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఆశాకిరణాలు. వాటిని ప్రైవేట్ చేతుల్లోకి వెళ్లనివ్వమని ప్రజలే ముందుకు వస్తున్నారు. ఈ ప్రజా ఉద్యమం ప్రభుత్వానికి హెచ్చరికలా మారనుంది, అని తెలిపారు.అతను ఇంకా మాట్లాడుతూ, "జగనన్న భవిష్యత్తు తరాల కోసం నిర్మించిన 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీల ను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత. కానీ చంద్రబాబు పేదలకు ఉన్నత విద్య అప్రాప్యంగా మార్చే కుట్ర చేస్తున్నాడు. వైఎస్ఆర్సీపీ ఆ కుట్రను ప్రజా బలంతో తిప్పికొడుతుంది, అన్నారు.దక్షిణ నియోజకవర్గంలోని మిగిలిన తొమ్మిది వార్డుల్లో సంతకాల సేకరణ వేగంగా పూర్తి చేసి, పూర్తి నివేదికను పార్టీ అధిష్ఠానానికి అందజేస్తామని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ విభాగం ఛైర్మన్ జాన్ వెస్లీ, కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపీలో కష్టపడే ప్రతి కార్యకర్తకు గుర్తింపు వాసుపల్లి గణేష్ కుమార్

- పార్టీ యాప్‌లో కార్యకలాపాలు నమోదు చేయాలని సూచన సమన్వయ కమిటీ సమావేశంలో పిలుపు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 04 :**వైఎస్సార్సీపీ బలోపేతం కోసం నిబద్ధతతో, నిస్వార్థంగా పనిచేసే ప్రతి కార్యకర్తకు పార్టీ అధిష్ఠానం గుర్తింపు కల్పిస్తుందని దక్షిణ ని యోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. ఆసీలమె ట్టలో మంగళవారం జరిగిన వైఎస్సార్సీపీ దక్షిణ సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ పునర్వ్యవస్థీకరణ, బలో పేతం దిశగా ప్రతి కార్యకర్త ముందుకు రావాలన్నారు.వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ, "వైఎస్సార్సీపీ యాప్‌లో ప్రతి కార్యకర్త తమ వ్యక్తిగత వివరాలు, రోజువారీ పార్టీ కార్యక్రమాలను అప్లోడ్ చేయాలి. సిఫార్సులు లేకుండానే అధిష్ఠానం వారి కృషిని గుర్తించి, అధికారంలోకి వచ్చిన తర్వాత తగిన పదవులు ఇవ్వబడతాయి," అని తెలిపారు.

అలాగే ఆయన వైఎస్సార్సీపీ పూర్వ వైభవం తిరిగి తెచ్చేందుకు అందరూ ఒకే కుటుంబ సభ్యుల్లా, సైనికుల్లా కృషి చేయాలి, అని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లి, ఎన్నికల ముందు ఇచ్చిన బూటక హామీలను బహిర్గతం చేయాలని సూచించారు.ప్రజల పక్షాన నిలబడి పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చేరవేసి, వైఎస్సా ర్సీపీని మరింత బలోపేతం చేయాలని ఆయన సూచించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ విభాగం ఛైర్మన్ జాన్ వెస్లీ, కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, మహిళా నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో కుప్పకూలిన ఉపాధ్యాయుడు- సిపిఆర్ చేసి ప్రాణం కాపాడిన సచివాలయం సిబ్బంది

మానవత్వం మిగిలే ఉందని నిరూపించిన ఆర్వి నగర్ సిబ్బంది





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, నవంబర్ 4:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం ఆర్వి నగర్ సచివాలయం సిబ్బంది చూపిన మానవత్వం ఆదర్శప్రాయంగా నిలిచింది.ఆది కర్మయోగి యోజన కార్యక్రమం నిర్వహించేందుకు కే.వెదురుపల్లి గ్రామానికి వెళ్లిన సిబ్బంది వెల్ఫేర్ అసిస్టెంట్ జోస్, అగ్రికల్చర్ అసిస్టెంట్ సాగిన కృష్ణా, వెటర్నరీ అసిస్టెంట్ జయరాం, మాజీ వాలంటీర్ బీమరాజు ఒక ఉపాధ్యాయుడి ప్రాణం కాపాడుతూ మానవతా సేవను చాటారు.స్థానిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు ఆకస్మికంగా గుండెపోటుతో కుప్పకూలిపోవడంతో, ఆ విషయం తెలుసుకున్న సచివాలయ సిబ్బంది వెంటనే అక్కడికి పరుగెత్తి చేరుకున్నారు. వారు తక్షణమే సిపిఆర్ (సిపిఆర్) నిర్వహించి, సుమారు 15 నుండి 20 నిమిషాల పాటు ప్రాణరక్షణ చర్యలు కొనసాగించారు.వారి ప్రయత్నాల ఫలంగా ఉపాధ్యాయుడు మళ్లీ శ్వాస పీల్చడం ప్రారంభించగా, వెంటనే ఆర్వి నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.తమ చాకచక్యంతో, సత్వర ప్రతిస్పందనతో ఒక మనిషి ప్రాణం కాపాడిన సచివాలయ సిబ్బందిని ప్రజలు, స్థానిక అధికారులు ఘనంగా అభినందిస్తున్నారు.సమాజంలో సేవాభావం, మానవత్వం ఇంకా జీవించి ఉందని వీరు నిరూపించారని గ్రామస్థులు ప్రశంసలతో ముంచెత్తుతున్నారు.

## బదిలీపై వెళ్తున్న జర్జుల సచివాలయ సిబ్బందికి ఘన సన్మానం

పంచాయతీ సర్పంచ్ డి పోర్తిమ, ఎంపీటీసీ వి విజయలక్ష్మి.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబరు 04.**మండలంలో గల జర్జుల గ్రామ సచివాలయంలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న సచివాలయ సిబ్బంది శిర్గం నరసింగరావు, చిట్టపులి హరినాద్ పడాల్, బుజ్జిబాబు, బుచ్చిరాజు, వెచ్చంగి డాలిమ్మ, ముఖీ సింహాలక్ష్మిలకు పంచాయతీ సర్పంచ్ డి పోర్తిమ, ఎంపిటిసి వి విజయలక్ష్మి గ్రామస్తులతో కలసి దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంగళవారం సర్పంచ్, ఎంపిటిసిలు మాట్లాడుతూ.. గ్రామ సచివాలయంలో విధుల్లో చేరినప్పటి నుండి సచివాలయ ప్రజలకు అందుబాటులో ఉండి మంచి సేవలు చేశారని వారు అన్నారు. తమ జర్జుల సచివాలయం పరిధిలో ఎనలేని సేవలు చేశారని, వారి సేవలు ఎప్పటికీ గుర్తుంటుందని కొనియాడారు. బదిలీపై వెళ్లిన సచివాలయాలో కూడ ప్రజలకు అందుబాటులో ఉండి మంచి సేవలు చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ మండల అధ్యక్షులు పాంగి పద్మారావు, ఉప సర్పంచ్ కోడా సాధురం, వార్డ్ మెంబర్ కిల్లో నారాయణ, లిపోయి, ధోన, లక్ష్మీ, పాంగి మోనేశ్వరావు, పెసా ఉపాధ్యక్షులు బి రామారావు, పెసా సెక్రెటరీ కిల్లో కృష్ణారావు, కోడా తిలక్, ప్రసాద్, బీఎస్పీ మండల నేత మాధవరావు, కె కామేశ్వర రావు, పంచాయతీ కన్వీనర్ కొర్రా లోకినాథ్, సెక్రెటరీ నీలకంఠం, రమేష్, గౌతమి, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాడేరులో వాలంటీర్ల రణభేరి: వాలంటీర్లను విధుల్లోకి తీసుకోవాలి

రింతాడ వాలింటర్లు,పేసా కమిటీ సభ్యులు గెమ్మెల కోటి బాబు, పాంగి కృష్ణ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, నవంబర్ 4:**అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి మండలం రింతాడ పంచాయతీకి చెందిన వాలంటీర్లు రణభేరి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వాలింటర్లు పేసా ఉపాధ్యక్షులు గెమ్మెల కోటి బాబు,పేసా కార్యదర్శి పాంగి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వాలంటీర్లు తమ సమస్యలను ప్రకటిస్తూ, కూటమి ప్రభుత్వం హామీ ప్రకారం వాలంటీర్లకు పదివేల రూపాయల వేతనం, ఉద్యోగ భద్రత మరియు రివ్యూవల్ కల్పించాల్సిన అవసరం ఉన్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 19 నెలలు అయినప్పటికీ వాలంటీర్లను విధుల్లోకి తీసుకోవడం, హామీను అమలు చేయడం జరుగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వాలంటీర్లు వెంటనే విధుల్లోకి తీసుకోకపోతే, రాష్ట్రవ్యాప్తంగా ర్యాలీలు, ధర్నాలు నిర్వహించి తమ హక్కుల కోసం గట్టిగా ప్రదర్శిస్తామని హెచ్చరించారు. వాలంటీర్ల సంఘం నేతలు, రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యపై తక్షణమే స్పందించాలని, వాలంటీర్ల హక్కులను రక్షించాలని కోరారు.

## వంతాడపల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

రైతులకు తుఫాను తర్వాత పంటలకు జాగ్రత్తలపై అవగాహన





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,నవంబర్ 4:**అల్లూరి జిల్లా గూడెం కొత్తవీధి మండలం, జర్రెల సచివాలయం, వంతాడపల్లి గ్రామంలో మంగళవారం మండల వ్యవసాయ అధికారి డి. గిరిబాబు ఆధ్వర్యంలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో రైతులకు ప్రస్తుత సీజన్‌లో పంటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యవసాయ సూచనలు అందజేయడం జరిగింది.తుఫాను తర్వాత వరికి తాలుగింజలు (చొప్ప గింజలు) పంటలో కనిపిస్తున్నందున, ప్రొఫినిఫోస్ పిచికారీ చేయాలని, అలాగే రాజ్మా పంటకు వేప నూనె పిచికారీ చేయాలని సూచన ఇవ్వబడింది.రైతులకు సైకిల్ వీడర్లు రాయతీపై అందించటం జరుగుతుందని వివరించారు. అవగాహన కార్యక్రమంలో కూటమి నాయకులు అశోక్, విష్ణుమూర్తి, సంతోష్ మరియు రైతు సేవా కేంద్రం సిబ్బంది మదన్ మోహన్ పాల్గొన్నారు. స్థానిక రైతులు కూడా ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, పంటల రక్షణ, ఉత్పత్తి పెంపు కోసం మార్గదర్శక సూచనలు అందుకున్నారు.ఈ కార్యక్రమం రైతులకు అత్యంత ఉపయోగకరమని, పంటలకు సరైన రక్షణ చర్యలు చేపట్టడంలో గొప్ప సహాయం చేసినట్లు స్థానికులు తెలిపారు.

# మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణతో పేదవాడికి వైద్యం దూరం





- మండల వ్యాప్తంగా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జోరుగా కోటి సంతకాల సేకరణ.
- సర్పంచులు, ఎంపిటిసిలు వైసీపీ ముఖ్య నేతలతో జోరుగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబర్ 04.** ముంచంగిపుట్టు మండల పరిధిలో గల జోలపుట్టు, బరడ, బుంగాపుట్టు, సుజనకోట, కరిముక్కిపుట్టు, ఏనుగురాయి, జర్రెల పంచాయితీల పలు గ్రామాలలో వైసిపి అల్లూరి జిల్లా జెసిఎస్ కోఆర్డినేటర్ అరబీరు జగబంధు, వైసిపి మండల అధ్యక్షుడు పాంగి పద్మారావు, వైసీపీ సర్పంచ్ లు, ఎంపిటిసిల ఆధ్వర్యంలో రాష్ట్ర మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ముమ్మరంగా మంగళవారం నిర్వహించారు. బోంగ్రుగూడలో జరిగిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో అరబీరు జగబంధు మాట్లాడుతూ.. మెడికల్ కళాశాలలు ప్రైవేట్ కరణ చేయడం ద్వారా పేదవాడికి వైద్యం దూరమవుతుందని, గత వైసిపి ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా మెడికల్ కాలేజీలను నిర్మించారన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేస్తూ తీసుకున్న నిర్ణయం వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైసిపి అధినేత ఆదేశాలతో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం 23 పంచాయతీల పరిధిలో ముమ్మరం చేస్తున్నామన్నారు. మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణకు వ్యతిరేకిస్తూ వైసిపి నాయకుల ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాలు మంగళవారం జోరుగా సాగాయని వైసిపి మండల పద్మారావు అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు దొర నీలకంఠం, డి పోర్తిమ, వి రమేష్, నరసింగరావు, బి భాగ్యవతి, ఎంపీటీసీలు బి కమల, ఏం సుబ్బలక్ష్మిలతో పాటు వైసిపి నేతలు ఎన్ సురేష్, ఏండి సులేమాన్, రాంప్రసాద్, దశరథ్, శుక్ర, భగత్రం, అర్జున్, అధిక సంఖ్యలో ప్రజలు వైసిపి నేతలు పాల్గొన్నారు.

## పద్మనాభం బీసీ కాలనీలో బోరు ఏర్పాటు



**పద్మనాభం,పెన్ పవర్, అక్టోబర్ 04.** పద్మనాభం బీసీ కాలనీలో తాగునీటి సమస్యల పరిష్కారానికి కొత్త బోరు ఏర్పాటు చేయబడింది. స్థానిక ఎంపీపీ కే. రాంబాబు ప్రత్యేకంగా చర్యలు తీసుకొని బోరు మంజూరు చేయించగా, డ్రిల్లింగ్ పనులు ప్రారంభమయ్యాయి.

ఈ బీసీ కాలనీలో సుమారు 40 కుటుంబాలు నివసిస్తున్నాయి. ఇప్పటివరకు ఈ ప్రాంతంలో తాగునీటికి సమీపంలో బోరు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొత్త బోరు ఏర్పాటుతో కాలనీ ప్రజలకు తాగు నీటి సమస్య నుండి ఉపశమనం లభించిందని కాలనీవాసులు సంతోషించారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఏర్ నాయుడు తదితరులు నాయకులు ప్రారంభించారు

## ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన టీడీపీ కార్యకర్తల కుటుంబాలకు ఆర్థిక సాయం గంటా శ్రీనివాసరావు



**భిమిలి, పెన్ పవర్,నవంబర్ 04.** :టీడీపీ కార్యకర్తల సంక్షేమానికి అండగా నిలిచిన భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ప్రమాద వశాత్తు ప్రాణాలు కోల్పోయిన కార్యకర్తల కుటుంబాలకు బీమా పత్రాలను అందజేశారు. ఆనందపురం, పద్మనాభం మండలాలకు చెందిన ముగ్గురు కార్యకర్తల కుటుంబాలకు రూ.15 లక్షల విలువైన బీమా చెక్కులను మంగళవారం ఎం.వి.పి కాలనీలోని తన క్యాంప్ కార్యాలయంలో అందించారు. ఈ కార్యక్రమంలో ఆనందపురం మండలం శిర్లపాలెం గ్రామానికి చెందిన కోరాడ సత్యవతి, వేములవలస గ్రామానికి చెందిన గెడ్డం సావిత్రి, పద్మనాభం మండలం బాందేవపురం గ్రామానికి చెందిన పొట్నూరు పైడిరాజు కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున బీమా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి ప్రాణం. వారిని గౌరవించడం, వారి కుటుంబాలకు అండగా నిలవడం మన బాధ్యత అని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా కార్యకర్తల కోసం ప్రత్యేక సంక్షేమ నిధి ఏర్పాటు చేసిన ఏకైక పార్టీ టీడీపీ మాత్రమేనని గుర్తుచేశారు.

కార్యక్రమంలో పార్టీ నాయకులు చిక్కాల విజయ్ బాబు, తాట్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, గంట్రెడ్డి రమేష్, సాగి కృష్ణమూర్తి రాజు, కాళ్ల సత్యనారాయణ, బంగారు నాయుడు, అప్పలనాయుడు, అంగటి రాము, బమ్మిడి తారక్ తదితరులు పాల్గొన్నారు.

## రింతాడ నూతిబంద గ్రామస్తుల శ్రమదానంతో రోడ్డులో తుప్పలు తొలగింపు






**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 4 :** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం రింతాడా నూతిబంద గ్రామస్తులు, యువతి-యువకులు కలిసి గ్రామంలోని సీసీ రోడ్డు మరియు అంతర్రాష్ట్ర రహదారి వెళ్లే రోడ్డు ఇరువైపులా తుప్పలను తొలగిస్తూ శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో పరిసరాలు, రోడ్డు ఇరువైపులా తుప్పలు ఉండటం వల్ల అసౌకర్యం ఉన్నందున, గ్రామస్తులు యువకులతో కలిసి శ్రమదానంతో తుప్పలు, పొదలను తొలగించి శుభ్రం చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సోమేశ్ కుమార్, పీసా కార్యదర్శి రాజేష్ కుమార్, పంచాయతీ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ కుమారి, అంగన్వాడి టీచర్ లక్ష్మి, ఆశ కార్యకర్త తలుపులమ్మ, గ్రామ యువతి-యువకులు బాలకృష్ణ, శ్రీను, మహేష్, చిన్నల రావు, ప్రవీణ్, ప్రసాద్, నవీన్, యశ్వంత్, ధారబాబు, కిరణ్, పండు, అనూష, లోవ మరియు గ్రామస్తులు, మహిళలు, క్లాప్ మిత్రలు తదితరులు పాల్గొన్నారు. శ్రమదాన కార్యక్రమం అనంతరం ఉప సర్పంచ్ సోమేశ్ కుమార్ వారందరినీ అభినందించి, గ్రామంలో త్రాగునీటి ట్యాంక్‌ను పంచాయతీ క్లాప్ మిత్రల చేత క్లోరినేషన్ చేసి పరిశుభ్రతను కొనసాగించడం కోసం మార్గదర్శక సూచనలు ఇచ్చారు. గ్రామస్తులకు ఈ కార్యక్రమం ద్వారా పరిసరాలను శుభ్రంగా ఉంచడం, తడి, పొడి చెత్త నిర్వహణపై అవగాహన పెంచినట్లు సోమేశ్ కుమార్ తెలిపారు.

## తుఫాను బాధిత మత్స్యకారులకు నిత్యవసర సరుకులు పంపిణీ

**అల్లిపురం పెన్ పవర్ నవంబర్ 4:** తుఫాను బాధిత మత్స్యకారులకు నిత్యవసర సరుకులను పంపిణీ చేసినట్లు విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, 32 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు తెలిపారు.

సుమారు ఏడుగురు మత్స్యకారులకు నిత్యవసర సరుకులు అందజేసినట్లు వెల్లడించారు.

50 కేజీల బియ్యం, కేజీ కందిపప్పు, కేజీ ఆయిల్,
కేజీ బంగాళదుంపలు, కేజీ ఉల్లిపాయలు, కేజీ పంచదారను తుఫాను బాధిత మత్స్యకారులకు అందజేసినట్లు వెల్లడించారు.

ఇటీవల వచ్చిన మొందా తుఫాను సమయంలో 32 వ వార్డులో పర్యటించి ప్రజలకు ధైర్యం చెప్పడం జరిగిందన్నారు. అవసరమైన వారికి సహాయం చేసినట్లు వెల్లడించారు.

ప్రజల కష్టాన్ని తన కష్టంగా భావించి వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజల మంచి కోసం తాను ఏమి చేయడానికి అయినా సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు.

రాజకీయాలకతీతంగా అందరికీ తాను సహాయం చేస్తున్నట్లు చెప్పారు. అలాగే స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు వచ్చి ఇటువంటి వారికి మానవతా దృష్టితో సహాయం చేయాలని అభిలాషించారు.

ఈ కార్యక్రమంలో ఆర్ ఐ పి వి రమణ, సిపిఐ బుజ్జి తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాల లలో ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు.

- ప్రభుత్వ విప్.తోయక జగదీశ్వరి.





**గుమ్మలక్ష్మీపురం, కొమరాడ.నవంబర్ 4 పెన్ పవర్.** కురుపాం నియోజకవర్గం, కొమరాడ మండల కేంద్రంలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో రెండు లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన పాఠశాల కళావేదికను, మరియు కంప్యూటర్ ల్యాబ్ ను మంగళవారం నాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ %ు% కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. అలాగే మండల కేంద్రంలో 38 లక్షల నిధులతో ఎం.ఆర్.సి నూతన భవనానికి మరియు సాంఘిక సంక్షేమ పాఠశాలలో 18 లక్షల నిధులతో నూతన సైన్స్ ల్యాబ్ కు ఎమ్మెల్యే నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాలలో జరిగే సమావేశాలకు,పిల్లల యొక్క సాంస్కృతిక కార్యక్రమాలకు ఈ యొక్క కళ వేదిక ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. అలాగే ప్రస్తుతం ఉన్న సమాజంలో కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి అని ప్రతి ఒక్కరికి కంప్యూటర్ పరిజ్ఞానం అనేది చాలా అవసరమని,ప్రతి విద్యార్థిని కంప్యూటర్ గురించి తెలుసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు శేఖర్ పాత్రుడు,ఏఎంసి వైస్ చైర్మన్ గౌరీ శంకర్, జనసేన మండల కన్వీనర్ శ్రీకర్,బిజెపి మండల కన్వీనర్ సురేష్,నాయకులు రాఘవ,హరిప్రసాద్ భానుజీరావు,కిషోర్,బత్తిలి శ్రీను,నూకరాజు,సత్యనారాయణ,ఉపేంద్ర, అనంత్,లక్ష్మణరావు,బలరాం,కృష్ణం నాయుడు,కిరణ్,రామకృష్ణ,శ్రీకాంత్,కృష్ణ, సత్యనారాయణ, బూత్,యూనిట్,క్లస్టర్ ఇన్చార్జిలు,కూటమి నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కేజిహెచ్‌కు డివిస్ ల్యాబొరేటరీస్ CSR విరాళం

రూ.2.50 లక్షల విలువైన రోగుల కూర్చోనే చైర్లు అందజేత




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 04 :** కింగ్ జార్జ్ ఆసుపత్రి రోగుల సౌకర్యార్థం డివిస్ ల్యాబొరేటరీస్ సంస్థ సామాజిక బాధ్యత కార్య క్రమం భాగంగా రూ.2.50 లక్షల విలువైన 3 సీటర్ల 25 రో చైర్లను విరాళంగా అందజేసింది.

ఈ కార్యక్రమంలో కేజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ. వాణి, సిఎస్ఆర్ఎంఓ డాక్టర్ ఉ. శ్రీహరి, రేడియేషన్ ఆంకాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

డాక్టర్ ఐ. వాణి మాట్లాడుతూ, డివిస్ ల్యాబొరేటరీస్ సామాజిక బాధ్యతగా చేసిన ఈ సేవ అభినందనీయమని తెలిపారు. ఆసుపత్రి లో చికిత్స కోసం వచ్చే రోగులు, వారి బంధు వులకు ఈ చైర్లు ఎంతో సౌకర్యాన్ని అందిస్తా యి, అని ఆమె పేర్కొన్నారు.

కేజిహెచ్ అభివృద్ధికి డివిస్ ల్యాబొరేటరీస్ వంటి సంస్థలు ముందుకు రావడం సంతోషకర మని అధికారులు అభిప్రాయపడ్డారు.ు

## కడుగుల, గోమావీధి గ్రామాల్లో బిర్సాముండా జయంతి-జన జాతీయ గౌరవ దివస్ ర్యాలీ




**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 4:** ఆదివాసి స్వతంత్ర సమరయోధుడు బిర్సాముండా జయంతి ఉత్సవాలు ఈ నెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు జరుపుకుంటున్న నేపథ్యంలో, మంగళవారం రింతాడ గ్రామ పంచాయతీకి చెందిన కడుగుల, అసరాడ గోమావీధి గ్రామాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. వేడుకల్లో ప్రజలతో జన జాతీయ గౌరవ దివస్ ర్యాలీను నిర్వహిస్తూ, బిర్సాముందా జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ఆదివాసులు ఆత్మగౌరవంతో జీవించాల్సిన అవసరంను ఆకర్షించారు. ప్రజలకు ప్రభుత్వం ఆదివాసులకు అందిస్తున్న పథకాలపై అవగాహన కల్పించడం కోసం ఉప సర్పంచ్ సోమేశ్ కుమార్ మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమంలో సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ వీరా నవీన్, డిజిటల్ అసిస్టెంట్ కుమార్, వెల్ఫేర్ అసిస్టెంట్ లలిత, అగ్రికల్చర్ అసిస్టెంట్ సౌందర్య, స్థానికులు, మహిళలు, యువతి యువకులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా బిర్సాముండా స్వతంత్ర పోరాటం మరియు ఆదివాసి ఆత్మగౌరవానికి గౌరవం తెలియజేసినట్టు చెప్పారు.

## వాసుపల్లి గణేష్ కుమార్ చేతులమీదుగా చెన్నా జానకిరామ్‌కి రాష్ట్ర ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలు



విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 04 :వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కార్పొరేటర్ చెన్నా జానకిరామ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్‌ను ఆసీలు మెట్ట వైఎస్సార్సీపీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి సాలువా కప్పి కృతజ్ఞతలు తెలిపారు.వాసుపల్లి గణేష్ కుమార్‌కు బుద్ధ విగ్రహాన్ని బహూకరించిన జానకిరామ్ మాట్లాడుతూ, పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు తూర్పు గోదావరి నుంచి సీతారామరాజు వరకు విస్తరించిన జోన్–1 ప్రాంతానికి తనను నియమించడం గొప్ప గౌరవమని అన్నారు. ఎస్సీ సమాజ అభ్యున్నతికి, పార్టీ బలపాటుకు అహర్నిశలు కృషి చేస్తానని చెప్పారు. "దక్షిణ నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ జెండా ఎగురవేయడమే మా లక్ష్యం. ఎస్సీల ఐక్యతతో జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిగా చేయడం కోసం కృషి చేస్తాం" అని ఆయన పేర్కొన్నారు.
ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఎస్సీల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తోంది. హామీలను గాలికొదిలేసింది. అందుకే పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ విభాగంలో కొత్త అధ్యక్షులను నియమించి, ఎస్సీల హక్కుల కోసం బలమైన పోరాటానికి శ్రీకారం చుట్టారు" అని తెలిపారు. దక్షిణ ప్రాంతం నుంచి చెన్నా జానకిరామ్ ఎంపిక కావడం ఆనందకరమని ఆయన అన్నారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ జాన్ వెస్లీ, కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నేతలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాలను దగ్గరుండి తొలగించిన

* సంయుక్త కలెక్టర్ సాహిత్,
* పాడేరు తాసిల్దార్
* డి.అరుణచంద్ర, మరియు రెవిన్యూ సిబ్బంది





పాడేరు,పెన్ పవర్,నవంబర్ 4: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈరోజు కళాశాల ఆవరణలో నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగించారు. కళాశాల ఆఫీస్ వెనుక భాగంలో ఉన్న స్థలంలో కొంతమంది ఆక్రమించి రేకు షెడ్డును నిర్మించారు. వెంటనే గౌరవ జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ గారి దృష్టికి తీసుకు వెళ్లగానే వెంటనే స్పందించి రెవిన్యూ సిబ్బందిచే అక్రమ కట్టడాలను తొలగించారు. రెవిన్యూ సిబ్బంది స్పందించి తొలగించినందుకు గాను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వనము చిట్టి అబ్బాయి కళాశాల సిబ్బంది రెవెన్యూ సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.

## ఆర్టీసీ బస్సు,బైక్ ఢీ ఒకరు మృతి....





నాతవరం పెన్ పవర్ (నవంబర్ 04): ఆర్టీసీ బస్సు, బైకు ఢీకొన్న సంఘటనలో ఒక వ్యక్తి మృతి చెందినట్లు స్థానిక ఎస్సై వై.తారకేశ్వరరావు తెలియజేశారు. మంగళవారం మండలంలోని గల కృష్ణాపురం, అచ్చంపేట గ్రామాల మధ్యలో వనం వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది.సరుగుడు పంచాయతీ, అచ్చంపేట గ్రామానికి చెందిన కోసూరు పెదరాయుడు (20) కోటనందూరు కటింగ్ కు వెళ్లి తిరిగి తన స్వగ్రామానికి వస్తున్న సమయంలో ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు, బైకు ఢీకొనడంతో ప్రమాదం జరిగిందని, ఈ ప్రమాదంలో బైక్ నడుపుతున్న కోసూరు పెదరాయుడు తలకు తీవ్ర గాయాలు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగిందని ఎస్సై వై. తారకేశ్వరరావు తెలిపారు.

# విశాఖలో గ్లోబల్ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్





* భద్రతా చర్యలపై కలెక్టర్,సీ.పి. దిశానిర్దేశాలు"

విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 04 : నవంబర్ 14, 15 తేదీల్లో ఆంధ్ర విశ్వవిద్యాల యం ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో జరగ బోయే ప్రపంచ స్థాయి భాగస్వామ్య సదస్సుకు సంబంధించి పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారుల ను ఆదేశించారు. కలెక్టరేట్ మీటింగ్ హాలులో మంగళవారం పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, డీసీపీలు మేరీ ప్రశాంతి, లతా మాధురి తదితరులతో సమావేశమై ఏర్పాట్ల పురోగతిని సమీక్షించారు.కలెక్టర్ మాట్లాడుతూ, సదస్సు విజయవంతంగా జరగాలంటే ప్రతి శాఖ సమ న్వయంతో పనిచేయాలి. సీఐఐతో కలిసి అన్ని ఏర్పాట్లను పక్కాగా పూర్తి చేయాలి, అన్నారు. నవంబర్ 9వ తేదీకి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని, స్పాట్ రిజిస్ట్రేషన్‌కు అవకాశం ఉండదని ఆయన స్పష్టం చేశారు.సదస్సుకు ముఖ్యమంత్రి, గవర్నర్, ఉపరాష్ట్రపతి సహా పలువురు కేంద్ర మంత్రులు హాజరవనున్న నేపథ్యంలో భద్రతాపరమైన చర్యలను మరింత కఠినంగా అమలు చేయాల ని కలెక్టర్ సూచించారు. లైజన్ అధికారులు అప్రమత్తంగా ఉండి, అతిథుల రాక, వసతి, రవాణా తదితర అంశాలపై సమగ్ర సమన్వ యం చూపాలని ఆదేశించారు. గాలా డిన్నర్, సాంస్కృతిక కార్యక్రమాలు దేశ సంస్కృతుల వైవిధ్యాన్ని ప్రతిబింబించేలా ఉండాలని తెలిపారు.భద్రతా ఏర్పాట్లపై సీపీ ఆదేశాలు
పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి మాట్లాడు తూ, దేశ, విదేశాల నుంచి వీఐపీలు, పారిశ్రామి క వేత్తలు పాల్గొననున్న నేపథ్యంలో కట్టుదిట్ట మైన భద్రతా ఏర్పాట్లు అవసరం, అన్నారు. వేదిక పరిసరాల్లో సీసీటీవీ కెమెరాలు, డ్రోన్ పర్యవేక్షణ ఏర్పాటు చేయాలని, ఎంట్రీ ఎగ్జిట్ గేట్ల వద్ద గుర్తింపు కార్డులు, క్యూఆర్ కోడ్ పాస్ లు తప్పనిసరిగా ఉండాలని ఆయన సూచించారు.భోజనశాలలు, వసతి ప్రాంతాల్లో ఎలాంటి అసౌకర్యం లేకుండా సక్రమ నిర్వహణ ఉండాల ని, రియల్ టైం మానిటరింగ్ కోసం డ్యాష్‌బోర్డ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని సూచిం చారు. కార్యక్రమానికి హాజరయ్యే అతిథుల వివరాలను నవంబర్ 10లోపు సమర్పించాలని సీఐఐ ప్రతినిధులను కోరారు.

## సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలి.....





**సచివాలయానికి వచ్చే ప్రజల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి....**

**మండల అభివృద్ధి అధికారి ఎం. సత్య శ్రీనివాస్....**

నాతవరం పెన్ పవర్ (నవంబరు 04):సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని మండల అభివృద్ధి అధికారి ఎం.సత్య శ్రీనివాసు ఆదేశించారు.మంగళవారం మండల కేంద్రమైన నాతవరంలో గల మండల పరిషత్ కార్యాలయం నందు గ్రామ పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ సిబ్బందితో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ఆఫీస్ పని వేళలందు బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పకుండా వెయ్యాలని లేనిచో జీతం నిలుపుదల చేయడం జరుగుతుందన్నారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిన అన్ని సర్వేలను నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలన్నారు. ప్రజల అంతేకాకుండా సచివాలయానికి వచ్చే ప్రజల యొక్క సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు.ఈ సమావేశము నందు ఆర్డబ్ల్యూఎస్ ఏ.ఇ.ఈ దేవదత్తు,హౌసింగ్ ఏఈ పి. జోగారావు,ఉపాధి హామీ ఎపిఓ డి.కొండాజీ ,ఏఈఓఆర్ పి.వెంకటేశ్వరరావు,ఎస్సై వై. తారకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కును అందజేసిన ప్రభుత్వ విప్.



ప్రభుత్వ విప్.తోయక జగదీశ్వరి.

గుమ్మలక్ష్మీపురం కొమరాడ నవంబర్ 04 పెన్ పవర్. నియోజకవర్గంలో ఈ నాటి వరకు ఎన్నడూ చూడని అభివృద్ధి.సంక్షేమం.అలాగే నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టం వచ్చిన ఆదుకోవడంలో ఆమెకు సాటి ఎవరూ లేరు.కురుపాం నియోజకవర్గం ఎమ్మెల్యే %ఁ% ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి.కొమరాడ మండలం, పరశురాంపురం గ్రామానికి చెందిన యర్ర ప్రసాదరావు గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యానికి గురయ్యారు,ఆ విషయం ఎమ్మెల్యే దృష్టికి రావడంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి యర్ర ప్రసాదరావు కి 42,674 /- రూపాయల ఆర్థిక సహాయం అందేలా కృషిచేసి,కొమరాడ మండల కేంద్రంలో ఆ చెక్కును ఎమ్మెల్యే అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. నియోజకవర్గంలో ప్రజలకు ఏ కష్టం వచ్చినా నా వంతు సహాయం చేసేంతవరకు ప్రయత్నిస్తానని నన్ను నమ్మి మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించారని,ఆ రుణం ఎన్నటికీ మరువలేనని నన్ను మీ ఇంటి మనిషిగా అనుకొని ఏ కష్టం వచ్చినా నాకు తక్షణమే తెలియజేయాలని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శేఖర్ పాత్రుడు,ఏఎంసి వైస్ చైర్మన్ గౌరీ శంకర్,రాఘవ,భానుజీరావు,కిషోర్,త్రినాధం, అనంత్,శ్రీను,నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

### రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మల్ల





విశాఖ పశ్చిమ, పెన్ పవర్, నవంబర్ 4 : విశాఖ పశ్చిమ నియోజకవర్గం, 89వ వార్డులో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైన కోటి సంతకాల సేకరణ ఉద్యమం ఉత్సాహంగా కొనసాగుతోంది. ఈ క్రమంలో 89వ వార్డు నాగేంద్ర కాలనీలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మల్ల విజయ ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి దొడ్డి కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాలు చేశారు.
ఈ సందర్భంగా మల్ల విజయప్రసాద్ మాట్లాడుతూ ప్రజా వైద్య హక్కుల పరిరక్షణకు ప్రతి సంతకం ఒక శక్తిని మల్ల అన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలు సాధారణ ప్రజలకు వైద్య విద్య, వైద్యం అందించే ప్రధాన ఆశ్రయం. వాటిని ప్రైవేట్ చేతుల్లోకి ఇచ్చితే పేద విద్యార్థులు, సాధారణ ప్రజలకు ఆరోగ్య సేవలు అందడం కష్టమవుతుంది. ప్రతి సంతకం ప్రజా హక్కుల కోసం బలమైన స్వరం కావాలన్నారు. అయన ప్రైవేటీకరణ వల్ల ప్రజా వైద్య వ్యవస్థ బలహీనమవుతుందని, వైద్య విద్య ఖరీదు అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

**ప్రజల ఉత్సాహం – రచ్చబండ వేదికగా చైతన్య రగులింపు..**

కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు ప్రైవేటీకరణ వ్యతిరేక నినాదాలు చేశారు. విద్య, ఆరోగ్యం లాంటి రంగాలు ప్రభుత్వ నియంత్రణలోనే ఉండాలని వారు డిమాండ్ చేశారు. యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడం విశేషం. ఈ రచ్చబండ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఆళ్ల పైడి రాజు, పెన్మత్స శ్రీధర్ వర్మ, అల్లూ సఖి, అనిలక్ష్మి, కర్రి గౌరీ, కర్రి ఉమ్మ, కాళ్ళ మురళీ, శంకర్ రావు, చంద్ర రావు, తులసి, తేజ, మనీ, రవణమ్మ, గంగాధర తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో ప్రభుత్వ రంగ వైద్య విద్యా వ్యవస్థ ప్రాధాన్యం, ప్రైవేటీకరణ వల్ల కలిగే ప్రమాదాలు గురించి అవగాహన పెంచడం లక్ష్యంగా ఉంది. వైద్య విద్య ప్రైవేటీకరణ, సామాన్య ప్రజల ఆరోగ్య హక్కులపై తీవ్ర ప్రభావం చూపే అంశమని నిర్వాహకులు పేర్కొన్నారు. మొత్తంగా, పశ్చిమ నియోజకవర్గంలో జరిగిన ఈ రచ్చబండ కార్యక్రమం ప్రజా చైతన్యానికి ప్రతీకగా నిలిచింది. ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునరాలోచించాలని, ప్రభుత్వ మెడికల్ కళాశాలల రక్షణకు ఉద్యమం మరింత బలంగా కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

# పురుషోత్తపురంలో రెవెన్యూ గెడ్డను ఆక్రమించి పక్కా నిర్మాణం!



APHC010564832025

IN THE HIGH COURT OF ANDHRA PRADESH
AT AMARAVATI [3330]
(Special Original Jurisdiction)

TUESDAY,THE TWENTY EIGHTH DAY OF OCTOBER
TWO THOUSAND AND TWENTY FIVE
PRESENT
THE HONOURABLE SRI JUSTICE TARLADA RAJASEKHAR RAO
WRIT PETITION NO: 29397/2025

Between:

1. GOTTAPU POLI NAIDU, S/O CHINNA APPALA SWAMY, DOOR NO. 7-353/25, APPALA NARASIMHAM COLONY, NEAR SANTHOSHI MATHA TEMPLE, VEPAGUNTA, PENDURTHI MANDAL, VISAKHAPATNAM - 530047.

...PETITIONER

AND

1. THE STATE OF AP, REP. BY ITS PRINCIPAL SECRETARY, REVENUE DEPARTMENT, SECRETARIAT BUILDINGS, VELAGAPUDI, GUNTUR DISTRICT.
2. THE DISTRICT COLLECTOR, VISAKHAPATNAM DISTRICT.
3. THE REVENUE DIVISIONAL OFFICER, REVENUE DIVISIONAL OFFICE, VISAKHAPATNAM.
4. THE TAHSILDAR, PENDURTHI MANDAL, VISAKHAPATNAM DISTRICT.

...RESPONDENT(S):

Petition under Article 226 of the Constitution of India praying that in the circumstances stated in the affidavit filed therewith, the High Court may be pleased topleased to issue a Writ, Order or Direction, one in the nature of WRIT OF MANDAMUS, declaring the action ofthe respondents, especially the3rdRespondent-Tahsildar, in interfering with my rights over the land in an extent of 120 Sq yards, in Sy No. 5 of Purushothapuram Village, Pendurthi mandal, Visakhapatnam District covered by House-Site Patta No. 3 06/98 as illegal, arbitrary, and violative of Articles 14,21, and 3 00-A of the Constitution of India, and Consequently direct the respondents not to interfere with my rights over the land in an extent of 120 Sq yards, in Sy No. 5 of Purushothapuram Village, Pendurthi mandal, Visakhapatnam District and pass

IA NO: 1 OF 2025

Petition under Section 151 CPC praying that in the circumstances stated in the affidavit filed in support of the petition, the High Court may be pleased pleased to direct the official respondents to consider and pass a reasoned order on the petitioners representation dated 02.09.2025 within a time-bound frame by following due procedure of law and pass

IA NO: 2 OF 2025

- **తప్పు సర్వే నంబర్‌తో హైకోర్టును ఆశ్రయించిన పిటిషనర్!**
- **సర్వే నంబర్ 8లో 96 సెంట్లు "రెవెన్యూ గెడ్డం"!**
- **సర్వే నెం.5 పట్టాతో సర్వే నెం.8 గెడ్డలో బిల్డింగ్ కడుతున్న వైనం!**
- **నకిలీ పట్టాతో గౌరవ హైకోర్టును పక్కదారి పట్టించిన బిల్డర్!**
- **నకిలీ పట్టాతో హైకోర్టును మోసం చేశారని ఆరోపణలు!**
- **రెవెన్యూ గెడ్డ ఆక్రమణలో స్థానిక విలేకరులే ప్రధాన సూత్రధారులు!**
- **పట్టణ ప్రణాళిక అనుమతులు లేకుండానే దర్జాగా నిర్మాణం!**
- **రెవెన్యూ, జీవీఎంసీకి లక్షల్లో ముడుపులు ముట్టినట్లు ఆరోపణలు!**
- **అందుకే పక్క రెవెన్యూ గెడ్డలో కట్టిన చర్యలు శూన్యం!**
- **వివరణ కోసం ఎమ్మార్వోకి ఫోన్ చేస్తే అందుబాటులో లేరు!**
- **రెవెన్యూ గెడ్డ నిర్మాణంలో అధికారుల నిర్లక్ష్యంపై ప్రశ్నలు వెల్లువ!**

**పెందుర్తి, పెన్ పవర్, నవంబర్ 4 :** స్థానిక పెందుర్తి మండలం, పురుషోత్తపురంలో ప్రభుత్వ రెవెన్యూ గెడ్డపై బిల్డర్ చేత పక్కా నిర్మాణం కొనసాగుతుండటంతో కలకలం రేగింది. అధికారుల మౌనం, నిబంధనల ఉల్లంఘనలపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది.

### తప్పు సర్వే నంబర్‌తో హైకోర్టును ఆశ్రయించిన పిటిషనర్..

అమరావతి, ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో దాఖలైన గొట్టపు పోలి నాయుడు వర్సెస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం (డబల్యు.పి. నెం.29397/2025) పిటిషనర్ తన రిట్ పిటిషన్‌లో పేర్కొన్న సర్వే నెంబర్ వివరాలు వాస్తవానికి తప్పుగా ఉన్నాయనే విశ్వసనీయ సమాచారం. పిటిషనర్ గొట్టపు పొలినాయుడు, విశాఖపట్నం జిల్లా పెందుర్తి మండలం, పురుషోత్తపురం గ్రామంలోని హౌస్‌సైట్ పట్టా నెం.306/98 కింద తన భూమి హక్కులను రక్షించమని హైకోర్టును ఆశ్రయించాడు. తాను పొందిన స్థలం సర్వే నెం.5లో ఉందని పేర్కొంటూ, తహశీల్దార్ మరియు రెవెన్యూ అధికారులు తన స్థలంలో జోక్యం చేసుకుంటున్నారని వాదించాడు. అయితే పిటీషనర్ సర్వే నెం.5 పట్టాతో హైకోర్టు నుంచి ఆర్డర్ తీసుకొచ్చి, సర్వేనెం.8, రెవెన్యూ గెడ్డలో నిర్మాణం చేపడుతూ.. గౌరవ హైకోర్టు ధర్మాసనాన్ని పక్కదారి పట్టించే విధంగా సర్వే నెంబర్ మార్చేసారని స్థానికులు ఇచ్చిన సమాచారం ప్రకారం తెలుస్తుంది. పిటిషనర్‌కు మంజూరైన పట్టా భూమి సర్వే నెం.5ను చూపించి, 8 రెవెన్యూ గెడ్డలో కడుతున్నారని రెవెన్యూ రికార్డులు ద్వారా తెలుస్తుంది.

### సర్వే నంబర్ 8లో 96 సెంట్లు "రెవెన్యూ గెడ్డం"..

రెవెన్యూ గెడ్డం అనేది రెవెన్యూ శాఖ రికార్డుల్లో ప్రభుత్వ భూమిగా నమోదు అయిన స్థలం.

ఇది సాధారణంగా నీటి ప్రవాహం కోసం ఉన్న గెడ్డలు, డ్రైనేజీలు, లేదా నేచురల్ స్ట్రీమ్‌లు, ప్రజా ప్రయోజనాలకు ఉంచిన భూములుగా వర్గంలోకి వస్తాయి. అంటే, ఇలాంటి భూమిని వ్యక్తిగతంగా ఆక్రమించడం, నిర్మాణం చేయడం లేదా హౌస్‌సైట్‌గా వినియోగించడం చట్టపరంగా అనుమతించబడదు. విశాఖ జిల్లా, పెందుర్తి మండలం, పురుషోత్తపురం గ్రామం సర్వే నెం.8లోని రెవెన్యూ రికార్డుల ప్రకారం 96 సెంట్లు విస్తీర్ణం ఉంది. ఇది ప్రస్తుతం రెవెన్యూ గెడ్డ పోరంబోకు ల్యాండ్ ప్రభుత్వ భూమిగా పరిగణించబడుతుంది. వ్యక్తిగత హక్కుల పరిధిలోకి రాదు. ప్రభుత్వ భూమిగా పరిగణించబడుతుంది.




### సర్వే నెంబర్లో గందరగోళం – నకిలీ పత్రాలతో గెడ్డ ఆక్రమణ..

సర్వే నెం.5కి సంబంధించిన పట్టా పత్రాలను ఆధారంగా చేసుకుని సర్వే నెం.8లోని రెవెన్యూ గెడ్డ భూమిలో బిల్డింగ్ నిర్మాణం జరుగుతుందనే ఆరోపణలు స్పష్టమవుతున్నాయి. ఇది ప్రభుత్వ ఆస్తిని ఆక్రమించేందుకు జాగ్రత్తగా రచించిన స్థానిక విలేకరులు, యాజమాన్య కుట్రగా స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు. బిల్డర్ నకిలీ పట్టాలు సృష్టించి, గౌరవ హైకోర్టును కూడా పక్కదారి పట్టించారని ఆరోపణలు తీవ్ర స్థాయిలో వినిపిస్తున్నాయి. న్యాయస్థానాన్ని తప్పుదారి పట్టించి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవడమే లక్ష్యంగా పత్రాలు సమర్పించారని ప్రజల్లో చర్చ నడుస్తోంది.

### స్థానిక విలేకరుల పాత్రపై అనుమానాలు..

ఈ వ్యవహారంలో కొందరు స్థానిక విలేకరులే సూత్రధారులుగా వ్యవహరిస్తున్నారని సమాచారం. ప్రభుత్వ గెడ్డపై నిర్మాణం జరగడాన్ని మౌనం వహించడం, దానికి వ్యతిరేకంగా వార్తలు రాకుండా నిరోధించడం ద్వారా వారి ప్రమేయం బహిర్గతమవుతోందని ఆరోపణలు ఉన్నాయి.

### అనుమతులు లేకుండా నిర్మాణం – పట్టణ ప్రణాళిక విభాగం ఎందుకు మౌనం?

గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ మరియు పట్టణ ప్రణాళిక శాఖ నుంచి ఎటువంటి అధికారిక అనుమతులు లేకపోయినా, నిర్మాణం ధైర్యంగా కొనసాగుతోంది. భవనం నిర్మాణం ప్రారంభమైన నాటి నుండి అధికారులు ఎలాంటి ఆపద్రావక చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో అనుమానాలకు తావిస్తోంది.

### ముడుపుల మాయాజాలం..

రెవెన్యూ, పట్టణ ప్రణాళిక, జీ.వి.ఎం.సీ. అధికారులకు లక్షల్లో ముడుపులు ముట్టినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఆర్థిక ప్రయోజనాల కోసం ప్రభుత్వ ఆస్తుల రక్షణను తాకట్టు పెట్టారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ముడుపుల ప్రభావంతోనే అధికార యంత్రాంగం చర్యలు తీసుకోకుండా మౌనం వహిస్తోందనే అభిప్రాయం గట్టిగా వినిపిస్తోంది.

### ఎమ్మార్వో స్పందన లేదు..

ఈ వ్యవహారంపై స్థానిక ఎమ్మార్వోను సంప్రదించేందుకు మీడియా ప్రతినిధులు పలుమార్లు ప్రయత్నించినా, ఆయన ఫోన్ అందుబాటులో లేకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ప్రజలు "అధికారులు బాధ్యత తప్పించుకుంటున్నారు" అంటూ మండిపడుతున్నారు.

### ప్రజల ప్రశ్నలు – ప్రభుత్వం స్పందిస్తుందా?..

ప్రభుత్వ భూములను కాపాడాల్సిన రెవెన్యూ శాఖే ఇలాంటి ఆక్రమణలపై కన్నుమూస్తే, ప్రజలకు న్యాయం ఎవరు చేస్తారన్నది పెద్ద ప్రశ్నగా మారింది. స్థానికులు హైకోర్టు మరియు జిల్లా కలెక్టర్ స్థాయిలో విచారణ జరిపి, నకిలీ పట్టాలతో హైకోర్టును మోసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇది కేవలం ఒక గెడ్డ ఆక్రమణ కేసు కాదు, ప్రభుత్వ వ్యవస్థలో ఉన్న అవినీతి, నిర్లక్ష్యం, ప్రభావవంతుల దోపిడీకి మరో ఉదాహరణ. న్యాయస్థానాలను కూడా తప్పుదారి పట్టించే స్థాయికి వ్యవస్థలోని ముడుపుల మాఫియా పెరిగిపోయింది. సమయానికి ప్రభుత్వం జోక్యం చేసుకోకపోతే, భవిష్యత్తులో ప్రభుత్వ భూముల రక్షణ అసాధ్యం కావచ్చు.



# సబ్బవరంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కార్యక్రమం

రచ్చబండ కార్యక్రమంలో కోటి సంతకాల సేకరణ





**పెందుర్తి, పెన్ పవర్, నవంబర్ 4 :** విశాఖపట్నం జిల్లా, పెందుర్తి మండలం, సబ్బవరంలో

మెడికల్ విద్యను ప్రజలకు అందుబాటులో ఉంచాలని, ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటు చేతుల్లోకి ఇవ్వాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని తిప్పికొట్టాలని డిమాండ్ చేస్తూ సబ్బవరం మండలం మల్లునాయుడుపాలెంలో కోటి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పెందుర్తి మాజీ శాసనసభ్యులు మరియు నియోజకవర్గ సమన్వయకర్త అన్నంరెడ్డి అదీప్ రాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.

ఈ సందర్భంగా అదీప్ రాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ప్రజా ఆరోగ్యానికి వెన్నెముకవంటివి. వాటిని ప్రైవేటు చేతుల్లోకి ఇవ్వడం అంటే పేద, మధ్యతరగతి విద్యార్థుల కలలను నాశనం చేయడమే. మెడికల్ విద్య హక్కు, అది వ్యాపారం కాదని తీవ్రంగా వ్యాఖ్యానించారు. వైద్య విద్యను అందరికీ సులభంగా అందించాలంటే ప్రభుత్వమే బలమైన వ్యవస్థగా ఉండాలి. అందుకే ఈ కోటి సంతకాల ఉద్యమం ప్రజల హక్కుల కోసం, భవిష్యత్ తరాల కోసం సాగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, విద్యార్థులు, మహిళా సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజా నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సంతకాలతో మద్దతు తెలిపారు.

# టిడిపి సీనియర్ నాయకురాలు నూక రత్నం హఠాన్మరణం విచారకరం

ఎంపీపీ అనూష దేవి



**చింతపల్లి పెన్ పవర్ నవంబర్ 4 :-** తెలుగుదేశం సీనియర్ నాయకురాలు, పంచాయతీ మాజీ వార్డు సభ్యురాలు ప్రతి ఒక్కరిని ఆత్మీయగా పలకరించే, బేతా నూక రత్నం హఠాన్మరణం తమను కలచివేసిందని ఎంపీపీ కోరాబు అనూష దేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, సర్పంచ్ దురియా పుష్పలత, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెదిరెడ్ల బేతాళుడు అన్నారు. స్థానిక రామాలయం వీధిలో నివాసం ఉంటున్న బేతా నూక రత్నం సీనియర్ టిడిపి మహిళా నాయకురాలిగా ఉంటూ సోమవారం సాయంత్రం హఠాన్మరణం నేపథ్యంలో నూక రత్నం పార్థివదేహాన్ని స్థానిక ఎంపీపీ కోరాబు అనూష దేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య సర్పంచ్ దురియా పుష్పలత, వైసిపి రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి భూసరి కృష్ణారావు, స్థానిక ఎంపీటీసీ సభ్యులు దాసరి ధారా లక్ష్మి, చిందాడ జయలక్ష్మి, మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వల్లి లతోపాటు టిడిపి సీనియర్ నాయకుడు, చింతపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పెదిరెడ్ల బేతాళుడు, చెన్నకేశవ నాయుడు, సేవ ఈశ్వరమ్మ, పిఎసిఎస్ చైర్మన్ గెమ్మెల అబ్బాయి నాయుడు, గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనంద్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ చిన్న కాసిం వల్లి, రుత్తల అర్జున్, ఐ టీడీపీ నాయకుడు మహేంద్ర, జీకే వీధి మండల మాజీ జడ్పిటిసి సభ్యురాలు గంటా నళినీ కృష్ణ, లు సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులు, బంధువులు, అభిమానుల అశ్రునయనాల మధ్య అంతిమ సంస్కారాలు పూర్తి చేశారు.

# పొలం పిలుస్తుంది కార్యక్రమంలో రైతులకు అవగాహన

మండల వ్యవసాయ అధికారి మధుసూదన్.






**చింతపల్లి పెన్ పవర్ నవంబర్ 4: –** చింతపల్లి మండలం చౌడుపల్లి పంచాయతీ చెరువు వీధి గ్రామం లోపొలం పిలుస్తుంది అనే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ రబీ కాలంలోగిరి రైతులు భూములను ఖాళీగా ఉంచకుండా రబీ కాలంలోనూ అనువైన పంటలు సాగు చేసి ఆర్థికంగా లబ్ధి పొందాలని మండల వ్యవసాయ అధికారి టి మధుసూదన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరి రైతులు ముఖ్యంగా రబీ కాలంలోనూ అపరాలు, వేరుశనగ పంటలు సాగు చెయ్యాలని సూచించడంతో పాటు రైతులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో ఆత్మ ఏటీఎం మహేశ్వరీ, వీ హెచ్ ఏ శోభన్, వెటర్నరీ అసిస్టెంట్ దైవరత్నం, కోరాబు కరుణానిధి, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# మొబైల్ టెక్నాలజీని అభివృద్ధికి ఉపయోగించుకోండి




- **రాష్ట్రానికి గూగుల్ కంపెనీ రావటం విద్యార్థులకు సువర్ణావకాశం**
- **మన దేశం - మన రాష్ట్రం - మన ఆవిష్కరణల సదస్సులో రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు**

**గాజువాక:పెన్ పవర్, నవంబర్ 04:**సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతూ అందరికీ అందుబాటులోకి వచ్చిన ఈ కాలంలో సెల్ ఫోన్స్ వల్ల విద్యార్థులకు ఎన్నో నష్టాలు ఉన్నాయని వాటి పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలని రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు సూచించారు. మన దేశం – మన రాష్ట్రం – మన ఆవిష్కరణలు అంశంపై కె ఎల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో విశాఖపట్నంలోని శ్రీ చైతన్య కళాశాల స్టీల్ ప్లాంట్ ప్రాంగణంలో జరిగిన సదస్సులో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెల్ ఫోన్స్ లో వస్తున్న అసభ్య సన్నివేశాలు, చిత్రాలు, సంభాషణల కారణంగా విద్యార్థుల మనసు చెడు దారి వైపు మళ్ళుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అంశంపై విద్యార్థులలోనూ, తల్లి తండ్రులలోనూ అలాగే సమాజం మొత్తంలో ఆలోచన, చైతన్యం రావలసిన అవసరం ఉందని స్పష్టం చేశారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుని దేశాభివృద్ధిలో విద్యార్థులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విద్యా రంగం చాలా అభివృద్ధి చెందిందని ఎన్నో ఉన్నతమైన కోర్సులు అందుబాటులోకి వచ్చాయని, విద్యార్థులు వారికి నచ్చిన కోర్సులు చదువుకుని అభివృద్ధిలోకి రావాలని అన్నారు. రాష్ట్రానికి గూగుల్ కంపెనీ రావటం శుభ పరిణామం అని, ఆ కంపెనీ రావటం కోసం ముఖ్యమంత్రి కృషి అనిర్వచనీయమని కొనియాడారు. ఎన్నో దేశాలు, రాష్ట్రాలు ఇటువంటి కంపెనీల కోసం పోటీ పడుతున్నాయని అటువంటి తరుణంలో మన రాష్ట్రానికి కంపెనీలు రావటం విద్యార్థులకు సువర్ణ అవకాశమని అన్నారు. యువత అన్ని రంగాల్లో రాణించాలని రాజకీయాలలోకి కూడా యువత రావాలని పిలుపునిచ్చారు. పరిశోధనల్లో విద్యార్థులు చూపిస్తున్న చొరవ ప్రశంసనీయమని అయ్యన్నపాత్రుడు కొనియాడారు.

కె ఎల్ యూనివర్సిటీ డైరెక్టర్ డాక్టర్ జె. శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన విద్యా సంస్థలు ఎన్నో ఉన్నాయని వాటిలో ఒక 5 సంస్థలు ఎంచుకుని వాటిలో సీట్ లభించేలా కృషి చేయాలని అన్నారు. ఐ ఐ టీ లలో సీట్స్ రాలేదని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మన రాష్ట్రంలోనే ఎన్నో కళాశాలలు, యూనివర్సిటీలు ఉన్నాయని సోదాహరణంగా విశ్లేషంచారు. విద్యార్థులు అత్యుత్తమ భవిష్యత్ కోసం ఎంచుకోవాల్సిన ప్రణాళికలపై స్పష్టంగా పేర్కొన్నారు.




కార్యక్రమంలో శ్రీచైతన్య విద్యా సంస్థల ఎగ్జిక్యూటివ్ డీన్ రఘు కుమార్, ఏ జి ఎం శ్రీనివాసరావు, కె ఎల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ షణ్ముఖ్ కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ హెచ్ ఎస్ ఆర్ మూర్తి, జోనల్ హెడ్ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఇంటర్ మార్కుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు మెమెంటో లు, మెడల్స్ అందచేశారు.

# బహిరంగ సభను జయప్రదం చేయండి







**టీ నర్సీపురం పెన్ పవర్,నవంబర్ 4 :** ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం 32వ 32వ జిల్లా మహాసభలు టీ నర్సాపురం మండల కేంద్రంలో జరుగుతున్న దృష్ట్యా నేడు, రేపు జరిగే బహిరంగ సభ జయప్రదం చేయాలని వ్యవసాయ సంఘం జిల్లా కార్యదర్శి పిల్లి రామకృష్ణ కోరారు.అనేక పోరాటాలలో ముందుండి విద్య ఉపాధి మౌలిక వసతులు ఇల్లు ఇళ్ల స్థలాలు అలాగే అసైన్డ్ ఎల్ టి ఆర్ ఒంటి అనేక భూ పోరాటాలలో పాల్గొని ప్రజల పక్షాన నికరముగా నిలబడిన సంఘం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అని ఆ సంఘం 32వ జిల్లా మహాసభలు టీ నర్సాపురం మండలంలో జరుగుతున్న దృష్ట్యా యావన్మంది ప్రజలు మిత్రులు పోరాట గ్రామాల ప్రజలు యావన్మంది పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా కోరారు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరావు మాట్లాడుతూ ఆరో తారీఖున జరుగుతున్న కాన్ఫరెన్స్ లో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుంటారని మూడు సంవత్సరాలకు సరిపడా కొత్త కార్యచరణ రూపొందించుకొని కొత్త పోరాటాలతో ముందుకెళ్లే దానికి నూతన ఉత్తేజాన్ని ఇచ్చేది ఈ సభలు జరుగుతున్నాయని ఈ కార్యక్రమాన్ని ప్రజల యావత్తు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# పంట నష్టం సర్వే పూర్తి.



## నమోదుపై రైతుల సంతృప్తి.

## క్రాప్ ఇన్సూరెన్స్ అంతంత మాత్రమే.

**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 04:**ప్రభుత్వ ఆదేశాలతో తుఫాను ప్రభావంతో నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి సమగ్ర సర్వే చేసి, నివేదిక కోసం మండల వ్యవసాయ అధికారులు గ్రామాల్లో పర్యటించి పంట నష్టం నమోదు పూర్తి చేశారు. మండలంలో 4వేల 529 మంది రైతులు తొలకరి పంట నష్టపోయినట్లు మండల వ్యవసాయ అధికారి బి.మీనా, స్థానిక విలేజ్ అగ్రికల్చరల్ అసిస్టెంట్లు తో కలసి రైతుల సమక్షంలో క్షేత్రస్థాయిలో పరిశీలించి గుర్తించినట్లు మంగళవారం తెలిపారు. మొత్తం 10 వేలు ఎకరాలకు గాను 4 వేల ఎకరాలు పంట నష్టం జరిగినట్లు అధికారులు గుర్తించి నివేదిక అందజేసినట్లు తెలిపారు. ఈ పంట నమోదులపై మండలంలో అధికారులంతా సానుకూల వాతావరణంలో ఉన్నారు. అయితే వరి పంట సాగు రైతులకు నష్టపరిహారం వెంటనే అందచేయాలని కోరుతున్నారు. దీంతో దాల్వా పెట్టుబడులకు రైతులకు కాస్త చేయూతగా ఉంటుందని వారు అభిప్రాయపడ్డారు. రైతుకు అందనంత దూరంలో ఎరువులు ధరల తో సాగుకు పెట్టుబడులు పెరగటం దానికి తుఫాను తోడవడంతో రైతులను నష్టాల కడలి నుంచి బయట పడేలా ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రభుత్వం రైతులకు అందించే పంట నష్ట ప్రకటన అధికారికంగా రానందున ఎకరానికి పరిహారం ఎంత ఇస్తారో వారికి తెలియలేనందున ప్రస్తుతం అగమ్యాగోచరంలో రైతాంగ పరిస్థితి నెలకొంది.

# పల్లెల్లో పరిశుభ్రతకు ప్రత్యేక చర్యలు



జిల్లా డిప్యూటీ సీఈవో జి.ఎస్.రామ్ గోపాల్.

**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 04:**పల్లెల్లో పరిశుభ్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు జిల్లా డిప్యూటీ సీఈవో జి.ఎస్.రామ్ గోపాల్ అన్నారు. మండలంలోని చొప్పెల్లలో మంగళవారం ఎంపీడీవో ఏ.రాజుతో కలిసి ఆయన పచ్చదనం, పరిశుభ్రత కోసం చెత్త సంపద కేంద్రాలైన ఎస్డబ్ల్యూసి షెడ్లను క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే స్థానిక సిబ్బంది నుంచి పారిశుధ్య నిర్వహణపై వివరాలు సేకరించి గ్రామ శివారులలో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మరి ముఖ్యంగా చెత్త సంపద కేంద్రాల ద్వారా పంచాయతీకి ఆదాయం వనరుగా మార్చుకోవాలని ఆయన సూచించారు. అలాగే జీవవైవిధ్యానికి ఆలంబనగా నిలిచే వివిధ రకాలకు చెందిన మొక్కలను గ్రామ పరిధిలో నాటి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. అదేవిధంగా పారిశుధ్య నిర్వహణలో భాగంగా డ్రైనేజీలను అనునిత్యం శుభ్రపరుస్తూ, పెద్ద సైజ్ డస్ట్ బిన్లను గ్రామంలోని వివిధ కూడళ్లలో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డస్ట్ బిన్లలో తడి, పొడి చెత్త వేరువేరుగా గ్రామస్థులు తప్పకుండా సేకరించి పారిశుధ్య సిబ్బందికి అందజేయాలన్నారు. వీటిని ఉపయోగిస్తూ గ్రామంలో పారిశుధ్య నిర్వహణకు తమ వంతు సహకారం గ్రామస్తులంతా అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పి.వెంకటలక్ష్మి, గుమస్తా శ్రీనివాస్, సిబ్బంది సత్తిబాబు, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి ఈత పోటీల్లో దంగేరు విద్యార్థి చరణ్ ప్రతిభ



**కె గంగవరం పెన్ పవర్ నవంబర్ 4:** రాష్ట్ర స్థాయి ఈత పోటీల్లో దంగేరు ఉన్నత పాఠశాల విద్యార్థి బలసాడి చరణ్ ప్రతిభ కనబరిచాడు. నియోజకవర్గ స్థాయి ఈత పోటీలలో ప్రతిభ కనబరచి జిల్లా స్థాయికి ఎంపికైన చరణ్, అనంతరం పల్నాడు జిల్లా నరసరావుపేటలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఈత పోటీల్లో అంబేద్కర్ కోనసీమ జిల్లాను ప్రాతినిధ్యం వహించి తన ప్రతిభను చాటాడు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ గున్నం శ్రీనివాస్, పీడీలు మునాఫ్, పంపన కనకదుర్గ, ఉపాధ్యాయులు రాయుడు సాంబశివరావు, రెడ్డి గంగరాజు, విద్యా కమిటీ చైర్‌పర్సన్ మల్లిపూడి సూర్య గంగభవాని, వైస్ చైర్‌పర్సన్ తోకల శ్రీదేవి తదితరులు చరణ్‌ను అభినందించారు.

# కోటి సంతకాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## ప్రత్తిపాడు వైసీపీ కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు



**కిర్లంపూడి, పెన్ పవర్, నవంబర్ 4:**మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు పార్టీ పిలుపుమేరకు కోటి సంతకాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రత్తిపాడు నియోజకవర్గం వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. ప్రత్తిపాడు మండల ఎంపీటీసీ సభ్యులతో గిరిబాబు సమావేశాన్ని నిర్వహించారు. గిరిబాబు మాట్లాడుతూ చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారన్నారు. వైసిపి ప్రభుత్వం నిర్మించిన మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రైవేటీకరణ చేయడం దారుణమన్నారు. ఎంపీటీసీలు గ్రామాల్లో తమ పడుతున్న సమస్యలను గిరిబాబు దృష్టికి తీసుకువెళ్లారు. కొన్ని గ్రామాలకు నిధులు రాకపోవడంతో అభివృద్ధి చేయలేకపోయామని గిరిబాబు వద్ద ఎంపీటీసీ లు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసి బెహరా రాజరాజేశ్వరి, వైస్ ఎంపీపీ బంకు శ్రీను, జిల్లా ఉపాధ్యక్షులు బెహరా దొరబాబు, రామిశెట్టి నాని, లొండ బాబు, పిల్లా చిన్నా, అమరాది కాశి, అన్నిక సత్తిబాబు, పినిశెట్టి ప్రకాష్, సాధానాల అప్పారావు, జువ్వల బాబులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ రాజ్ శాఖలో భారీ సంస్కరణలు -

# సెక్రటరీలకు కొత్త హొదా

**కాకినాడ,పెన్ పవర్,నవంబర్ 4 :**రాష్ట్రంలో పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖలో ప్రభుత్వం భారీ పరిపాలనా సంస్కరణలు చేపట్టింది. ఇకపై పంచాయతీ సెక్రటరీలను పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్లు (పిడివో) గా పిలవనున్నారు. మొత్తం 13,351 గ్రామ పంచాయతీ లను నాలుగు గ్రేడ్లుగా విభజించారు రూర్బన్ పంచాయతీలు 359, గ్రేడ్-%×% 3082, గ్రేడ్-%××% 3163, గ్రేడ్-%×××% 6747. ఇప్పటి వరకు ఉన్న 7244 క్లస్టర్లను రద్దు చేసి ప్రతి పంచాయతీని స్వతంత్ర యూనిట్‌గా ప్రకటించారు.సిబ్బంది జీతాలు కూడా మూడు గ్రేడ్లుగా పునర్నిర్ణయించారు ుగ్రేడ్-%×% : రూ.44,570 %-% రూ.1,27,480 గ్రేడ్-%××% : రూ.32,670, %-%రూ.1,01, 970,గ్రేడ్-%×××% : రూ28,280, రూ 89,720

అదనంగా, 359 రూర్బన్ పంచాయతీల్లో పీడీవోలకు డిప్యూటీ ఎంపీడీవో స్థాయి జీతాలు అమలులోకి రానున్నాయి.ప్రతి గ్రామపంచాయతీలో కొత్త విభాగాలుగా శుభ్రత, నీటి సరఫరా, గ్రామ ప్రణాళిక, వీధిదీపాలు,ఇంజినీరింగ్,ఆదాయం మరియు పన్ను వసూళ్ల ఏర్పాటవ నున్నాయి.అంతేకాక, గ్రామపంచాయతీల పూర్తి డిజిటలైజేషన్ కోసం ఐటి విభాగం ఏర్పాటు చేయాలని,2025-26లో సిబ్బంది నియామకాలు పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

## కార్తీక మాసం సందర్భంగా ప్రజలు

# తగు జాగ్రత్తలు తీసుకోవాలి

- ఆలయాలలో, స్నానపు ఘాట్లలో, పిక్నిక్ స్పాట్స్ లో క్రమశిక్షణ పాటించాలి




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 4:**కార్తీక మాసం సందర్భంగా శ్రీకాకుళం జిల్లా, కాశిబుగ్గ వెంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటన దృష్ట్యా, తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆలయాలు, స్నానపు ఘాట్లు, పిక్నిక్ స్పాట్స్ వద్ద ఎటువంటి తోపులాటలు, త్రొక్కిసలాటలు, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత దృష్ట్యా భక్తులు క్రమశిక్షణ పాటిస్తూ, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీకార్తీక మాసం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న శివాలయాలు, ఇతర ఆలయాల వద్ద, ఘాట్ల వద్ద భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్నచో ఎవరూ కంగారుపడి తోసుకోవద్దని, నెమ్మదిగా, క్రమశిక్షణతో క్యూ లైన్ లలో వెళ్లాలని తెలిపారు. జిల్లా పోలీస్ వారు, దేవాదాయ శాఖ వారు, ఆలయ కమిటీ వారు ఇచ్చిన సూచనలు, జాగ్రత్తలు పాటిస్తూ క్యూ లైన్ లో ప్రశాంతంగా దర్శనాలు చేసుకుంటూ పోలీసు వారికి సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. కార్తీక వనభోజనాలు, పిక్నిక్ స్పాట్స్ వద్దకు వచ్చే ప్రజల సంఖ్యను బట్టి తోపులాటలు, తొక్కిసలాటలు జరగకుండా తగినన్ని భోజన కౌంటర్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అయ్యప్ప పడి పూజలు నిర్వహించే సమయంలో ఎలక్ట్రిక్ షార్ట్ సర్క్యూట్ లు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, దీపాలు వెలిగించినప్పుడు అగ్ని ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తడి ఇసుక, డ్రమ్ములతో నీటిని ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. అవసరమైనచో పోలీస్, ఫైర్, రెవెన్యూ, సంబంధిత అధికారులకు ముందస్తుగా తెలియపరచాలి అన్నారు. పోలీసుల సహాయం కోసం 112 కు ఫోన్ చేయాలని ప్రజలను ఎస్పీ నరసింహ కిషోర్ తెలియజేశారు.?

# జెవివి అధ్వర్యంలో చెకుముఖి టాలెంట్ టెస్ట్.



**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 04:**మండలంలోని జొన్నాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ మంగళవారం నిర్వహించారు. జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు ఖాన్, ప్రధాన కార్యదర్శి ఎన్.శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు వైవివి రమణ, ముఖ్య అతిథులుగా యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్షులు అద్దరి శ్రీనివాసరావు, ఎస్టియు అధ్యక్షులు సలాది శ్రీనివాస్ హాజరై విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. శాస్త్రీయ విజ్ఞానంలో విద్యార్థులు ముందంజలో ఉండాలని శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని వారంతా ఆకాంక్షించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెముడులంక విద్యార్థులు తెలుగు మీడియం నందు మొదటి బహుమతిని గెలుచుకొనగా, ఇంగ్లీష్ మీడియం నందు ఆలమూరు శ్రీసిద్ధార్థ స్కూల్ విద్యార్థులు మొదటి బహుమతిని గెలుచుకున్నారు. మూలస్థానం ఉన్నత పాఠశాల విద్యార్థులు రెండవ స్థానం, కొత్తూరు శ్రీవిద్యా స్కూల్ రెండవ స్థానం, చెముడులంక శ్రీసత్య విద్యా నికేతన్ విద్యార్థులు మూడవ స్థానాన్ని గెలుచుకొన్నారు. అలాగే విజేతలకు మేమేంటోలను, ప్రశంస పత్రాలను అభినందించి అందజేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ అసోసియేట్ అధ్యక్షులు పుత్ర కుమార్, ఎస్టియు రాష్ట్ర నాయకులు చక్రవర్తి, మోహన్ రావు, గంగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నలుగురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ సోము



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 4 :** వైద్య చికిత్సల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ.15 లక్షల చెక్కులను మంగళవారం స్థానిక ఎమ్మెల్సీ కార్యాలయంలో శాసనమండలి సభ్యులు సోము వీర్రాజు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వైద్య చికిత్సల ఖర్చులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న దిగువ తరగతి కుటుంబాలకు ఈ ఆర్థిక సహాయం ఎంతో తోడ్పడుతోందని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో తీగిరెడ్డి దుర్గాభవాని, పైల నూకరాజు, పీర్ ముఖార్జా షేక్, బోడేటి ప్రమోద్ కుమార్ లకు మొత్తం రూ.15 లక్షల చెక్కులు ఎమ్మెల్సీ సోము వీర్రాజు అంద చేసారు. ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ నిజమైన లబ్ధిదారులకు నేరుగా ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకుంటున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు కి ఎమ్మెల్సీ సోము వీర్రాజు ధన్యవాదాలు తెలియ చేశారు.

# వాదాలకుంటలో భీష్మ పంచక కార్తీక దామోదర హారతి మహోత్సవం





**గోపాలపురం,పెన్ పవర్ నవంబర్ 4:**ప్రతి ఒక్కరూ సన్మార్గంలో నడుచుకుంటూ నిత్యం భగవాన్ నామస్మరణ చేయాలని లెర్న్ గీత లీవ్ గీత మెంటల్ వెలగా కళ్యాణి ప్రసాద్ అన్నారు. భీష్మ పంచక కార్తీక దామోదర హారతి కార్యక్రమం పురస్కరించుకొనివాదాలకుంట గ్రామంలో ఆచంట గరిష్మా రామారావు గృహం వద్ద హారతి కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మెంటల్ కళ్యాణి ప్రసాద్ మాట్లాడుతూ పూజ్య గురుదేవులు శ్రీ లీలా పురుషోత్తమ ప్రభూజి ఆశీసులతో ఎన్నో ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టడం భక్తులు హాజరు కావడం ఆనందదాయకంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ భగవంతునిపై భయభక్తులు కలిగి ఉండాలన్నారు. శుద్ధ భక్తుల సాంగత్యంతోనే సర్వసిద్ధులు లభిస్తాయి అన్నారు. నారద మహాముని వంటి గొప్ప భక్తుల వలనే ప్రహ్లాదుడు, ధ్రువుడు,అంబరీషుడు, వాల్మీకి మహర్షి, వ్యాస దేవుడు తదితరులు శుద్ధ భక్తులుగా మారినారన్నారు. ప్రామాణిక పరంపరలో ఉన్న ఆచార్యులను, ఆధ్యాత్మికవేత్తలను ఆశ్రయించడం ద్వారా మనుజులమైన మనం సైతం భక్తి మార్గంలో పురోగాభివృద్ధి సాధించ వచ్చని పేర్కొన్నారు. లవ మాత్రసాధు, సంఘ సర్వసిద్ధి హెూయ్ అనే వేదవాక్యం అనుసరించి ప్రతి ఒక్కరు నిశ్చల మైన భక్తితో భగవంతుని ఆరాధించాలన్నారు. ఇస్కాన్ సంస్థాపకాచార్యులు జగద్గురు శ్రీల ప్రభుపదుల వారి మార్గ నిర్దేశాన్ని అంతా అనుచరించాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా కళ్యాణి ప్రసాద్ ప్రవచనం, సంకీర్తనలు హరే రామ హరే కృష్ణ అనే శ్లోకాలు భక్తులు పటించారు. అనంతరం జరిగిన హారతి కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్వామివారికి నైవేద్యాలు సమర్పించి ప్రసాదాల స్వీకరించారు.

## కాజులూరులో ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమం

* స్వదేశీ వస్తువులు వాడాలని పిలుపు





**కాజులూరు,నవంబర్ 4 పెన్ పవర్:**రాష్ట్ర, జిల్లా పార్టీ ఆదేశాల మేరకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కాజులూరు మండలంలో "ఆత్మనిర్భర్ భారత్" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ అధ్యక్షత వహించగా, మండల ఇన్‌చార్జి సలాది శేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ మాట్లాడుతూ, "ప్రతి భారతీయుడు స్వదేశీ వస్తువులు వాడటం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయగలడు. మనమందరం స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించి భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు సంకల్పం చేద్దాం" అని పిలుపునిచ్చారు.ముఖ్య అతిథి సలాది శేఖర్ మాట్లాడుతూ, "స్వదేశీ అనేది కేవలం నినాదం కాదు, అది మన జీవన విధానం. స్వదేశీ వస్తువులు వాడటం ద్వారా దేశ ఆత్మగౌరవాన్ని పెంపొందించ వచ్చు. వికసిత భారత్%-%2047 లక్ష్యానికి మనమందరం భుజం కలిపి కృషి చేయాలి" అని అన్నారు.తదనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ ఆత్మనిర్భర్ భారత్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం బీజేపీ నాయకులు, కార్యకర్తలు కలిసి ఇంటింటికీ స్వదేశీ ఉత్పత్తులపై అవగాహన కల్పిస్తూ "స్వదేశీ స్టిక్కర్లు" అతికించారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పోలిశెట్టి శ్రీనివాస్, సీనియర్ నాయకులు బందారు సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శులు నిమ్మన రాజేష్, వాసంశెట్టి రామకృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు.

## మండల స్థాయి చెకుముకి విజేతలకు బహుమతి ప్రధానం



**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్ 4:** మండల స్థాయి జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ పరీక్షలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం మండల పరిషత్ కార్యాలయంలో యుటిఎఫ్ గౌరవాధ్యక్షుడు ప్రసాద్ అధ్యక్షతన జరిగింది.ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీవో వెంకట రామన్ మాట్లాడుతూ ు విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడంలో జనవిజ్ఞాన వేదిక చేస్తున్న సేవలు ప్రశంసనీయమని తెలిపారు. శాస్త్రీయ ఆలోచన సమాజ అభివృద్ధికి దారి తీస్తుందని ఆయన పేర్కొన్నారు.జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులలో జడ్పీ హెచ్‌ఎస్ వాడపల్లి నుండి వై. మోక్ష శ్రీ, వై. ధన ఫణీంద్ర, వై. వీరేంద్ర పవన్, అలాగే ప్రైవేట్ పాఠశాలల విభాగంలో ఆత్రేయపురం మహర్షి విద్యానికేతన్కు చెందిన ఎన్. శ్రీరామ వర్మ, బి. కార్తికేయ, ఆర్. సృజనలు ఉన్నారు. వీరందరికీ సన్మానం చేసి బహుమతులు అందజేశారు.

## బిజెపి పార్టీ బలోపేతంపై ప్రవాస్ యోజన కార్యక్రమం



**కిర్లంపూడి, పెన్ పవర్, నవంబర్ 4:**గ్రామ స్థాయిలో భారతీయ జనతా పార్టీ బలోపేతం చేయడానికే ప్రవాస్ యోజన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రవాస్ యోజన కార్యక్రమం ఇంచార్జ్, జిల్లా బిజెపి మాజీ ఉపాధ్యక్షురాలు కామినేని జయశ్రీ అన్నారు. కిర్లంపూడి మండలం సోమరాయణం పేట గ్రామంలో బుద్ధ సత్యనారాయణ ఇంటి వద్ద కిర్లంపూడి మండలం బిజెపి అధ్యక్షులు శరకణం రాజబాబు ఆధ్వర్యంలో, ప్రవాస్ యోజన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఇన్చార్జ్ జిల్లా మాజీ ఉపాధ్యక్షురాలు కామినేని జయశ్రీ అధ్యక్షతన, పార్టీ బూత్ అధ్యక్షులను, క్రీయాశీలక సభ్యులను, శక్తి కేంద్ర అధ్యక్షులను పరిశీలించడమే కాకుండా కమిటీలు వేసి, సీనియర్ నాయకులను కలిసి, స్వదేశీ వస్తువులు వాడదామని ప్రతిజ్ఞ చేసారు. పార్టీ బలోపేతం పై బిజెపి పార్టీ సంక్షేమ పథకాలు గురించి, ఇంటింటికి వెళ్లి స్వదేశీ వస్తువులు గురించి స్టిక్కర్లు అంటించి, ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో గోనేడ ఎంపీటీసీ మెంబర్, బిజెపి సీనియర్ నాయకులు అల్లు శివరామకృష్ణ, కిర్లంపూడి మండలం బిజెపి మాజీ అధ్యక్షులు యడాలి రాంబాబు, మండల ప్రధాన కార్యదర్శులు కంటా కాశీ విశ్వనాథం, ఐ.వి.వి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు కోనేటి శ్రీనివాసరావు, బుద్ధ పెద్దకాపు, కార్యదర్శులు తణుకు మంగ తయారు, మారిశెట్టి త్రిమూర్తులు, బుద్ధ సత్యనారాయణ, భీమనాధులు వీరబాబు, మండల ఓబిసి అధ్యక్షులు పెంటకోట సత్యనారాయణ, బూత్ అధ్యక్షులు ఆదారి రామచంద్రరావు, బొడ్డేటి చిన్నబ్బాయి, బొడ్డేటి బాబురావు, రాపేటి కోటేశ్వరరావు, అరటా పెద్ద పోలీస్ పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## జొన్నాడ ఫ్లైఓవర్ నిర్మాణ పనులు వేగవంతమవ్వాలి



ఆర్డీవో పి.శ్రీకర్.

**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 04:**216 ఏ జాతీయ రహదారిపై ఎన్నో ఏళ్ల నుంచి నత్తనడకన సాగుతున్న మండలంలోని జొన్నాడ ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆర్డీవో పి.శ్రీకర్ గుత్తేదారులకు ఆదేశించారు. ఈ మేరకు ఫ్లైఓవర్ నిర్మాణం వద్ద మంగళవారం ఆయన స్థానిక అధికారులు, గుత్తేదారులతో సమీక్ష నిర్వహించారు. ఈ ఫ్లైఓవర్ నిర్మాణ పనులు జాప్యం వల్ల వాహనదారులు పడరానిపాట్లు పడుతుండగా, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ లు ఎన్నిసార్లు జిల్లా స్థాయిలో సమీక్ష జరిగినప్పటికీ ఫలితం లేకపోయింది. చివరికి ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్వహించిన కలెక్టర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లిన మాట విధితమే. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి లీగల్ సమస్య లేకుండా మళ్లీ టెండర్లు పిలచి నూతన కాంట్రాక్ట్ సంస్థ కు అప్పగించడానికి నేషనల్ హైవే అథారిటీ అధికారులు చర్యలు చేపట్టి పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. పాత కాంట్రాక్టర్ ద్వారా ఈ ఫ్లై ఓవర్ ఫిల్లర్స్ ఇప్పటికే పూర్తయ్యాయన్నారు. నూతన టెండర్ల విధానం ద్వారా పనులు వేగవంతంగా జరగడానికి అధికార యంత్రాంగం చర్యలలో భాగంగా గుత్తేదారులకు ఆర్డీవో శ్రీకర్ ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కె.జె.ప్రకాష్ బాబు, ఎంపీడీవో ఏ.రాజు, ఆర్ఐ రమాయమ్మ, కాంట్రాక్టర్ ఇంజనీర్లు రామకృష్ణ, నరేంద్ర, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడలు శారీరక మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి-ఎమ్మెల్యే మద్దిపాటి







**గోపాలపురం,పెన్ పవర్ నవంబర్ 4**
క్రీడలు ఆడటం వల్ల ఆరోగ్యంగా ఉండడంతో పాటు అవి మానసిక, శారీరక ఉల్లాసాన్ని కలిగిస్తాయని గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకట్రాజు అన్నారు. నియోజకవర్గంలోని దేవరపల్లి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో తూర్పుగోదావరి జిల్లా వాలీబాల్ పోటీల క్రీడాకారుల ఎంపికలు మంగళవారం జరిగాయి. ఈ పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మద్దిపాటి మాట్లాడుతూ నేటి సమాజంలో యువత అత్యంత అల్ప జీవులుగా ఉంటున్నారన్నారు. పూర్తిగా శారీరక శ్రమను పక్కన పెట్టారన్నారు. దాని కారణంగా మానసికంగా ఆరోగ్యంగా లేక చిన్నచిన్న సమస్యలకి కృంగిపోతున్నారన్నారు. ఎంతోమంది ఆత్మహత్యలకు పాల్పడుతూ ఉండడం బాధాకరమన్నారు. ఇటువంటి వాటి నుండి దూరంగా ఉండాలంటే ప్రతి ఒక్కరు తగిన శారీరక శ్రమ చేయాలన్నారు. యువత ఆటలపై దృష్టి పెట్టాలన్నారు. జనసేన పార్టీ గోపాలపురం నియోజకవర్గం ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు మాట్లాడుతూ ఎంతో మంది క్రీడాకారులు క్రీడల్లో రాణించి ఎంతో ఉన్నతమైన స్థితిలో ఉన్నారన్నారు. విద్యతోపాటు విద్యార్థులు క్రీడలపై ఆసక్తి కనపరచాలన్నారు. కార్యక్రమంలో భాగంగా వ్యాయామ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సుంకర దుర్గారావు, భీమరాజు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నవరం గిరి ప్రదక్షిణలో భక్తుల కోసం ఉచిత మెడికల్ క్యాంపు

మజ్జిగ ప్యాకెట్లు, వాటర్ బాటిల్స్ పంపిణీ - ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ చేతుల మీదుగా ప్రారంభం



**శంఖవరం, నవంబర్ 4 పెన్ పవర్:**శంఖవరం మండలం అన్నవరం గ్రామంలో నవంబర్ 5 (బుధవారం) కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రతి సంవత్సరం నిర్వహించే శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామి వారి గిరి ప్రదక్షిణకు భారీ సంఖ్యలో భక్తులు విచ్చేయనున్నారు. ఈ సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ఉచిత ఎమర్జెన్సీ మెడికల్ క్యాంపు, మజ్జిగ ప్యాకెట్లు, వాటర్ బాటిల్ పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు ప్రత్తిపాడు నియోజకవర్గ సమన్వయకర్త మేడిశేట్టి సూర్య కిరణ్ (బాబి) తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు మరియు డిసిసిబి ఛైర్మన్ తుమ్మల బాబు చేతుల మీదుగా ప్రారంభించనున్నారని ఆయన తెలిపారు. గిరి ప్రదక్షిణలో పాల్గొనే భక్తులకు తాగునీరు, వైద్య సహాయం అందించే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.

## ఆత్మనిర్భర్ భారత్ సంకల్ప్ అభియాన్‌లో స్వదేశీ ప్రతిజ్ఞ

### కొత్తపేట మండల బిజెపి ఆధ్వర్యంలో



**కొత్త పేట పెన్ పవర్ నవంబర్ 4:**ఆత్మనిర్భర్ భారత్ సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కొత్తపేట మండల బీజేపీ అధ్యక్షులు సంపతి కనకేశ్వరరావు అధ్యక్షతన ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యనందం, కొత్తపేట మండల ఇంచార్జి అయినవిల్లి సత్తిబాబు గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ముందుగా ఆత్మనిర్భర్ భారత్ సంకల్ప్ అభియాన్ కరపత్రాన్ని విడుదల చేసి, అనంతరం కార్యకర్తలతో కలిసి "ప్రతీ ఇంట స్వదేశీ – ఇంటింటా స్వదేశీ" అనే ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా పాలూరి సత్యనందం మాట్లాడుతూ ు "ఆత్మనిర్భర్ భారత్ సంకల్ప్ అభియాన్ ద్వారా గ్రామాలు, పేదలు, అన్నదాతలు, మహిళలు, యువత ద్వారానే స్వావలంబన భారత్ సాధ్యమవుతుంది. కొత్తపేట మండలంలోని కార్యకర్తలు దిశానిర్దేశం తీసుకుని, స్వదేశీ వినియోగాన్ని ఆచరణలో పెట్టాలి. మండల కమిటీలు, బూత్ కమిటీలు, శక్తి కమిటీలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేశాం" అని తెలిపారు.మండల ఇంచార్జి అయినవిల్లి సత్తిబాబు గౌడ్ మాట్లాడుతూ ు "పండిట్ దినదయాళ్ ఉపాధ్యాయ ఆశయాల ప్రకారం దేశ ఆర్థిక వ్యవస్థకు పునాది స్వదేశీయ ఉత్పత్తులే. స్వదేశీ వస్తువులు వినియోగించడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది" అని పేర్కొన్నారు.

## దేవుడి సేవ చేశాను... ఎన్ని కావాలంటే అన్ని కేసులు పెట్టుకోండి

**హైదరాబాద్ పెన్ పవర్:** శ్రీకాకుళం జిల్లా పలాసలోని కాశీబుగ్గ వేంకటేశ్వరాలయంలో తొక్కిసలాట జరిగి 9మంది భక్తులు చనిపోయిన సంగతి తెలిసిందే. ఈ తొక్కిసలాట ఘటనపై ఆలయ నిర్వాహకులు, ఓనర్ హరి ముకుంద పండాస్పందించారు. దమ్ముంటే.. తనపై ఒకటి కాదు 10 కేసులు పెట్టుకోండి అని ఆయన ప్రభుత్వానికి సవాల్ విసిరారు. అంతా శ్రీనివాసుడు చూసుకుంటాడు అని అన్నారు. భక్తులు కోసం, మంచి జరుగుతుందని ఆలయంకట్టానని ఆయన చెప్పారు. ఆలయం కట్టడానికి ఎవరి అనుమతి తీసుకోవాల్సిన పని లేదన్నారు.నా సొంత స్థలంలో, నా సొంత డబ్బుతో దేవాలయం నిర్మించుకున్నానని ఆయన వివరించారు. పేదలకు సాయంచేయడానికి కార్యక్రమాలు చేస్తున్నా అని వెల్లడించారు. తొక్కిసలాట మరణాలతో నాకేం సంబంధం అని ఆయన ప్రశ్నించారు. అంతమంది భక్తులు వస్తారని నాకు కూడా తెలియదన్నారు హరి ముకుంద పండా. దేవుడిగుడికి పర్మిషన్ లేంటి? అని ఆయన ప్రశ్నించారు.నాకు 94ఏళ్లు. ఒక్కసారిగా జనం వచ్చేశారు. వారిని కంట్రోల్ చేయలేకపోయాను. నేను పక్కకి వెళ్లిపోయాను. నా మీద కేసు పెట్టుకోండి. టెంపుల్ కట్టానని కేసుపెట్టుకోండి. నా జాగాలో నా డబ్బుతో టెంపుల్ కట్టాను. ఎవరి పర్మిషన్ అవసరం లేదు. ఈ గుడిలో నాకు పైసా రాదు. రోజూ నేనే నా చేతి నుంచి డబ్బులు పెడతాను. బియ్యం బస్తాలు తెప్పించాను. ప్రసాదం చేయించిభక్తులకు పంచి పెడతాను. 9 మంది చనిపోయారో, 10 మంది చనిపోయారో, 50 మంది చనిపోయారో నాకు తెలీదు.నాకు తెలిసిందల్లా ఒక్కటే.. దేవుడి సేవ. ఉదయం లేచినప్పటి నుంచి శ్రీనివాసుడి సేవ చేసుకుంటాను.గుడికి వచ్చినోళ్లకు జాగ్రత్తగా వెళ్లండి అని చెబుతాను. దేవుడి ప్రసాదం ఇస్తారు తిని వెళ్లండి అని చెప్తాను. ప్రభుత్వానికి దమ్ముంటే నాపై 10 కేసులు పెట్టుకోమనండి. నేను ఏం తప్పు చేశాను? ఎవరినైనా కొట్టానా?తిట్టానా? నా ఇంట్లో డబ్బు తీసుకెళ్లి అన్నం వండి పేదలకు, భక్తులకు పెడుతున్నా. నాపై కేసు ఎందుకు పెడుతుంది?. దమ్ముంటే కేసు పెట్టండి. ఏం కేసు పెడతారో పెట్టుకోండి” అని కాశీబుగ్గ వేంకటేశ్వరాలయం ఓనర్‌హరి ముకుంద పండా అన్నారు.యానికి ఎంతో చరిత్రతిరుమల తిరుపతి శ్రీవారి దర్శనానికి ప్రతిరోజు వేలాది మంది భక్తులు వస్తుంటారు. కొన్ని గంటల పాటు క్యూలైన్లలో నిలబడినా తనివితీరా స్వామివారి దర్శనం కలగకపోవచ్చు. స్వామివారిని కనులారా
దర్శించుకోవడానికి మళ్లీ మళ్లీ వెళ్లే భక్తులు కూడా ఉంటారు.ఏపీలోని పలాసకు చెందిన హరిముకుంద పండా పన్నెండేళ్ల క్రితం తిరుమలకు వెళ్లారు. స్వామివారి దర్శనం సంతృప్తికరంగా జరగలేదని బాధపడ్డారు. దీంతోఆయన కుటుంబం తిరుమల లాంటి ఆలయాన్నే పలాసలో నిర్మించాలని సంకల్పించింది. ఏడేళ్ల క్రితం నిర్మాణం ప్రారంభించగా, 2023లో పూర్తయింది. ఇవాళ అదే కాశీబుగ్గలో తొక్కిసలాట జరగడం విషాదకరం.ముకుంద పండాకు ఇప్పుడు 97 ఏళ్లు దాటాయి. హిందువులందరిలాగే ఆయనకు కూడా తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి అంటే విపరీతమైన భక్తి. ఒకరోజు స్వామిని దర్శించుకోవటానికి తిరుపతి వెళ్లారు.స్వామి వారిని దర్శించుకునే సమయంలో ఆలయ సిబ్బంది ఆయనకు ఇబ్బంది కలిగించారు.స్వామిని తనివితీరా దర్శించుకోనివ్వకుండా పక్కకు నెట్టేశారు. దాంతో వెంటనే అక్కడి నుంచి ముకుంద పండా పలాసావచ్చేశారు. తీవ్ర మనోవేదనకు గురయ్యారు.తల్లి ఇచ్చిన సూచనతో.. మహోన్నతమైన కార్యం..తన స్వామిని కళ్లారా చూడలేకపోయానని మదనపడ్డారు. అదే విషయాన్ని తన తల్లికి చెప్పారు. వెంటనే తన తల్లి పలాసాలోనే అటువంటి ఆలయాన్ని నిర్మించమని చెప్పిందట. అదే తడవుగా ముకుంద పండా ఆలయపనులు ప్రారంభించారు.అందుకు పలాసా నగరంలోని అత్యంత ఖరీదైన ప్రాంతంలో 12 ఎకరాలు భూమిని వాడారు. ఐదేళ్లలో ఆలయాన్ని నిర్మించారు. తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ఎలా ఉంటుందో అదేవిధంగా కోట్ల రూపాయల ఖర్చుతో ఈ ఆలయాన్ని నిర్మించారు.కొన్ని విషయాలు మనిషిని ఎంతవరకైనా తీసుకెళ్తాయో, అనుకున్నది సాధించేలా చేస్తాయో ముకుంద పండా ద్వారా అందరికి మరోసారి తెలిసింది. 97 ఏళ్లవయసులో కూడా తానే గుడి పనులు అన్ని దగ్గరుండి చూసుకుంటున్నారు. ముకుంద పండా ఒడిశా రాజ కుటుంబానికి చెందిన వారు. ఆయన తల్లి నిత్యం అమ్మవారి ఉపాసన చేస్తూ తమ ఇంటికి వచ్చిన వారికి
దానధర్మాలు చేస్తూ ఉంటారు. ఎవరితోనూ మాట్లాడరు.నిత్యం దైవ ధ్యాన నిమగ్నులై ఉంటారు. ఆమెకు ఒక్కగానొక్క కుమారుడు హరిముకుంద పండా. ఆయనే పగలనక, రాత్రనక ఐదేళ్లు కష్టపడి ఎవరి దగ్గరా ఒక్కరూపాయి కూడా ఆశించకుండా కొన్ని కోట్ల రూపాయలతో ఆలయ నిర్మాణాన్ని నిర్విరామంగా కొనసాగించారు. ఈ ఆలయ నిర్మాణానికి ఏ ఇంజనీర్ సహాయం కూడా తీసుకోలేదు.తన తల్లి విష్ణుప్రియ వాస్తు శాస్త్రంలోప్రజ్ఞురాలు కావడంతో ఎక్కడ ఏ ఆలయ నిర్మాణం చేయాలి? ఏ విగ్రహం పెట్టాలి? శిల్పాలు ఏ విధంగా ఉండాలి? అనే వాటిలో తల్లి ఆదేశం ప్రకారం ముకుంద నిర్ణయాలు తీసుకున్నారు. ఆలయంలో శిల్పకళకు ప్రాధాన్యంఇచ్చారు. తెలుగు రాష్ట్రాలతో పాటు జైపూర్ నుంచి అనేక ఏకశిల విగ్రహాలను తెప్పించి ప్రతిష్ఠించారు.

## బైకు ను ఢీ కొన్న ప్రైవేటు బస్సు బోల్తాపడి ప్రయాణికులకు గాయాలు

**హైదరాబాద్ పెన్ పవర్:** లింగపాలెం మండలం జూబిలి నగర్ గ్రామ శివారులో భారతి ట్రావెల్స్ ప్రవేట్ బస్సు బోల్తా పడింది. లింగపాలెం మండలం ధర్మాజీగూడెం గ్రామం నుంచి బస్సు హైదరాబాద్ బయలుదేరింది. ధర్మాజీగూడెం మరియులింగపాలెం గ్రామాలలో 15 మంది ప్రయాణికులు ఎక్కినట్టు సమాచారం. బస్సు లింగపాలెం గ్రామ శివారులో ఉన్న వైన్ షాపు దగ్గరలో ఒక బైక్ ని ఢీకొట్టి ఆపకుండా వెళ్లిపోతున్న సమయంలో జూబిలి నగర్ గ్రామ శివారుటర్నింగ్ వద్ద బోల్తా పడింది. 15 మంది ప్రయాణికులలో ఒక వ్యక్తి బస్సు కిందే వుండిపోయాడు. మిగతావారిని ప్రభుత్వ ఆసుపత్రి చికిత్స కోసం తరలించారు. బైక్ పై ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు పరిస్థితి కూడావిషమంగా వుంది.

## రామయ్యకు వెండి గజవాహనం వితరణ

**భద్రాద్రి కొత్తగూడెంపెన్ పవర్: :** భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారికి హైద్రాబాద్ కు చెందిన ఎన్నారై శంకర్ నారాయణ,రాజ్యలక్ష్మి దంపతులు సుమారు 31 కేజీల వెండితో తయారుచేసిన 40 లక్షల రూపాయల విలువ గల వెండి గజ వాహనంను ఆలయ ఈఓ దామోదర్ రావు చేతులమీదుగా ఆలయానికి అందచేసారు. దాతలు 2022 లో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మొక్కు చెల్లించుకునే విధంగా మొక్కుకున్నమొక్కుకున్న వారు ఈరోజు ఆ గజవాహనాన్ని ఆలయానికి అందచేసారు.ఆలయంలో జరిగే బ్రహ్మోత్సవాలకు ఉపయోగించే విధముగా ఈ గజ వాహనం ను ఆలయ అర్చకులు ఉపయోగించనున్నారు.

## వరంగల్ భారీ వర్షం

**వరంగల్: పెన్ పవర్:** నగరంలో భారీ వర్షం కురుస్తోంది. ఈదురు గాలులతో కూడిన వాన కురుస్తోంది. నగరవ్యాప్తంగా సుమారు 30 నిమిషాల నుంచి వర్షం కురుస్తుంది. రహదారులు జలమయమయ్యాయి. వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏనుమముల వ్యవసాయ మార్కెట్లో పత్తి, మొక్కజొన్నలు తడిసి ముద్దయ్యాయి.

## బిచ్చగాళ్లు అప్డేట్ అయ్యారోచ్

**నల్గొండ:హైదరాబాద్ పెన్ పవర్:** అడుక్కునే బిచ్చగాళ్లు అప్డేట్ అయ్యారు. ఇప్పుడు స్కానర్లు పెట్టుకొని.. దానం చేయండి బాబూ అంటున్నారు. ఈ దృశ్యం మచ్చ గిరి లక్ష్మీనరసింహస్వామి గుట్టపై చోటు చేసుకుంది. బిచ్చం అడిగితే అందరూ చిల్లర లేవు.. ఫోన్ పే, గూగుల్ పే ఉంది” అని చెప్తున్నారని ఒక బిచ్చగాడు ఫోన్ పే స్కానర్ పట్టుకొని అడుక్కుంటున్నాడు.

## నల్గొండలో అకాల వర్షం... అందోళను అన్నదాతలు

**హైదరాబాద్ పెన్ పవర్:** ఉమ్మడి జిల్లా పరిధిలో పలు ప్రాంతాల్లో అకాల వర్షం కురుస్తోంది. దాంతో అన్నదాతలు ఆందోళనలో పడ్డారు. వరి, పత్తి పంట మళ్ళీ తడుస్తుండటంతో.. రైతుల బాధ వర్ణనాతీతం. సకాలంలో ధాన్యం కొనుగోలుచేయడంలో అధికార యంత్రాంగం వైఫల్యంపై ఆగ్రహం వ్యక్తం చేసారు. పలు ఐకేపీ, పీయేసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి ముద్దయింది. ఇప్పటికే మెంథా తుఫాన్ ఎఫెక్టుతో ఇబ్బందులు పడ్డ రైతులను.. ప్రస్తుత వర్షాలు మరింత భయపెడుతున్నాయి. వలిగొండ, బీబీనగర్,పోచంపల్లి, బోనగిరి మండలాల్లో ధాన్యం తడవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

## జగన్ పర్యటన నేపథ్యంలో చెకోపోస్టుల ఏర్పాటు

**హైదరాబాద్ పెన్ పవర్:** మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి నేడు గూడూరు మండలంలోని రామరాజుపాలెం గ్రామానికి పర్యటనకు రానుండగా పోలీసులు కఠిన ఆంక్షలు విధించారు. రామరాజు పాలెం వెళ్ళే మార్గం వద్ద చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు. అటుగా వెళ్ళే వారిని నిలువరించే ప్రయత్నాలు చేస్తున్నారు. వైసీపీ శ్రేణులు ర్యాలీగా వెళ్లడానికి అనుమతి లేదని పేర్కొన్నారు.

# డైవర్షన్ పాలిటిక్స్...

**హైదరాబాద్ పెన్ పవర్:**
ఇటీవల డైవర్షన్ పాలిటిక్స్ అనే మాట ప్రధానంగా వినిపిస్తోంది. ప్రభుత్వంపై ఏవైనా విమర్శలు, పాలనా వైఫల్యాలు బయటపడినప్పుడు ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందన్నది ఒక వాదన. అయితే ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి అదే మాట వినిపిస్తోంది. ఏపీలో డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగానే మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్ట్ జరిగిందని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. గతంలో కూడా తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇదే తరహా విమర్శలు చేసేది. ఇప్పుడు అవే విమర్శలు వైసీపీ నేతలు చేస్తుండడంతో డైవర్షన్ పాలిటిక్స్ అంటే ఏంటి అనే చర్చ ప్రజల్లో ఉంది. అయితే ఇప్పుడు డైవర్షన్ పాలిటిక్స్ చేసేందుకు కూటమి ప్రభుత్వానికి అంత అవసరం ఏమి వచ్చిందన్నది ఒక వాదన. దానికి వైసీపీ నుంచి వస్తున్న కారణాలు.. కాశీబుగ్గ తొక్కిసలాట, తుఫాన్ అని చెబుతున్నారు. మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ అయితే ఈ తరహా ఆరోపణలు చేశారు.కాశీబుగ్గ ఆలయ తొక్కిసలాట ఘటన ప్రభుత్వ వైఫల్యంగా చెబుతోంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. భక్తులు భారీగా తరలి వస్తారని తెలిసి పోలీస్ శాఖ నిర్లక్ష్యం చేసింది అన్నది వైసిపి ఆరోపణ. అయితే అది ప్రముఖ దేవస్థానం కాదు. దేవాదాయ శాఖ పరిధిలో లేదు. ఆ శాఖ అధికారుల పర్యవేక్షణలో లేదు. ఆపై నిర్వాహకులు సైతం తాము పోలీసులకు సమాచారం ఇవ్వలేదని చెబుతున్నారు. అంత మంది భక్తులు వస్తారని కూడా అంచనా వేయలేకపోయామని చెప్పుకొస్తున్నారు. ప్రభుత్వం మాత్రం వెంటనే స్పందించింది. ఘటన జరిగిన 24 గంటల వ్యవధిలోనే మృతుల కుటుంబాలకు నష్టపరిహారం అందించింది. క్షతగాత్రులతోపాటు తీవ్రంగా గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందిస్తోంది. మంత్రి నారా లోకేష్ నుంచి మరో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వరకు అంత శ్రీకాకుళం వచ్చారు. ఆ జిల్లా మంత్రులతో పాటు కేంద్ర
మంత్రి రామ్మోహన్ నాయుడు సైతం ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. అలాంటప్పుడు తొక్కిసలాట ఘటన నేపథ్యంలో మాజీ మంత్రి అరెస్ట్ జరగడం అని వైసిపి చెప్పడం ఎంతవరకు కరెక్ట్.ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుందని భారత వాతావరణ శాఖ స్పష్టం చేసింది. అది తీవ్ర వాయుగుండంగా, తీవ్ర తుఫానుగా మారి ఏపీ తీరంపై విరుచుకుపడుతుందని హెచ్చరించింది. అది మొదలు రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమయింది. ప్రజలను అప్రమత్తం చేసింది. ముందస్తు హెచ్చరికలు పంపింది. తుఫాను ముందస్తు చర్యలు చేపట్టింది. యుద్ధ ప్రాతిపదికన పనులు కోసం కోటి రూపాయల చొప్పున ప్రతి జిల్లాకు కేటాయించింది. అర్ధరాత్రి వరకు సీఎం చంద్రబాబు తో పాటు మంత్రి లోకేష్ సచివాలయంలోనే గడిపారు. మంత్రి లోకేష్ అయితే రాత్రంతా సచివాలయంలోనే ఉండిపోవాల్సి వచ్చింది. తుఫాను సహాయ చర్యల్లో సైతం ప్రభుత్వం ముందు వరుసలో నిలిచింది. పునరావాస కేంద్రాల్లో ఉన్నవారికి మూడు లక్షల రూపాయల చొప్పున పరిహారం అందించింది. నిత్యవసరాలను పంపిణీ చేసింది. పంట నష్టం నివేదికను తయారు చేసింది. పరిహారం కూడా అందించేందుకు ప్రకటన చేసింది. కానీ తుఫాను సహాయ చర్యల్లో ప్రభుత్వం వెనుకబడిపోయిందని.. అందుకే జోగి రమేష్ అరెస్టు జరిగిందని వైసీపీ నేతలు చెబుతున్నారు.విపత్తులతో పాటు ప్రమాదాలు చెప్పి రావు. అవి సహజం కూడా. అయితే ఇప్పుడు ఈ రెండు విపత్తులను ఎదుర్కోవడంలో ప్రభుత్వం విఫలమయిందని.. అందుకే కల్తీ మద్యం కేసులో జోగి రమేష్ అరెస్టు జరిగిందని మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ చెప్పడం విశేషం. అధినేత జగన్మోహన్ రెడ్డి తుఫాను బాధితులను పరామర్శించలేదు. అంతెందుకు ప్రభుత్వ విధానాలపై వైసీపీ పోరాటాలు, ఆందోళనలు చేసిన సమయంలో అరెస్టు చేసి ఉంటే దానిని డైవర్షన్ పాలిటిక్స్ అంటారు.
కానీ విపత్తులను ఎదుర్కోవడంలో ప్రభుత్వం చక్కగానే పనిచేస్తుంది. ఇటువంటి సమయంలో డైవర్షన్ పాలిటిక్స్ ప్రభుత్వానికి అవసరమా? అన్నది ప్రశ్న. కానీ ఇప్పుడు వైసీపీ లేనిపోని అంశాలపై పోరాడుతుందే తప్పు.. ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటం చేయడం లేదన్నది హైలెట్ అవుతోంది. అది అంతిమంగా ఆ పార్టీకే నష్టం.

# అప్పులతో సాగేదెలా...

**విజయవాడ, నవంబర్ 4 పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఆదాయానికి, ఖర్చుల మధ్య పొంతన కుదరడం లేదు. ఓ వైపు అభివృద్ధి, మరో వైపు సంక్షేమం పేరుతో విపరీతంగా ఖర్చు కనిపిస్తోంది. ఆ ఖర్చుకు ఆదాయానికి పొంతన ఉండటంలేదు. ఎప్పటికప్పుడు ఆదాయం పెరుగుతున్నా ఖర్చులు అంత కంటే ఎక్కువే పెరుగుతున్నాయి. ఆర్బీఐ ఇచ్చే సెక్యూరిటీల వేలం కాకుండా.. ఇతర మార్గాల ద్వారానూ రుణాలు సేకరిస్తున్నారు. రాష్ట్రాలకు ప్రతి మంగళవారం రిజర్వ్‌బ్యాంకు సెక్యూరిటీలు వేలం వేసి రుణాలిస్తుంది. ఇలా ప్రభుత్వ సెక్యూరిటీలను వేలంపెట్టి తీసుకువస్తున్న రుణాలు సరిపోవడంలేదు. ఇప్పటికే ఈ రంగం ద్వారా 80 శాతం వరకు రుణాలను తీసుకున్న ఆర్థికశాఖ మరో 11,900 కోట్ల కోసం దరఖాస్తు చేసుకుంది. ఇప్పటికే బడ్జెట్ అంచనాల్లో 80 శాతం వరకు రుణాలను ఏపీ ప్రభుత్వం వినియోగించుకుంది. మూడో త్రైమాసికంలో వినియోగించుకునే రుణాలతో కలిపి 95 శాతానికి రుణం చేరుకుంటుందని ఆర్థిక శాఖ వర్గాలు చెబుతున్నాయి. వార్షిక బడ్జెట్‌లో రూ. 79,926 కోట్ల రుణాలను తీసుకోవాలని రాష్ట్ర ఆర్థికశాఖ ప్రతిపాదించింది. ఇందులో సెప్టెంబర్ వరకు 64,800 కోట్ల రుణాలను మార్కెట్ బారోయింగ్స్ ద్వారా సేకరించింది. ఇప్పుడు అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు 11,900 కోట్లు సేకరించాలని ఇండెంట్ దాఖలు చేసింది. దీంతో మొత్తం రుణాలు 76,700 కోట్లకు చేరుకుంది. అంటే చివరి త్రైమాసికం జనవరి నురచి మార్చి వరకు లో కేవలం రూ. 3,226 కోట్లు మాత్రమే తీసుకునేందుకు అవకాశం ఉంటుంది. ఏపీ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలకూ సొంత ఆదాయం నుంచి రూపాయి కూడా ఖర్చు పెట్టే పరిస్థితి లేదు. అప్పులతోనే అభివృద్ధి పనులు చేయాలి. అమరావతికి ప్రపంచ బ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంకు రుణాలు ఇస్తున్నాయి కాబట్టి అమరావతి పనులు చురుకుగా సాగుతున్నాయి. పోలవరం పనులకు కావాల్సిన నిధులను కేంద్రం సమకూరుస్తోంది. కేంద్ర పథకాల ద్వారా వస్తున్న నిధులను సమర్థంగా వాడుకోవడంతో చాలా వరకూ పనులు సాగుతున్నాయి. రోడ్లు, మౌలిక సదుపాయాల పనులు అలా కొనసాగిస్తున్నారు. కానీ ఎప్పటికప్పుడు వచ్చి పడుతున్న




అదనపు ఖర్చుల వల్ల.. లోటు పెరిగిపోతోంది. రుణాల చెల్లింపులకు తోడు... ఇతర మార్గాలలో తీసుకు వచ్చిన రుణాలకు చెల్లింపులు చేయాల్సి ఉండటంతో ఆ భారం పెరుగుతోంది. ఆదాయం పెంచుకోకపోతే సమస్యలు వస్తాయని ఆదాయాన్ని పెంచడమే లక్ష్యంగా ప్రతిపాదనలు ఇచ్చేందుకు మంత్రివర్గ ఉపసంఘాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ నేతృత్వంలో ఈ ఏర్పడిన ఈ కమిటీలో ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్, హోంమంత్రి అనిత, వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సభ్యులుగా ఉన్నారు. శాఖల వారీగా ఆదాయాన్ని పెంచుకోవడంతో పాటు, సంక్షేమ పథకాలకు నిధులను అందుబాటులో ఉంచడానికి అవసరమైన చర్యలను మంత్రి వర్గ ఉపసంఘం సిఫార్సు చేయాల్సి ఉంటుంది. ఆదాయాన్ని పెంచేందుకుగల మార్గాల అన్వేషణతో పాటు దానికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి శాఖల మధ్య సమన్వయాన్ని పెంచేందుకు తీసుకోవాల్సి చర్యలను కూడా సూచించాల్సి ఉంటుంది.ప్రభుత్వానికి ఆదాయం పెరగడం అంటే ప్రధానంగా పన్నులు పెంచడమే ఉంటుంది. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో పన్నులు ఏ రూపంలోనూ పెంచలేరు. కానీ పరోక్ష పద్దతిలో మాత్రం పన్నులు పెంచడం ద్వారా ప్రజలకు నొప్పి తెలియకుండా చేయవచ్చన్న అంచనాలు ఉన్నాయి. ఆ పరోక్ష పన్నుల క్రియేటివిటీని చూపించేందుకు ప్రభుత్వం ప్రయత్నించే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి ఆర్థిక సమస్యలు ఉన్నాయి. ఎప్పటికప్పుడు.. అవి పెరుగుతూనే పోతున్నాయి.

# మళ్లీ వేడెక్కిన రాజకీయాలు



**హైదరాబాద్ పెన్ పవర్:**
వైసీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్ట్ తో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు మరోసారి హీటెక్కాయి. నకిలీ మద్యం తయారీ కేసులో జోగి రమేష్ ను ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేస్తారని గత కొద్ది రోజుల నుంచి ప్రచారం జరుగుతుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లండన్ పర్యటనకు బయలుదేరి వెళ్లిన మరుసటి రోజు.. అదీ ఆదివారం జరగడంతో పాటు కాశీబుగ్గలో జరిగిన తొక్కిసలాట ఘటన ను డైవర్షన్ ను చేసేందుకు జోగి రమేష్ అరెస్ట్ జరిగిందని వైసీపీ నేతలు అంటున్నారు. కానీ ఈ కేసులో ప్రధాన నిందితుడైన జనార్ధనరావు ఇచ్చిన వాంగ్మూలం మేరకే జోగి రమేష్ ను అరెస్ట్ చేశారని, ఇందులో ప్రభుత్వ ప్రమేయం ఎందుకుంటుందని టీడీపీ నేతలు ప్రశ్నిస్తున్నారునిజానికి మాజీ మంత్రి జోగి రమేష్ ను రెండు రోజుల క్రితమే ఈ కేసులో నిందితుడిగా చేర్చారు. అప్పటి నుంచే ఆయన అరెస్ట్ జరిగి తీరుతుందని అందరూ అంచనా వేసుకుంటున్నారు. ఈ కేసులో నిందితుడిగా ఉన్న జనార్ధనరావును విచారించిన సమయంలో తనకు మూడు కోట్ల సాయం చేస్తానని, ఆఫ్రికాలో డిస్టలరీని పెట్టుకోవచ్చని జోగి రమేష్ ఆశపెట్టడం వల్లనే తాను నకిలీ మద్యం తయారీకి ఉపక్రమించానని చెప్పాడు. చిత్తూరు జిల్లాలోని తంబళ్లపల్లి నేత జయచంద్రారెడ్డి సహకారం తీసుకుని ములకల చెరువులో నకిలీ మద్యం తయారీని ఏర్పాటు చేసుకోవాలని కూడా తనకు జోగి రమేష్ ససూచించినట్లు పోలీసుల విచారణలో జనార్థనరావు వెల్లడించిన విషయాన్ని టీడీపీ నేతలు గుర్తు చేస్తున్నారు.. కానీ మూడు కోట్ల రూపాయలు జనార్థన్ రావుకు ఇచ్చి నకిలీ మద్యం తయారు చేయించాల్సిన అవసరం జోగి రమేష్ కు ఎందుకుంటుందని వైసీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. జోగి రమేష్ కు, జనార్థనరావుకు సంబంధం లేదని కేవలం రాజకీయ కక్షతోనే జోగి రమేష్ పై ప్రభుత్వం ఈ అక్రమ కేసు బనాయించిందన్నది వైసీపీ నేతల ప్రధాన ఆరోపణ. నాడు చంద్రబాబు నివాసం పై దాడికి వెళ్లినందుకు కక్ష కట్టి జోగి పై ఈ కేసును బనాయించారని వైసీపీ నేతలు తమ సోషల్ మీడియాలో ప్రధానంగా ప్రస్తావిస్తున్నారు. జోగి రమేష్ కూడా కొన్ని రోజుల నుంచి తనను ఈ కేసులో అరెస్ట్ చేస్తారని తెలిసి, ఈ కేసుతో తనకు ఏ సంబంధం లేదని కుటుంబ సభ్యులతో కలసి వచ్చిన కనకదుర్గ గుడిలోనూ ప్రమాణం చేసిన విషయాన్ని కూడా గుర్తు చేస్తున్నారు. మొత్తం మీద జోగి రమేష్ అరెస్ట్ తో రాజకీయ రగడ మాత్రం మొదలయింది.

## వరల్డ్ కప్ గెలిపించినా జట్టులో నో ప్లేస్: ICC టీమ్ ఆఫ్ ది టోర్నీలో హర్మన్‌కు దక్కని చోటు




**హైదరాబాద్ పెన్ పవర్:** ఎన్నో ఏండ్ల నిరీక్షణకు తెరదించుతూ భారత మహిళల క్రికెట్ జట్టుకు వన్డే వరల్డ్ కప్ అందించిన టీమిండియా కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్?కు ఒకింత నిరాశ ఎదురైంది. ఐసీసీ ప్రకటించిన ఉమెన్స్ వరల్డ్ కప్-2025 టీమ్ ఆఫ్ ది టోర్నీలో హర్మన్?కు చోటు దక్కలేదు. భారత్?ను విశ్వవిజేతగా నిలిపిన హర్మన్?ను టీమ్ ఆఫ్ ది టోర్నీకి ఐసీసీ ఎంపిక చేయలేదు. కాగా, ఈ మెగా టోర్నీలో హర్మన్ అంచనాల మేర రాణించలేదు.

సెమీస్‌లో బలమైన ప్రత్యర్థి ఆస్ట్రేలియాపై భారీ లక్ష్య ఛేదనలో కెప్టెన్ ఇన్నింగ్స్ (89) తప్పా.. తన స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేదు హర్మన్. వరల్డ్ కప్?లో వరుసగా మూడు మ్యాచుల ఓటమి పాలుకావడంతో ఇండియా సెమీస్?కు వెళ్లడం క్లిష్టంగా మారింది. దీంతో హర్మన్ కెప్టెన్సీపైన విమర్శలు వచ్చాయి. కానీ చివరకు ఇండియాను టోర్నీ విజేతగా నిలిపి విమర్శల చేత ప్రశంసలు అందుకుంది టీమిండియా కెప్టెన్. కాగా, ఉమెన్స్ వరల్డ్ కప్-2025 టీమ్ ఆఫ్ ది టోర్నీని ఐసీసీ మంగళవారం (నవంబర్ 4) ప్రకటించింది. ఐసీసీ ప్రకటించిన ఈ జట్టులో టోర్నీ విజేత భారత్ నుంచి ముగ్గురికి చోటు దక్కింది. అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్న స్టార్ ప్లేయర్స్ స్మృతి మందనా, జెమీమా రోడ్రిగ్స్, దీప్తి శర్మ భారత్ నుంచి ఐసీసీ టీమ్ ఆఫ్ ది టోర్నీకి ఎంపికయ్యారు. దక్షిణాఫ్రికా సారథి లారా వోల్వార్డ్ ఐసీసీ టీమ్ ఆఫ్ ది టోర్నీ కెప్టెన్?గా ఎంపికైంది. ఐసీసీ జట్టులో ఇండియా, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా జట్ల నుంచి ముగ్గురి చొప్పున ఎంపికయ్యారు. పాకిస్తాన్, ఇంగ్లాండ్ టీముల నుంచి ఒక్కొక్కరికి చోటు దక్కింది. 12వ ప్లేయర్?గా ఇంగ్లాండ్ క్రీడాకారిణి నాట్ స్కైవర్ బ్రంట్ సెలెక్ట్ అయ్యింది. కాగా, స్వదేశంలో జరిగిన ఉమెన్స్ వన్డే వరల్డ్ కప్?లో భారత మహిళల జట్టు విశ్వవిజేతగా నిలిచిన విషయం తెలిసిందే. ఫైనల్లో సౌతాఫ్రికాను మట్టికరిపించి.. తొలి ఐసీసీ వరల్డ్ కప్ కలను సాకారం చేసుకున్నారు ఇండియా అమ్మాయిలు.

**ఐసీసీ మహిళల ప్రపంచ కప్ 2025**

**జట్టు:**
స్మృతి మంధాన (భారత్), లారా వోల్వార్ట్ (సి) (దక్షిణాఫ్రికా), జెమిమా రోడ్రిగ్స్ (భారత్), మారిజానే కాప్ (దక్షిణాఫ్రికా), ఆష్లీ గార్డనర్ (ఆస్ట్రేలియా), దీప్తి శర్మ (భారత్), అన్నాబెల్ సదర్లాండ్ (ఆస్ట్రేలియా), నాడిన్ డి క్లర్క్ (దక్షిణాఫ్రికా), సిద్రా నవాజ్ (%ఔఖ%) (పాకిస్తాన్), అలనా కింగ్ (ఆస్ట్రేలియా), సోఫీ ఎక్లెస్టోన్ (ఇంగ్లాండ్), 12వ ప్లేయర్ నాట్ స్కైవర్ బ్రంట్ (ఇంగ్లండ్)

## అభిషేక్ శర్మ సంగతి మా పేసర్లు చూసుకుంటారు: ఆసీస్ స్పిన్నర్ కునెమన్



టీమిండియా యువ ఓపెనర్ అభిషేక్ శర్మ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడని, అయితే అతడిని కట్టడి చేసే సత్తా తమ పేసర్లకు ఉందని ఆస్ట్రేలియా స్పిన్నర్ మ్యాట్ కునెమన్ ధీమా వ్యక్తం చేశాడు. గురువారం గోల్డ్ కోస్ట్ స్టేడియంలో ఇరు జట్ల మధ్య నాలుగో టీ20 జరగనుంది. ఈ నేపథ్యంలో, కునెమన్ మీడియాతో మాట్లాడాడు. అభిషేక్‌ను 'సీరియస్ టాలెంట్'గా అభివర్ణించిన కునెమన్, అతడి వికెట్‌ను త్వరగా తీయడం తమకు ఎంతో కీలకమని అభిప్రాయపడ్డాడు.

"మా పేసర్లు జేవియర్ బార్ట్‌లెట్ లేదా బెన్ డ్వార్షుయిస్ తొలి రెండు ఓవర్లలోనే అతని వికెట్ తీస్తారని ఆశిస్తున్నా. అతను అద్భుతమైన ప్రతిభావంతుడు. మొదటి బంతి నుంచే దూకుడుగా ఆడతాడు. అతడిని త్వరగా ఔట్ చేస్తేనే మేం మ్యాచ్‌పై పట్టు సాధించగలం" అని కునెమన్ వివరించాడు. భారత బ్యాటింగ్ లైనప్‌ను నిలువరించాలంటే ఆరంభంలోనే వికెట్లు తీయడం ముఖ్యమని అన్నాడు.

గోల్డ్ కోస్ట్ స్టేడియంలో టీమిండియా అంతర్జాతీయ మ్యాచ్ ఆడటం ఇదే తొలిసారి. సొంత మైదానంలో ఆడనుండటంపై కునెమన్ సంతోషం వ్యక్తం చేశాడు. "ఇక్కడ ఆడటాన్ని నేను ఎంతో ఇష్టపడతాను. నా కుటుంబసభ్యులు, స్నేహితులను కలవడం ఆనందంగా ఉంది. ఈ పిచ్‌పై భారీ స్కోర్లు నమోదయ్యే అవకాశం ఉంది" అని అంచనా వేశాడు.

ఈ మైదానం ఆస్ట్రేలియన్ ఫుట్‌బాల్ లీగ్ కోసం నిర్మించారని, దాని ఆకారం చాలా విభిన్నంగా ఉంటుందని కునెమన్ తెలిపాడు. "ఇది చాలా విచిత్రమైన ఆకారం ఉన్న గ్రౌండ్. ఇక్కడ పరుగులు బాగా రావచ్చు, అలాగే బౌలర్లకు దెబ్బలు కూడా పడొచ్చు. కొన్ని చోట్ల బౌండరీలు పెద్దగా, మరికొన్ని చోట్ల చిన్నగా ఉంటాయి. ఈ మైదానంలో మాక్స్‌వెల్‌కు మంచి రికార్డు ఉంది. అతని సలహాలు తీసుకుంటాను" అని పేర్కొన్నాడు.ప్రస్తుతం ఐపీఎల్ వేలంపై చర్చ జరుగుతున్నప్పటికీ, తన దృష్టి మొత్తం ఆస్ట్రేలియాకు ఆడటంపైనే ఉందని కునెమన్ స్పష్టం చేశాడు. "ఐపీఎల్‌లో ఆడాలని ఎవరికైనా ఉంటుంది. కానీ ఒక స్పిన్నర్‌గా అవకాశం దక్కించుకోవడం చాలా కష్టం. అందుకే దాని గురించి ఎక్కువగా ఆలోచించను. నా ప్రాధాన్యత ఆస్ట్రేలియాకు ఆడటానికే" అని కునెమన్ తేల్చి చెప్పాడు.

## బిగ్ బాష్ లీగ్ 2025-26 నుంచి అశ్విన్ ఔట్.. చివరి క్షణంలో ఏమైందంటే..?



**హైదరాబాద్ పెన్ పవర్:** బిగ్ బాష్ లీగ్ 2025-26 ఎడిషన్ నుంచి భారత మాజీ స్పిన్నర్ అశ్విన్ తప్పుకున్నాడు. మోకాలి గాయం కారణంగా బీబీఎల్ నుంచి వైదొలుగుతున్నట్లు ఈ మేరకు అశ్విన్ ప్రకటించాడు. బీబీఎల్ మిస్ అవుతున్నందుకు చాలా బాధగా ఉందని.. ప్రస్తుతం తన దృష్టి గాయం నుంచి కోలుకుని బలంగా తిరిగి రావడంపై ఉందని తెలిపాడు.

సిడ్నీ థండర్ యాజమాన్యం, ఆటగాళ్లు¸, అభిమానులు నాపై చూపించిన ప్రేమానురాగాలకు కృతజ్ఞుడనని పేర్కొన్నారు. సిడ్నీ యాజమాన్యం మా మొదటి సంభాషణ నుండే నన్ను క్లబ్‌లో భాగమని భావించేలా చేశారని ధన్యవాదాలు తెలిపాడు. రాబోయే సీజన్‌లో ఆడలేకపోయినా జట్టుతో ఉండి ఆటగాళ్లు, అభిమానులను ఉత్సాహపర్చేందుకు ఆస్ట్రేలియా వెళ్లాలనుకుంటున్నానని చెప్పాడు. అశ్విన్ గాయంపై సిడ్నీ థండర్ తీవ్ర నిరాశ వ్యక్తం చేసింది. ఈ మేరకు సిడ్నీ థండర్ జనరల్ మేనేజర్ ట్రెంట్ కోప్లాండ్ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టాడు. అశ్విన్ మోకాలి గాయం గురించి తెలిసి సిడ్నీ థండర్‌లోని ప్రతి ఒక్కరూ దిగ్భ్రాంతి చెందారని పేర్కొన్నారు. గాయం కారణంగా BBL 15 సీజన్ మొత్తానికి అశ్విన్ దూరమయ్యాడని తెలిపారు. అతను త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నామన్నారు.

కాగా, అంతర్జాతీయ క్రికెట్, ఐపీఎల్?కు రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత విదేశీ లీగులలో ఆడాలని అశ్విన్ నిర్ణయించుకున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే ఆస్ట్రేలియాలో జరిగే బిగ్‌బాష్ లీగ్‌లో సిడ్నీ థండర్స్?తో అశ్విన్ ఒప్పందం కుదుర్చుకున్నాడు. దాంతో ఈ టోర్నీలో పాల్గొంటున్న హై ప్రొఫైల్ ఇండియన్ క్రికెటర్‌గా అశ్విన్ ఘనత సాధించాడు. కానీ దురదృష్టవశాత్తూ గాయం కారణంగా బీబీఎల్?లో అరంగ్రేటం చేయకుండానే గాయం కారణంగా టోర్నీకి దూరమయ్యాడు. 2025-2026 బిగ్‌బాష్ లీగ్ సీజన్ 2025, డిసెంబర్ 14 నుంచి మొదలుకానుంది.

**బీబీఎల్ 15 సిడ్నీ థండర్ జట్టు:**
వెస్ అగర్, టామ్ ఆండ్రూస్, కామెరాన్ బాన్‌క్రాఫ్ట్, సామ్ బిల్లింగ్స్ (ఇంగ్లాండ్) ఒల్లీ డేవిస్, లాకీ ఫెర్గూసన్ , మాథ్యూ గిల్కేస్, క్రిస్ గ్రీన్, ర్యాన్ హాడ్లీ, షాదాబ్ ఖాన్ (పాక్), సామ్ కాన్స్టాస్, నాథన్ మెక్‌ఆండ్రూ, బ్లేక్ నికితారాస్, అడియన్ ఓ'కానర్, డేనియల్ సామ్స్, తన్వీర్ సంఘ, డేవిడ్ వార్నర్.

## మాస్ ఫార్ములా జాన్వీకి వర్కౌట్ అయ్యేనా?







అతిలోక సుందరి శ్రీదేవి ముద్దుల తనయ జాన్వీకపూర్ బాలీవుడ్ కి ఎలాంటి రోల్స్ తో లాంచ్ అయిందో తెలిసిందే అక్కడి ట్రెండ్ కి తగ్గ కథలు, పాత్రలు ఎంచుకుని ప్రయాణం మొదలు పెట్టింది. ఇప్పటి వరకూ చేసిన పాత్రలన్నీ క్లాసిక్ రోల్స్ గానే కనిపిస్తున్నాయి. తొలి సినిమా %-%ధడక్%-% లో ప్యూర్ లవ్ స్టోరీలో కనిపించింది. ప్రేమ కోసం పరితపించే గాళ్ పాత్రలో అలరించింది. ఆ తర్వాత జాన్వీ పోషించిన పాత్రలన్నీ మరింత క్లాసిక్ గా కనిపిస్తాయి. మధ్యలో %-%గుంజన్ సక్సేనా: ది కార్గిల్ గాళ్%-% లో ఓ కొత్త తరహా పాత్రతో విమర్శకుల ప్రశంసలందుకుంది. మొత్తంగా జాన్వీ బాలీవుడ్ కెరీర్ ఇంత వరకూ చూసుకుంటే క్లాసిక్ రోల్సే హైలైట్ అవుతాయి. అయితే అందుకు భిన్నంగా సౌత్ లో అమ్మడి ప్రయాణం మొదలైందని చెప్పొచ్చు. తొలి సినిమా %-%దేవర%-% లో మాస్ గాళ్ పాత్రలో అలరించింది. తంగ పాత్రలో అమ్మడు మాస్ గా హైలైట్ అయింది. అమ్మడి ఆహార్యం, యాస భాషలు తనకే కొత్త అనుభూతిని పంచాయి. ప్రస్తుతం %-%పెద్ది%-%లో నటిస్తోంది. ఇందులో అమ్మడు మోడ్రన్ మాస్ అమ్మాయి గా కనిపించబోతుంది. ఇప్పటికే రిలీజ్ అయిన ఫస్ట్ లుక్ పోస్టర్తో జాన్వీ పాత్ర ఎలా ఉంటుందన్నది ఓ ఐడియా వచ్చింది. అచ్చియమ్మ అనే పాత్రలో కనిపించబోతుంది.

జాన్వీ లాంటి అందమైన అమ్మాయి ఏకంగా 50 ఏళ్లు వెనక్కి వెళ్లి మరీ అచ్చియమ్మ అనే పేరు పెట్టాడంటే? పాత్ర కూడా ఆ పేరుకు తగ్గట్టే ఉంటుందని తెలుస్తోంది. ఈ సినిమా కూడా పీరియాడిక్ నేపథ్యంతో కూడుకున్నదే. చరణ్ ఊర మాస్ లుక్.. ఎంచుకున్న క్రీడా నేపథ్యం..అందులో హీరో ఆట తీరు చూస్తుంటే? పక్కా మాస్ బొమ్మగా చెప్పొచ్చు. జాన్వీ పాత్ర కూడా అలాగే ఉంటుంది. చరణ్ ప్రియురాలి పాత్రలో జాన్వీ కనిపించనుంది.చరణ్ మాస్ ఎలివేషన్ ఎలా ఉంటుందో ? చెప్పాల్సిన పనిలేదు. ఆ పాత్రను జాన్వీ 100 శాతం మ్యాచ్ చేయాలి. ఈ విషయంలో దర్శకుడు బుచ్చిబాబు ఎగ్జిక్యూషన్ ఎలా ఉంటుంది? అన్నది చూడాలి. సుకుమార్ స్కూల్ నుంచి వచ్చిన దర్శకుడు కావడంతో? ఆ విషయంలో ఎక్కడా తగ్గడు అనే అంచనాలు బలంగా ఉన్నాయి. మరి మాస్ ఎలివేషన్ జాన్వీకి మార్కెట్ లో ఎలాంటి ఐడెంటిటీ తీసుకొస్తుందా? అన్నది చూడాలి. ఇలాంటి పాత్రతో కనెక్ట్ అయితే రెండు రకాల ఉపయోగాలున్నాయి. టాలీవుడ్ సహా కోలీవుడ్ లో కూడా అమ్మడికి అవకాశాలు సులభం అవుతాయి.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at H.NO: 38-4-216, MAHARANI STREET, MARRIPALEM, Visakhapatnam,Andhrapradesh-530018, Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, editorpenpower@gmail.com